జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989694528

కృష్ణ | శుక్రవారం 13 మార్చి 2026 | సంపుటి : 01 | సంచిక : 50 | పేజీలు : 12 | వెల : 4/-

PRGI No. APTEL/26/A0119,

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్నిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from KRISHNA, GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI | http://www.prajajyothinews.com | Mail: prajajyothidaily@gmail.com

మన నిపుణులకు విదేశాల్లో ఫుల్ డిమాండ్

- భారత్‌కు మూడో ర్యాంకు!
- ప్రపంచవ్యాప్త విదేశీ నియామకాల్లో భారత్‌కు మూడో స్థానం
- ప్రపంచంలోని ఏఐ ట్రైనర్లలో 7.2 శాతం భారతీయులే
- అమెరికా తర్వాత అతిపెద్ద టాలెంట్ బేస్‌గా నిలిచిన ఇండియా
- భారత నిపుణుల కోసం యూఎస్, యూకే, ఆస్ట్రేలియా పోటీ
- భారత్‌లో ఏఐ ట్రైనర్ల సగటు వేతనం గంటకు 12 డాలర్లు

ప్రతి లబ్ధిదారుడికి సంక్షేమ లేఖ

- పన్ను ఎగవేతదారులు తప్పించుకోవడానికి వీల్లేదు: సీఎం చంద్రబాబు
- పన్ను ఎగవేతలను అరికట్టాలని అధికారులకు సీఎం చంద్రబాబు ఆదేశం
- ఇతర రాష్ట్రాల్లో ఉంటూ ఏపీలో పనిచేసే కాంట్రాక్టర్లపై ప్రత్యేక దృష్టి
- పన్ను ఎగవేతదారులను గుర్తించేందుకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వినియోగం
- ప్రతి లబ్ధిదారుడికి ప్రభుత్వం నుంచి అందే లబ్ధిని వివరిస్తూ సంక్షేమ లేఖ ఇవ్వాలని ఆదేశం
- పథకాల అమలులో పూర్తి పారదర్శకత తీసుకురావడమే లక్ష్యమని వెల్లడి



అమరావతి

రాష్ట్రంలో పన్ను ఎగవేతలను నిరోధించేందుకు పటిష్ఠమైన కార్యాచరణ చేపట్టాలని, ఇందుకోసం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) వంటి ఆధునిక సాంకేతికతను వినియోగించాలని ముఖ్య మంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. అమరావతిలో కొనసాగుతున్న ఆరో జిల్లా కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో భాగంగా ఆయన ఆదాయార్జన శాఖలతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పన్ను ఎగవేతలపై కఠినంగా వ్యవహరించాలని, అయితే పన్ను చెల్లింపుదారులను అనవసరంగా వేధించవద్దని స్పష్టం చేశారు. కొందరు కాంట్రాక్టర్లు తమ కార్యాలయాలను పొరుగు రాష్ట్రాల్లో ఏర్పాటు చేసుకొని, ఆంధ్రప్రదేశ్‌లో పనులు చేస్తున్నారని ముఖ్యమంత్రి అన్నారు. జాతీయ రహదారులు, రైల్వేలు, ఇతర ప్రాజెక్టుల పనులు చేస్తున్నప్పటికీ, వారి నుంచి రాష్ట్రానికి రావాల్సిన పన్నులు రావడం లేదని - మిగతా3లో

శభాష్ దుర్గేష్

మంత్రి కందుల దుర్గేష్‌ను ప్రశంసించిన సీఎం చంద్రబాబు

అమరావతి

ముంబయి పర్యటనలో క్రియాశీలకంగా వ్యవహరించి ప్రతిష్టాత్మక సంస్థతో ఎంఓయూ కుదుర్చుకున్నందుకు మంత్రి దుర్గేష్ కు సీఎం చంద్రబాబు ప్రత్యేక అభినందనలు తెలిపారు. వెలగపూడి సచివాలయంలో జరుగుతున్న కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో భాగంగా పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ పనితీరును ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేకంగా అభినందించారు. ముంబయి పర్యటనలో రాష్ట్ర పర్యాటక రంగ ప్రగతి కోసం మంత్రి కందుల దుర్గేష్ చూపిన చొరవను కొనియాడుతూ, 'శభాష్ దుర్గేష్.. వెల్ డన్, కీప్ ఇట్ అప్' అంటూ ప్రశంసలు కురిపించారు. వివరాల్లోకి వెళ్తే ముంబైలోని బాంబే ఎగ్జిబిషన్ సెంట ర్‌లో జరిగిన 24వ ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ - మిగతా3లో

లోక్‌సభ రూల్స్ ప్రకారమే నడుస్తుంది

- నేనెప్పుడూ ఆ నియమాలు ఉల్లంఘించలేదు: స్పీకర్ ఓం బిర్లా
- 140 కోట్లమంది దేశ ప్రజల ఆకాంక్షలకు ప్రతిరూపమే లోక్‌సభ
- స్పీకర్ సభా గౌరవానికి ప్రతీక అని ఓం బిర్లా వ్యాఖ్య

చమురు ధరల ప్రకంపనలు

- భారీగా పతనమైన సెన్సెక్స్, నిఫ్టీ
- అంతర్జాతీయ చమురు ధరల ఒడిదొడుకులతో మార్కెట్లకు భారీగా నష్టాలు
- సెన్సెక్స్ 829 పాయింట్లు, నిఫ్టీ 227 పాయింట్లు నష్టం
- తీవ్రంగా నష్టపోయిన ఆటో, ఎఫ్ఎంసీజీ, రియాల్టీ రంగాల షేర్లు
- ఇంధన భద్రతపై ఇరాన్‌తో చర్చలు జరిపిన భారత విదేశాంగ మంత్రి

విజయ్ వైపు.. ఆ ముగ్గురి చూపు

- టీవీకే అధినేత విజయ్ ఇచ్చిన పిలుపునకు స్పందించిన ముగ్గురు నేతలు
- ఈ ముగ్గురి విజయ్‌తో కలిసి మెగా కూటమి దిశగా కసరత్తులలో ఉన్నట్టు సమాచారాలు
- విజయ్‌కు మరింత బలాన్ని ఇచ్చేందుకు పీఎంకే వ్యవస్థాపకుడు రాందాస్ ఓ వైపు ,దివంగత సీఎం జె. జయలలిత నెచ్చెలి శశికళ మరోవైపు సన్నద్ధమవుతున్నట్టు సంకేతాలు
- అన్బుమణి పీఎంకే అన్నాడీఎంకే కూటమిలో చేరిన దృష్ట్యా, డీఎంకేలో తమకు అవకాశం లేక పోవడంతో ఇక విజయ్ పక్షాన నిలబడేందుకు సమత్తం

యూనివర్సిటీ టవున్‌షిప్స్ తీసుకొస్తాం

యూనివర్సిటీలన్నిటికి కలిపి ఒకే యాక్ట్ రూపొందించే ప్రయత్నం

ఉన్నత, పాఠశాల విద్యలో విప్లవాత్మక మార్పులు

విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్

అమరావతి

రాష్ట్రంలో ప్రపంచ అత్యుత్తమ ప్రమాణాలతో యూనివర్సిటీ టవున్‌షిప్‌లను తీసుకువచ్చే ప్రయ త్నాలు చేస్తున్నామని రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి కోనశశిధర్ తెలిపారు. కలెక్టర్ల సదస్సులో బా గంగా విద్యాశాఖ ప్రగతి గురించి ఆయన వివరిం చారు. గత 18 నెలల కాలంలో విద్యాశాఖలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చామన్నారు. 11వేల అంగన్వాడీలను పాఠశాలతో అనుసం ధానం చేశామన్నారు. మరో 30వేల పాఠశాల లను కూడా అనుసంధాన చేయనున్నామని, మండలానికి ఒక పాఠశాలను తీసుకుని ఆ ప్రాంతంలోని అంగన్వాడీని ఎలా అనుసంధానం చేయాలనే దిశగా ప్రయత్నాలు చేస్తున్నామని, కలెక్టరలు కూడా ఈ దిశగా సలహాలు ఇవ్వాలని కోరారు. 779 అప్పర్ - మిగతా3లో

పార్లమెంట్‌లో చర్చ జరగాలి

- ప్రజలకు భయపడొద్దని చెబుతున్న మోదీనే భయపడుతున్నారు
- పార్లమెంట్ ప్రాంగణంలో ఎల్‌పీజీ కొరతాపై నిరసలు
- ప్రధాని మోదీపై కీలక వ్యాఖ్యలు చేసిన రాహుల్ గాంధీ
- ఎఫ్‌స్టీన్ ఫైల్స్, ఆదానీ కేసు కారణంగా ఆయన సభలోకి కూడా రాలేకపోతున్నారు.
- పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులు, వాటి ప్రభావం భారత్‌పై ఎలా పడుతుందన్న అంశంపై పార్లమెంట్‌లో చర్చ జరపాలని ప్రతిక్షాలు డిమాండ్ చేస్తున్నాయి

టూరిజంపై దృష్టి పెట్టాలి

సంపద సృష్టి అవకాశాలను ఉపయోగించుకోవాలి

కంభం చెరువు ఆసియాలోనే అతిపెద్ద మానవ నిర్మిత నీటి వనరు

పాపికొండలు, గండికోట భారత్‌కే గ్రాండ్ కాన్యన్, సూర్యలంక మరో గోవాగా తయారవుతుందన్న సీఎం

పర్యాటక రంగంలో పెట్టుబడులపై కీలక సమీక్ష

అమరావతి

వేసవిని దృష్టిలో ఉంచుకుని నీటిని సక్రమంగా ఉపయో గించుకుంటేనే మంచి ప్రయోజనాలు పొందగలమని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. రాబోయే తరాలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా సహజ వనరులను అందిం చాల్సిన బాధ్యత మనందరిపైనే ఉందని సీఎం పేర్కొన్నా రు. సీఎం చంద్రబాబు అధ్యక్షతన సచివాలయంలో 2వ రోజు కలెక్టర్ల సదస్సు నిర్వహించారు. ఈ క్రమంలో సీఎం పెట్టుబడులు, వైద్యం, సూపర్ సిక్స్ - సంక్షేమం, ఆదా యార్జన శాఖలు, విద్య-నైపుణ్యాభివృద్ధి తదితర అంశా లపై అధికారులతో చర్చించారు. జిల్లాల వారీగా పెట్టుబ డులు, ఉద్యోగ అవకాశాలను సీఎం - మిగతా3లో

శభాష్ దుర్గేష్

-మొదటిపేజీ తరువాయి

అమ్యూజ్‌మెంట్ పార్క్స్ అండ్ ఇండస్ట్రీస్ ఎక్స్‌పోలో పాల్గొన్న విశేషాలను మంత్రి కందుల దుర్గేష్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి వివరించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ పర్యాటక రంగానికి కల్పించిన పారిశ్రామిక హోదా, నూతన పర్యాటక పాలసీ 2024--29, ఇన్వెస్టర్లకు ప్రభుత్వం అందిస్తున్న రాయితీలపై జాతీయ, అంతర్జాతీయ ప్రతినిధులకు సమగ్రంగా వివరించానని తెలిపారు. ఈ క్రమంలో ప్రముఖ సంస్థ 'మెసెర్స్ మోడర్న్ మస్తీ ప్రైవేట్ లిమిటెడ్' ప్రతినిధులు ఏపీ పర్యాటక రంగ పురోగతి పట్ల ఆకర్షితులై విశాఖపట్నంలో రూ. 100 కోట్లతో అమ్యూజ్‌మెంట్ పార్క్ ఏర్పాటు చేసేందుకు అప్పటికప్పుడు అక్కడే ఎంఓయూ కుదుర్చుకున్నారని మంత్రి దుర్గేష్ తెలిపారు.సినిమా రంగం మరియు స్కిల్ డెవలప్‌మెంట్‌లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (అఐ) వినియోగంపై 'యూరోస్' సంస్థ ప్రతినిధులతో చర్చలు జరిపానన్నారు. ఈ సంస్థ ప్రతినిధులు త్వరలోనే ఆంధ్రప్రదేశ్‌లో పర్యటించనున్నట్లు మంత్రి దుర్గేష్ వెల్లడించారు. ఇప్పటికే ఒక పర్యాయం వీరితో సీఎం చంద్రబాబు నాయుడు చర్చించినట్లు గుర్తు చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ.. భవిష్యత్తు అంతా 'క్రియేటివ్ ఎకానమీ'దేనని స్పష్టం చేశారు. ఈ దిశగా అమరావతిలో ఒక భారీ 'క్రియేటివ్ సిటీ'ని ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. ఇది ఏఐ ఫిల్మ్ ఇండస్ట్రీ, యూట్యూబ్, ఎలక్ట్రానిక్ మరియు డిజిటల్ కంటెంట్ సృష్టికి వేదికగా ఉంటుందన్నారు.అమరావతిని గ్లోబల్ క్రియేటివ్ హబ్‌గా తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు రచిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర పురోగతి కోసం నిరంతరం కృషి చేయాలని, పర్యాటక మరియు సాంస్కృతిక రంగాల్లో ఏపీని అగ్రస్థానంలో నిలపాలని మంత్రి దుర్గేష్ కు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దిశానిర్దేశం చేశారు.

యువనేతలకు పోటీ చేసేదెక్కడ

నెల్లూరు : వైసీపీ 20 నెలలుగా అధికారం కోల్పోయామనే బాధ వెంటాడుతూనే ఉంది. మళ్లీ పవర్‌లోకి వస్తామా? ఫీల్డ్‌లోకి దిగి పనిచేస్తే పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయో? లేదో? అనే డైలమా కంటిన్యూ అవుతోంది. ఓవైపు వైసీపీ లీడర్లు..క్యాడర్..డైలమాలో ఉంటే..కొన్ని చోట్ల టికెట్ ఫైట్ నడుస్తుంది. మరికొన్ని చోట్ల నడిపించే నాయకుడు లేక క్యాడర్ అయోమయంలో పడిపోయిందట. ఇక కొందరు ముఖ్యనేతల పరిస్థితి ఇంకా గమ్మత్తుగా ఉందట. పేరు గొప్పగా ఉన్నా చెప్పుకోవడానికి తమకంటూ ఓ నియోజకవర్గం లేకుండా పోయిందని మధన పడుతున్నారట. వైసీపీకి చెందిన పలువురు యువనేతలు అయితే అధినేత నిర్ణయం కోసం ఆశగా ఎదురుచూస్తున్నారట. గత ఎన్నికల్లో ఎక్కడ పోటీ చేయాలని ఆదేశిస్తే అక్కడ పోటీ చేశాం. అప్పుడు అధికారం ఉంది గెలుస్తామనే ధీమా ఉండేది. ఇప్పుడు అపోజిషన్‌లో ఉన్నామ్. అసలే పరిస్థితులు బాలేవు. పైగా ప్రతిపక్షంలోకి వచ్చి 20 నెలలు గడిచిపోయింది. ఎన్నికలకు ఇంకా మూడేళ్ల టైమ్ ఉన్నా జమిలి ఎలక్షన్స్ వచ్చే అవకాశం ఉంటుంది. అందుకే త్వరగా ఏదో ఒక నియోజకవర్గానికి ఇంచార్జ్‌గా నియమిస్తే వెళ్లి అక్కడ పనిచేసుకుంటామంటూ అర్జీలు పెట్టుకుంటున్నారు పలువురు ఫ్యాన్ పార్టీ లీడర్లు. అప్పటిలోగా రాజకీయంగా అడుగు తీసి అడుగు వేయాలంటే ఆలోచించే పరిస్థితిని ఫేస్ చేస్తున్నారట. తమకంటూ ఓ నియోజకవర్గం లేకుండా పోయిందన్న భావనలో ఉన్నారట విజయవాడ తూర్పు నియోజకవర్గంలో దేవినేని అవినాష్ యువ నాయకుడిగా దూకుడు ప్రదర్శిస్తున్నారు. కూటమిపై విమర్శనాస్త్రాలు సంధిస్తూ..బలమైన కౌంటర్ ఇస్తూ నిలదొక్కుకునే ప్రయత్నం చేస్తున్నారు. పైగా కమ్మ సామాజికవర్గంలో అంతో ఇంతో మద్దతున్న నేత. కానీ వచ్చే ఎన్నికల్లో ఆయన ఎక్కడి నుంచే పోటీ చేస్తారు? అంటే..ఇప్పటికైతే నో క్లారిటీ. దీంతో ఆయన ఎటువైపు అడుగు వేయాలన్నది తేల్చుకోలేక పోతున్నారట. విజయవాడ ఎంపీగా పోటీ చేయాలని కొంతసేపు..కాదు పెనమలూరు నియోజకవర్గం ఇస్తామని మరోసారి..మచిలీపట్నం నుంచి పోటీ చేయించే యోచన అంటూ ఇంకోసారి లీకులు ఇస్తుండటంతో దేవినేని అవినాష్ సందిగ్ధంలో పడ్డారట.ఇక విజయవాడ పశ్చిమలో పోతిన వెంకట మహేష్, వెల్లంపల్లి శ్రీనివాస్ ఇద్దరిలో ఎవరికి టికెట్ ఇస్తారో తెలియని పరిస్థితి. అటు నెల్లూరు సిటీ మాజీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్ అయితే సైలెంట్ మోడ్‌లో ఉన్నారు. గత ఎన్నికల్లో ఆయనను నరసరావుపేట ఎంపీగా పోటీ చేయించారు. కానీ ఆయన అక్కడ ఓడిపోయారు. దీంతో మళ్లీ తిరిగి తన సొంత నియోజకవర్గానికి వెళ్లాలనుకుంటున్నారు. కానీ అక్కడ గత ఎన్నికల్లో పోటీ చేసి ఓడిన అడాల ప్రభాకర్‌రెడ్డి మళ్లీ టికెట్ ఆశించే అవకాశం ఉందంటున్నారు. దీంతో తిరిగి సొంత సెగ్మెంట్ నుంచి పోటీ చేయడంపై అనిల్‌కుమార్ యాదవ్‌కు అధిష్టానం నుంచి అభయం దక్కలేదంటున్నారు. అటు గుడివాడ అమర్‌నాథ్ తనను గాజువాక ఇంచార్జ్‌గా నియమించడంపై అసంతృప్తిగా ఉన్నారట.ఇలా గత ఎన్నికల్లో నియోజకవర్గాలు మార్చి అధిష్టానం మరో చోటు నుంచి పోటీ చేయించిన నేతలంతా పొలిటికల్ ఫ్యూచర్‌పై డైలమాలో ఉన్నారట. వచ్చే ఎన్నికల్లో ఎక్కడి నుంచి పోటీ చేయాలనే దానిపై క్లారిటీ లేకపోవడంతో లైమ్‌లైట్‌లో ఉండేందుకు ఇష్టపడట్లేదట. ఏదో ఒక నియోజకవర్గ ఇంచార్జ్‌గా ఇప్పటినుంచే పని చేసుకుం టూపోతేనే పట్టు సాధించే అవకాశం ఉంటుందని..లేకపోతే గత ఎన్నికల లాగా లాస్ట్ మూమెంట్‌లో నియోజకవర్గాలు మారిస్తే కష్టమే అంటున్నారు ఫ్యాన్ పార్టీ లీడర్లు. రాష్ట్రవ్యాప్తంగా చాలామంది నేతలు జగన్ నిర్ణయం కోసం ఎదురుచూస్తున్నారట. నియోజకవర్గ ఇంచార్జ్‌లు, కీలక నేతలు పోటీ చేసే స్థానాలపై వైసీపీ అధినేత ఎప్పుడు డెసిషన్ తీసుకుంటారోనన్నది సస్పెన్స్‌గా మారింది

ఈ సారి వారసులకు షాక్ తప్పదా

తిరుపతి : 2024లో ఘోర పరాజయం. ఆల్‌మోస్ట్ వైసీపీ శూన్యం నుంచి తిరిగి బౌన్స్ బ్యాక్ కావాల్సి ఉంది. ఇలాంటి పరిస్థితుల్లో ప్రయోగాలు చేసే పరిస్థితి లేదంటున్నారట వైసీపీ అధినేత జగన్. నియోజకవర్గాలపై పట్టున్న నేతలు.. రాజకీయంగా అనుభవం ఉన్న లీడర్లు, కుల బలం ఉన్న నేతలకే మళ్లీ టికెట్ ఇచ్చే యోచనలో ఉన్నారట. కానీ చాలామంది నేతలు..వయోభారమనో..తాము యాక్టీవ్‌గా ఉన్నప్పుడే వారసులను రాజకీయాల్లోకి తేవాలని ఆశపడుతున్నారట. అందుకే తమ కొడుకు, కూతురుకు టికెట్ కావాలని ఇప్పటినుంచే అర్జీలు పెట్టుకున్నారట. ఇలా వైసీపీలో చాలామంది లీడర్ల వారసులు రాబోయే ఎన్నికల్లో పోటీకి సిద్ధపడుతున్నారట.2024లోనే టికెట్ ఆశించిగా కొందరికి తప్ప..మిగతా చోట్ల తండ్రులనే రంగంలోకి దించారు. కొన్ని చోట్ల అధినాయకత్వాన్ని మెప్పించి ఒప్పించి కొందరు లీడర్లు తమ వారసులకు టికెట్లు ఇప్పించుకున్నా పరాభావం తప్పలేదు. దాంతో వైసీపీ హైకమాండ్ ఆలోచనలు మారాయని అంటున్నారు. ఈసారి ఎన్నికలు 2024 కంటే ఎంతో ప్రతిష్టాత్మకమైనవి అని వైసీపీ పెద్దలు భావిస్తున్నారట. దాంతో వారసులకు నో చాన్స్ అన్న చర్చ అయితే ఫ్యాన్ పార్టీలో జోరుగా సాగుతోందని చెబుతున్నారు.గత ఎన్నికల్లో తిరుపతి నుంచి భూమన కరుణాకర్‌రెడ్డి తనయుడు భూమన అభినయ్ రెడ్డి పోటీ చేసి ఓడిపోయారు. అలాగే చంద్రగిరి నుంచి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి, మచిలీపట్నం నుంచి పేర్ని కిట్టూ పోటీ చేసినా గెలవలేకపోయారు. దాంతో ఈసారి వీరి ప్లేస్ లో తండ్రులనే పోటీకి రెడీ కావాలని వైసీపీ హైకమాండ్ సూచించిందని అంటున్నారు. ఈ క్రమంలోనే తిరుపతి మాజీ ఎమ్మెల్యే భూమన కరుణాకర్‌రెడ్డి తిరిగి యాక్టివ్ అయ్యారని చర్చించుకుంటున్నారు. భూమన పార్టీ నేతలతో కూడా ఎక్కువగా సమావేశాలు జరుపుతున్నారు. వచ్చే ఎన్నికల్లో తాను పోటీ చేస్తానని కూడా సంకేతాలు ఇస్తున్నారట.తన కుమారుడికి రాజకీయంగా ఎంతో భవిష్యత్తు ఉందని వైసీపీకి రాబోయే ఎన్నికలు కీలకం కావడంతో తానే పోటీకి సిద్ధమవుతున్నానని చెబుతున్నారట. ఇక మాజీ మంత్రి పేర్ని నాని అయితే మచిలీపట్నంలో తన కుమారుడినే పోటీకి పెట్టాలని చూస్తున్నారట. చెవిరెడ్డి భాస్కరరెడ్డి అదే ఆలోచనలో ఉన్నారని..మరోసారి మోహిత్‌రెడ్డినే బరిలోకి దించబోతున్నారట. వీళ్లు ఆల్రెడీ పోటీ చేసి ఓడిన నేతలు. వాళ్లకు టికెట్ ఇచ్చేందుకు వైసీపీ అధిష్టానం సుముఖంగా లేదంటున్నారు. అలాంటిది మరికొందరు నేతలు రాబోయే ఎన్నికల్లో తమ కూతురు, లేదా కొడుకును బరిలోకి దింపాలనుకుంటున్నారు. అయితే కీలక స్థానాలలో తండ్రులే పోటీ పడితే మంచి రిజల్ట్స్ వస్తాయన్నది వైసీపీ హైకమాండ్ ఆలోచనగా చెబుతున్నారు. ఉత్తరాంధ్రలో బొత్స సత్యనారాయణ తన కుమారుడు బొత్స సందీప్‌ను చీపురుపల్లి నుంచి దించాలని అనుకుంటున్నారట. అలాగే మాజీ ఉప సభాపతి కోలగట్ల వీరభద్రస్వామి తన కుమార్తెకి టికెట్ కోరబోతున్నారట. శ్రీకాకుళంలో ధర్మాన సోదరులు తమ కుమారులనే పోటీకి దించే యోచనలో ఉన్నారని తెలుస్తోంది.అయితే జగన్ వీరికి గ్రీన్ సిగ్నల్ ఇస్తారా లేదా అన్నది సస్పెన్స్‌గా మారింది. వారసులకు టికెట్ ఇవ్వడం పక్కన పెట్టి..సీనియర్ లీడర్లను ఎంపీలుగా బరిలోకి దించాలనేది జగన్ ఆలోచనగా చర్చించుకుంటున్నారు. ఇప్పటికే పోటీ చేసి ఓడిన వారసులకు మళ్లీ టికెట్ దక్కేనా? కొత్తగా వారసులకు సీటు ఇచ్చేందుకు జగన్ ఓకే చెప్తారా? అనేది ఇప్పటికైతే తేలని అంశంగా ఉంది. అయితే అధికారంలో ఉన్న టీడీపీ నెమ్మదిగా సీనియర్లను సైడ్ చేస్తూ యంగ్ లీడర్లకు అవకాశాలు ఇస్తుంటే.. వైసీపీ మాత్రం సీనియర్లను వదలకూడదని పట్టుదలగా ఉండటం ఆసక్తికరంగా మారింది.

ప్రతి లబ్ధిదారుడికి 'సంక్షేమ లేఖ'

-మొదటిపేజీ తరువాయి

అసంతృప్తి వ్యక్తం చేశారు. టెండర్లు, వర్క్ ఆర్డర్లలో ఉన్న కాంట్రాక్టర్ల నుంచి ఆదాయం రాబట్టేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆయా ప్రాజెక్టుల కాంట్రాక్టర్లు చెల్లించే పన్నులు మన రాష్ట్ర ఖజానాకే చేరేలా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని గట్టిగా చెప్పారు. "పారిశ్రామిక, సేవా రంగాల్లో వృద్ధి నమోదైతేనే ప్రభుత్వానికి పెద్ద ఎత్తున ఆదాయం వస్తుంది. ప్రతి రంగంలోనూ వృద్ధి సాధించడం ద్వారా నిర్దేశిత జీఎస్‌డీపీ లక్ష్యాన్ని చేరుకోవాలి" అని చంద్రబాబు అన్నారు. పన్ను ఎగవేతలకు పాల్పడి ఎవరూ తప్పించుకోవడానికి వీల్లేదని, చట్ట ప్రకారం ప్రతి ఒక్కరూ పన్నులు చెల్లించేలా చూడాలని ఆయన దిశానిర్దేశం చేశారు. పన్ను వసూళ్ల విషయంలో కఠిన వైఖరి అవలంబిస్తూనే, నిజాయితీపరులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సూచించారు. సూపర్ సిక్స్ సహా ఇతర సంక్షేమ పథకాల అమలులో పూర్తిస్థాయి పారదర్శకత తీసుకురావడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు కీలక నిర్ణయం తీసుకున్నారు. ఇకపై ప్రతి లబ్ధిదారుడికి ప్రభుత్వం నుంచి అందుతున్న ప్రయోజనాలను వివరిస్తూ 'సంక్షేమ లేఖ' అందజేయాలని కలెక్టర్లను ఆదేశించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ, "ప్రతి నెలా ఏ కుటుంబానికి పెన్షన్, ఉచిత సిలెండర్, తల్లికి వందనం వంటి పథకాల ద్వారా ఎంత లబ్ధి చేకూరుతుందో స్పష్టంగా తెలియజేస్తూ లేఖ ఇవ్వాలి. దీనివల్ల ప్రభుత్వ పనితీరులో పారదర్శకతతో పాటు, లబ్ధిదారుల్లో పథకాలపై యాజమాన్య భావన పెరుగుతుంది" అని అన్నారు. సంక్షేమ పథకాల అమలుకు సంబంధించి త్వరలోనే ఒక క్యాలెండర్‌ను కూడా విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. "పెట్టుబడుల గురించి ఎలా ఆలోచిస్తున్నామో, అదే స్థాయిలో పేదల సంక్షేమం, వారి సాధికారత గురించి కూడా కలెక్టర్లు ఆలోచించాలి. సంపద సృష్టితో పాటు ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడమే ప్రభుత్వ ధ్యేయం" అని చంద్రబాబు స్పష్టం చేశారు. మహిళల ఉచిత బస్సు ప్రయాణ పథకం కింద మార్చి 9 నాటికి 50.45 కోట్ల ప్రయాణాలు నమోదయ్యాయని, ఇందుకోసం ఆర్టీసీకి ప్రభుత్వం రూ.1,775 కోట్లు రీయింబర్స్ చేసిందని తెలిపారు. సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయిలో అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా చూడాలని కలెక్టర్లకు సీఎం దిశానిర్దేశం చేశారు. ఉగాది నాటికి 2.5 లక్షల సామూహిక గృహప్రవేశాలు నిర్వహించాలని, ప్రతి ఇంటికీ తాగునీటి కుళాయి, ఇంటర్నెట్ సౌకర్యం కల్పించాలని ఆదేశించారు. అభివృద్ధి, సంక్షేమాన్ని సమతూకంగా ముందుకు తీసుకెళ్లాలని ఆయన అధికారులకు సూచించారు.

టూరిజంపై దృష్టి పెట్టాలి

-మొదటిపేజీ తరువాయి

అధికారులకు వివరించారు. అమరావతిలో క్రియేటివ్ సిటీని ఏర్పాటు చేయనున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. ఏపీలో ఆతిథ్య రంగానికి మంచి అవకాశాలు ఉన్నందున ఆ దిశగా చర్యలు తీసుకోవాలని అధికారులను సూచించారు. దానికోసం 50 వేల హోటల్ గదులు సిద్ధం కావాలన్నారు. ఏమీ లేని ప్రాంతాల్లోనే కొన్ని దేశాల్లో టూరిజం అభివృద్ధి చేస్తున్నారన్న సీఎం, ఏపీలో అనేక చరిత్రాత్మక ప్రాంతాలు ఎన్నో పుణ్యక్షేత్రాలు ఉన్నందున, వాటిని అభివృద్ధి చేసే అంశంపై దృష్టి పెట్టాలని దిశానిర్దేశం చేశారు.

పర్యాటక రంగంలో పెట్టుబడులపై కీలక సమీక్ష

యుద్ధ ప్రభావాల దృష్ట్యా, విదేశాల కంటే స్థానికంగా ఉండే పర్యాటకానికి పెద్దఎత్తున ఆకర్షణ పెరుగుతుందని సీఎం తెలిపారు. పాపికొండలు, గండికోట, భారత్? గ్రాండ్ కెన్యాన్, సూర్యలంక మరో గోవాగా తయారవుతుందన్నారు. తిమ్మమ్మ మర్రిమాను వద్ద మౌలిక సదుపాయాలు కల్పిస్తే మంచి పర్యాటక ప్రాంతంగా మారుతుందని సూచించారు. కంభం చెరువు ఆసియాలోనే అతిపెద్ద మానవ నిర్మిత నీటి వనరని అన్నారు. ఏఐ, ఫిలిం, కంటెంట్ క్రియేషన్ పరిశ్రమలకు పెద్ద పీట వేస్తామని తెలిపారు. రాష్ట్రంలో క్రియేటివ్ ఎకానమీ పెరిగేందుకు వీలుగా ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడించారు. 'రాష్ట్రాన్ని పారిశ్రామిక హబ్‌గా మార్చేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నాం. సంపద సృష్టించేందుకు ఉన్న అన్ని అవకాశాలను ఉపయోగించుకోవాలి. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో ఎలా ఉన్నామో జిల్లాల వారీగా వివరాలు ఉండాలి. గత వైఎస్సార్సీపీ హయాంలో పెట్టుబడులకు ఎవరూ ముందుకు రాలేదు. ఉన్న కంపెనీలు కూడా పారిపోయిన పరిస్థితి అందరం చూశాం. వనరులు ఉన్నా సరైన రీతిలో ఉపయోగించుకోవాలి. లేదంటే వ్యర్థమే.' స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో జిల్లా కలెక్టర్లు పోటీ పడాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో జిల్లాల వారీగా ర్యాంకులిస్తామని తెలిపారు. పెట్టుబడులు రాబట్టడం వాటిని గ్రౌండ్ అయ్యేలా చూడడంలో కలెక్టర్లు ప్రోయాక్టీవ్‌గా ఉండాలన్నారు. పెట్టుబడుల ప్రతిపాదనలపై జిల్లా కలెక్టర్లకు ముఖ్యమంత్రి చంద్రబాబు దిశా నిర్దేశం చేశారు.

ప్రణాళికలు సిద్ధం చెయ్యాలి

జిల్లాల్లో ఉన్న అవకాశాలు అనుకూలతల ఆధారంగా పెట్టుబడులు సహా వివిధ రంగాలను ప్రోత్సహించేలా కలెక్టర్లు ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. పెట్టుబడులను ఆకర్షించేలా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని సూచించారు. విశాఖ, అమరావతి, తిరుపతి ఎకనామిక్ రీజియన్ డెవలప్‌మెంట్ ప్రాంతాలుగా అభివృద్ధి చేస్తున్నామన్నారు. విశాఖ రీజియన్‌కు పరిశ్రమల శాఖ కార్యదర్శి యువరాజ్, అమరావతికి పురపాలక శాఖ ముఖ్యకార్యదర్శి సురేశ్, తిరుపతి రీజియన్‌కు ముఖేష్ కుమార్ మీనా బాధ్యత వహిస్తారని తెలిపారు. అనుమతులు వేగంగా ఇవ్వటంతోపాటు భూ కేటాయింపులు కూడా యుద్ధ ప్రాతిపదికన జరిగేలా చూడాలని ఆదేశించారు. పరిశ్రమలకు నీటిని ఇస్తేనే వేగంగా ఉత్పాదన ప్రారంభిస్తారని తెలిపారు. కడప జిల్లాలో కొప్పర్తి కూడా ఓర్వకల్లు పారిశ్రామిక క్లస్టర్‌లా తయారు కావాలని ఆదేశించారు. 2019-24లో రాష్ట్రానికి పెట్టుబడులు పెట్టడానికి ఎవ్వరూ ముందుకు రాలేదన్న ముఖ్యమంత్రి చంద్రబాబు, 2014-19లో పరిశ్రమలకు ఇచ్చిన భూములను గత ప్రభుత్వం వేరే అవసరాలకు వాడేసిందని విమర్శించారు.

యూనివర్సిటీ టవున్‌షిప్స్ తీసుకొస్తాం

-మొదటిపేజీ తరువాయి

ప్రైమరీ స్కూళ్లను అప్ గ్రేడ్ చేశామన్నారు. కమ్యూనిటీ బేస్డ్ స్టూడెంట్ ట్రాకింగ్ సిస్టమ్‌లో బడి ఈడు పిల్లలంతా పాఠశాలల్లో ఉండేలా చేస్తున్నామన్నారు. ఇప్పటికే 50వేల మంది విద్యార్థులను మళ్లీ బడిబాట పట్టించామన్నారు. లీప్ యాప్ ద్వారా ఆయా పాఠశాల ప్రాంతంలో ఎంతమంది బడి ఈడు పిల్లలున్నారు, వారి వివరాలన్నీ కూడా నిక్షిప్తం చేశామన్నారు. ఆయ పాఠశాల ప్రధానోపాధ్యాయుడికి వెంటనే దీనికి సంబంధించి అలర్ట్ వెళుతుందని, ఉపాధ్యాయులు ఆ విద్యార్థి తల్లిదండ్రులతో మాట్లాడి అతడ్ని బడిలో చేర్పించే వీలు కలుగుతుందన్నారు. 598 మోడల్ ప్రైమరీ పాఠశాలల్లో 40 మందికంటే తక్కువ విద్యార్థులున్నారని ఈ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచాల్సిన అవసరముందన్నారు. పాఠశాలల్లో విద్యార్థుల నమోదు చాలా ముఖ్యమన్నారు. రాష్ట్రంలో 125 ఆటిజం కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. పాఠశాలలను అభివద్ధి చేయడానికి దాతల సహకారం కూడా తీసుకుంటామని, ఇందుకోసం త్వరలోనే ఒక డోనర్ యాప్‌ను అభివద్ధి చేస్తామని చెప్పారు. రాష్ట్రంలో ఉన్నత విద్యను గాడిలో పెట్టడానికి సీఎం, మంత్రి నారా లోకేష్ ప్రయత్నాలు చేస్తున్నారని చెప్పారు. రాష్ట్రంలో ప్రపంచ అత్యుత్తమ ప్రమాణాలతో యూనివర్సిటీ టవున్‌షిప్‌లను ఏర్పాటు చేసే ప్రయత్నం చేస్తున్నామన్నారు. ఇప్పటి వరకు యూనివర్సిటీ చట్టాలు ఏ యూనివర్సిటీకీ ఆయా యూనివర్సిటీ ఒక ప్రత్యేక చట్టం ఉందని అలా కాకుండా రాష్ట్రంలోని అన్ని యూనివర్సిటీలకు ఒక ఏకీకత చట్టం తీసుకొచ్చే ప్రయత్నాలు చేస్తున్నామని, దీనికి సంబంధించి సలహాలు తీసుకొని తుది నిర్ణయం తీసుకుంటామన్నారు. కళాశాల్లో అధ్యాపకులు, విద్యార్థులకు ముఖ ఆధారిత హాజరు అమలు చేస్తామన్నారు.

వద్దిరాల PHC లో HPV వ్యాక్సిన్ కార్యక్రమం నిర్వహణ

మార్చి 12 ప్రజా జ్యోతి న్యూస్ మైలవరం : మైలవరం మండలంలోని వద్దిరాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో హ్యూమన్ పాపిలోమా వైరస్ (హ్పూఎ) వ్యాక్సిన్ కార్యక్రమాన్ని వైద్య సిబ్బంది నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని డాక్టర్ ఎస్. హుస్సేన్ బాషా మరియు డాక్టర్ ప్రణీత్ కుమార్ ఆధ్వర్యంలో నర్సులు, పారామెడికల్ సిబ్బంది కలిసి నిర్వహించారు.ఈ సందర్భంగా 14 సంవత్సరాల లోపు బాలికలకు 0.5 మి.లీ హెచ్పీవీ వ్యాక్సిన్ ఎడమ భుజంలో ఇవ్వడం జరిగింది. ఈ వ్యాక్సిన్ గర్భాశయ క్యాన్సర్ వంటి ప్రమాదకర వ్యాధుల నుంచి రక్షణ కల్పించడంలో ఎంతో ఉపయోగపడుతుందని వైద్యులు తెలిపారు. వ్యాక్సిన్ తీసుకున్న తర్వాత పాటించాల్సిన జాగ్రత్తలు మరియు దాని ప్రయోజనాల గురించి విద్యార్థినులకు అవగాహన కల్పించారు.కార్యక్రమంలో స్థానిక పాఠశాల విద్యార్థినులు, ఉపాధ్యాయులు పాల్గొనగా, ఆరోగ్య సిబ్బంది వ్యాక్సిన్ ప్రాముఖ్యతపై వివరించారు. బాలికలు ఆరోగ్యంగా ఉండేందుకు ఇలాంటి టీకా కార్యక్రమాలు ఎంతో అవసరమని వైద్యులు పేర్కొన్నారు.

నకిలీ వరి విత్తనాలు : రైతుల గగ్గోలు

గోకవరం (ప్రజా జ్యోతి ప్రతినిధి) మార్చి 12:: కోరుకొండ మండలం కాపవరం గ్రామంలోని దేవీఏజెన్సీ నుండి సిరి ఇండియా ప్రైవేట్ లిమిటెడ్కు చెందిన సిరి సూపర్ 66, సిరి 1166 రకాల విత్తనాలను గోకవరం మండలం తంటికొండ, గాదెలపాలెం, సీతానగరం మండలం రాపాక, కాటవరం గ్రామా లకు చెందిన రైతులు కొను గోలు చేసి రబీ సీజన్లో వందలాది ఎకరాల్లో వరిసాగు చేపట్టారు. పంట కాలం ముగిసే సమయంలో పంటను గింజ పాలుపోసుకోకుండా తాలు గింజలుగా మారి కంకి విరిగిపోతుండటంతో రైతులు తీవ్ర ఆందోళన చెంది విత్తనాల షాపు యజమానిని కలవడానికి వెళ్ళారు. షాపు యజమాని షాపు మూసేయడమే కాకుండా ఫోనుకు కూడా అందుబాటులోకి రావడంలేదని రైతులు ఆరోపిస్తున్నారు. ఈ విషయాన్ని రైతులు సంబంధిత అధికారులకు తెలియజేయడంతో క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఒకే రకం వరిలో ఇటువంటి సమస్య తలెత్తడంతో శాస్త్రవేత్తలను పంపి పంటను పరిశీలించవలసినదిగా అధికారులను కోరినట్లు కోరుకొండ సహాయ వ్యవసాయ సంచాలకులు డి. శ్రీనివాసరావు తెలిపారు. ఈ నకిలీ విత్తనాల కారణంగా ఎకరాకు నలభై వేల రూపాయలు వరకు నష్టపోవలసివస్తుందని ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు వేడుకుంటున్నారు.

భూమా నాగిరెడ్డి 09 వర్ధంతి సందర్భంగా నివాళులర్పిస్తున్న భూమా కుటుంబ సభ్యులు

ఆళ్లగడ్డ మార్చి 12 ప్రజా జ్యోతి న్యూస్ : దివంగత నేత మాజీ శాసనసభ్యులు మరియు పార్లమెంట్ సభ్యులు భూమా నాగిరెడ్డి 09వ వర్ధంతి సందర్భంగా ఆళ్లగడ్డలోని భూమా ఘాట్ కి వెళ్లి భూమా శోభ నాగిరెడ్డి చిత్రపటాలకు ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ భార్గవ్ రామ్ దంపతులు, మరియు టిడిపి యువ నాయకుడు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ మాట్లాడుతూ తమ తండ్రి నాగిరెడ్డి చనిపోయి తొమ్మిది సంవత్సరాలు అవుతుంది, కానీ తమ తల్లిదండ్రు లు లేని లోటు కార్యకర్తలు తమకు అండగా ఉంటూ సొంత తల్లిదండ్రుల్లాగా తమను చూసుకోవడం జరిగిందని, ఎన్ని కష్టాలు ఎదురైనా మమ్మల్ని వదిలిపెట్టకుండా మాతో ఉంటూ మా బాధ్యత తీసుకున్న ప్రతి ఒక్క కార్యకర్తకి పేరుపేరునా మా కుటుంబ సభ్యులందరి తరపున ధన్యవాదాలు తెలియజేస్తున్నాము అని ఎమ్మెల్యే అఖిల ప్రియా తెలిపారు. ఈ సందర్భంగా టిడిపి నాయకుడు భూమా జగత్ మాట్లాడుతూ మాతో అండగా ఉన్న ప్రతి ఒక్క కార్యకర్తకి తాము జీవితాంతం రుణపడి ఉంటామని, నాన్నగారి 10 వర్ధంతికి పెద్ద యత్తున సేవ కార్యక్రమాలు చేస్తాము అని భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమం లో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, భూమా అభిమాన సభ్యులు పాల్గొనడం జరిగింది.

ప్రజాసంక్షేమమే పరమావధిగా అడుగులు

-- వైఎస్ఆర్సీపీ ప్రస్థానం ఎంతో ప్రత్యేకం

-- వైఎస్ఆర్ ఆశయాల సాధనే లక్ష్యం

-- ప్రజారంజకంగా వైసీపీ ఐదేళ్ల పాలన

-- కూటమి పాలనలో విజృంభిస్తున్న దౌర్జన్యపరులు

-- దుష్ట, దౌర్జన్య ప్రభుత్వంపై పోరాటాలు చేద్దాం

-- వైసీపీ ఆవిర్భావ వేడుకల్లో అనంత వెంకటరామిరెడ్డి

-- అనంతపురంలో ఘనంగా వైసీపీ 16వ ఆవిర్భావ దినోత్సవం

(ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి మార్చి 12) : అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా ప్రజాసంక్షేమమే పరమావధిగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అడుగులు వేస్తుందని వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి స్పష్టం చేశారు. అనంతపురంలోని వైసీపీ జిల్లా కార్యాలయంలో గురువారం వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ 16వ ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రజాప్రతినిధులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి పార్టీ జెండాను అనంత వెంకటరామిరెడ్డి ఆవిష్కరించి కేక్ కట్ చేశారు. అంతకుముందు దివంగత మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా అనంత మాట్లాడుతూ వైఎస్ఆర్ మరణం తర్వాత ఏర్పడిన ప్రత్యేక పరిస్థితుల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భవించిందని తెలిపారు. వైఎస్ఆర్ ఆశయాలు కొనసాగించాలన్న ఆకాంక్షతో పేద, బడుగు, బలహీన వర్గాలకు మేలు చేయాలన్న సంకల్పంతో వైసీపీ అడుగులు వేసిందని తెలిపారు. ప్రతిపక్ష నేతగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై వైఎస్ జగన్ అనేక పోరాటాలు చేశారని గుర్తు చేశారు. 3648 కిలోమీటర్ల సుదీర్ఘ పాదయాత్ర చేసి జనంతో మమేకమై వారి కష్టాలు తెలుసుకున్న వైఎస్ జగన్మోహన్రెడ్డి.. అధికారంలోకి రాగానే ఐదేళ్లలో ప్రజారంజక పాలన అందించారని తెలిపారు. కోవిడ్ వంటి పరిస్థితులు ఉన్నా ఎక్కడా సంక్షేమ పథకాలు ఆపలేదన్నారు. గత ఎన్నికల్లో ఓడిపోయినా వైసీపీకి 45 శాతం ఓట్లు వచ్చా యని తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అధికారంలోకి రాగానే అమలు చేసిన ఘనత వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీది, వైఎస్ జగన్మోహన్రెడ్డిదని చెప్పారు. ఈ రోజు ప్రతిపక్షంలో ఉన్నా కూటమి నాయకులు ప్రజలకు ఇచ్చిన హామీల అమలు కోసం పోరాడుతున్నామని స్పష్టం చేశారు. ఈ క్రమంలో అక్రమ కేసులు పెట్టినా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు భయపడడం లేదన్నారు. వైసీపీ ఆవిర్భావం నుంచి పార్టీకి, వైఎస్ జగన్మో హన్రెడ్డికి అండగా ఉంటుందన్న వారందరికీ అభినందలు తెలియజేశారు. గతంలో ఎన్నడూ లేని విధంగా కూటమి ప్రభుత్వంలో తప్పుడు కేసులు పెడుతున్నారని, దౌర్జన్యపరులు విజృంభిస్తున్నారని విమర్శించారు. అనంతపురం వంటి ప్రాంతంలో ప్రజాప్రతినిధుల అవినీతి పెరిగిపోయిందన్నారు. ఎవరి ఆస్తులు ఎప్పుడు లాక్కుంటారోనన్న భయం ప్రజల్లో ఉందన్నారు. అధికార పార్టీ చేస్తున్న అరాచకాలు, దౌర్జన్యాలపై వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పోరాటం చేస్తుందని తెలిపారు. నాయకులు, కార్యకర్తలు ఎవరూ భయపడొద్దని.. వైఎస్ జగన్మోహన్రెడ్డి నాయకత్వంలో ముందుకెళ్దామన్నారు. దుష్ట, దౌర్జన్య ప్రభుత్వంపై పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

ప్రజా సమస్యల పరిష్కార వేదిక గ్రీవెన్స్ కార్యక్రమం

ఉయ్యాలవాడ మార్చి 12 ప్రజా జ్యోతి న్యూస్ : ఉయ్యాలవాడ మండలం ఎంపీడీవో కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక గ్రీవెన్స్ కార్యక్రమంలో ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ పాల్గొనడం జరిగింది.ఉయ్యాలవాడ మండలానికి చెందిన ప్రజలు ఇల్లు లేని వారు, స్థలాలు లేని వారు ఇలా పలు సమస్యలపై ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ కు అర్జీలు ఇవ్వడం జరిగింది.ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ సానుకూలంగా స్పందించి సంబంధిత అధికారులతో తక్షణమే మాట్లాడి వారి సమస్యలన్నీ తక్షణమే పరిష్కరించాలని అధికారులకు ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ తెలియజేశారు.ఉయ్యాలవాడ మండలం కు సంబంధించి ఎక్కువ శాతం రైతులు ఉన్నారని వారికి కచ్చితంగా నీటిని అందించాలని అసెంబ్లీలో కూడా చర్చించడం జరిగిందని, అలాగే మన రాయలసీమకు సంబంధించి వరి పైరే కాకుండా రైతులు ఆర్టికల్చర్ వేసేలాగా చూడాలని అలాగే రాయలసీమ ప్రాంతానికి ఆర్టికల్చర్ కింద 30 వేల కోట్లు కేటాయించడం జరిగిందని ఈ 30 వేల కోట్లతో ఆర్టికల్చర్ డెవలప్మెంట్ కోసం గానీ ఏదైనా పరిశ్రమల కోసం అన్ని విధాలుగా చర్చలు జరుగుతున్నాయని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉయ్యాలవాడ మండల ప్రభుత్వ అధికారులు, టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొనడం జరిగింది.

ఎస్ కే పి ప్రభుత్వ కళాశాలలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు

గుంతకల్లు మార్చి 12 (ప్రజా జ్యోతి): ఎస్.కె.పీ. ప్రభుత్వ డిగ్రీ కళాశాల (ఏ), గుంతకల్లులో మహిళా సాధికారత సెల్ ఆధ్వర్యంలో మార్చి 12 అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. ఎ. లక్ష్మయ్య అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథిగా డాక్టర్. పత్తి హిమబిందు హాజరయ్యారు. ఈ సందర్భం గా మాట్లాడుతూ ప్రిన్సిపాల్ డా. ఎ. లక్ష్మయ్య మహిళలు విద్య, ఉద్యోగం మరియు సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. విద్యార్థినులు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగి తమ లక్ష్యాలను సాధిం చాలని ఆయన సూచించారు. ముఖ్య అతిథి డా. పత్తి. హిమబిందు మాట్లాడుతూ మహిళలు స్వయం సమర్థత ను పెంపొందించుకొని సమా జంలో మంచి స్థానాన్ని సంపా దించుకోవాలని అన్నారు. ఆరోగ్యం, విద్య మరియు సేవా భావం ద్వారా మహిళలు సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆమె ప్రేరణాత్మ కంగా తెలిపారు. మహిళా సాధికారత సేల్ సమన్వయ కర్త బి. వాణిశ్రీ మాట్లాడుతూ మహిళా దినోత్సవం మహిళల సాధనలను గుర్తు చేసుకునే ప్రత్యేక రోజు అని తెలిపారు. విద్యార్థినులు తమ ప్రతిభను అభివృద్ధి చేసుకొని భవిష్య త్తులో సమాజానికి ఉపయోగపడే విధంగా ఎదగాలని సూచించారు.ఈ కార్యక్రమం లో కళాశాల మహిళా అధ్యాప కులు, బోధన మరియు బోధనేతర సిబ్బంది సభ్యులు, విద్యార్థులు మరియు విద్యార్థి నులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

మొరగుడి అంగన్వాడీ కేంద్రంలో అక్రమాలు.

18 నెలలుగా పోషకాహారం దుర్వినియోగం అన్న ఆరోపణలు

మార్చి 12 ప్రజా జ్యోతి జమ్మలండుగు : జమ్మలమడుగు మండలం మొరగుడి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రం --3లో అక్రమాలు జరుగుతున్నాయన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. గ్రామానికి చెందిన జి. నవీన్కు ఇద్దరు పిల్లలు ఉండగా, అందులో ఒక బాబు కొంతకాలం క్రితం మృతి చెందాడు. ప్రస్తుతం ఒక పాప మాత్రమే జీవించిఅయితే అంగన్వాడీ రికార్డుల్లో మాత్రం ఇద్దరు పిల్లలు ఉన్నట్లుగా చూపిస్తూ, వారికి రావాల్సిన గుడ్లు, పాలు వంటి పోషకాహారాన్ని గత 18 నెలలుగా తీసుకుంటున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఈ సరుకులను అంగన్వాడీ టీచర్ జి. సరోజిని అక్రమంగా వినియోగిస్తున్నారని చెబుతున్నారు.ఈ ఘటనపై సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి విచారణ చేపట్టి, నిజాలు వెలికి తీసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమం

ఆళ్లగడ్డ మార్చి 12 ప్రజా జ్యోతి న్యూస్ : ఆళ్లగడ్డ మాజీ శాసనసభ్యులు గంగుల నాని ఆదేశాల మేరకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ 15 వసంతాలు పూర్తిచేసుకుని,16వ వసంతంలోకి అడుగుపెడుతున్న శుభ సందర్భంగా స్థానిక వైఎస్ఆర్సిపి కార్యాలయంలో పార్టీ జెండా ఎగురవేసి పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు వైయస్సార్సీపి మాజీ ముఖ్యమంత్రి స్వర్గీ యులు డా. వైఎస్. రాజశేఖర్ రెడ్డి చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది.

సందడిలా వైసిపి 16వ ఆవిర్భావ దినోత్సవ సంబరాలు

ప్రజాజ్యోతిన్యూస్ సాలూరు సాలూరులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ సీఎం వైసీపీ అధినేత శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి గారి ఆదేశాల మేరకు మరియు మాజీ డిప్యూటీ సీఎం రాజన్నదొర గారి పిలుపు మేరకు ఈరోజు సాలూరు పట్టణంలో వైయస్సార్ విగ్రహం వద్ద వైసిపి 16వ ఆవిర్భావ వేడుకలు వైసీపీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు మరియు తదితరులు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వైసీపీ నాయకులు మరియు కార్యకర్తలు కలిసి వైయస్సార్,సుభాష్ చంద్రబోస్ విగ్రహాలకి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి పార్టీ జెండాను ఎగురవేశారు.వైసీపీ నాయకులు మాట్లాడుతూ పార్టీ అభివృద్ధి,ప్రజా సంక్షేమం కోసం కృషి చేస్తూ ముందుకు సాగాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పలువురు వైసీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు,కార్యకర్తలు మరియు అభిమానులు పాల్గొని ఆవిర్భావ దినోత్సవాన్ని ఆనందంగా జరుపుకున్నారు.

కడప నగరపాలక సంస్థ కమిషనర్ శ్రీ రాకేష్ చంద్ర మార్నింగ్ విజిట్

కడప, మార్చి 12 (ప్రజాజ్యోతి): కడప నగరపాలక సంస్థ కమిషనర్ శ్రీ రాకేష్ చంద్ర నేడు నిర్వహించిన మార్నింగ్ విజిట్‌లో భాగంగా కడప నగర పరిధిలోని పుట్లంపల్లి ఎంసీసీ (మైక్రో కంపోస్టింగ్ సెంటర్)ను సందర్శించారు. ఈ సందర్భంగా నగరంలో సేకరించబడుతున్న తడి చెత్తను శాస్త్రీయ విధానంలో ప్రాసెస్ చేస్తున్న విధానాన్ని ప్రత్యక్షంగా పరిశీలించి అధికారులకు అవసరమైన సూచనలు అందించారు. నగరంలో తడి చెత్తను సమర్థవంతంగా ప్రాసెస్ చేసి పర్యావరణానికి అనుకూలంగా నిర్వహించాలని సూచించారు. అదేవిధంగా అక్కడ ఏర్పాటు చేసిన కోకోనట్ ప్రాసెసింగ్ ప్లాంట్‌ను సందర్శించి, కొబ్బరి వ్యర్థాల నుండి తయారవుతున్న ఉత్పత్తుల తయారీ విధానాన్ని పరిశీలించారు. వ్యర్థాలను వినియోగదాయకమైన ఉత్పత్తులుగా మార్చే ప్రక్రియను మరింత అభివృద్ధి పరచాలని సంబంధిత అధికారులకు సూచనలు ఇచ్చారు. తదుపరి ఎస్టేట్ పరిధిలో ఉన్న ఎంఆర్ఎఫ్ (మెటీరియల్ రికవరీ ఫెసిలిటీ) సెంటర్‌ను సందర్శించి, నగరంలో సేకరించబడుతున్న పొడి చెత్తను వర్గీకరించి తిరిగి వినియోగానికి సిద్ధం చేసే విధానాన్ని పూర్తిస్థాయిలో పరిశీలించారు. చెత్త వర్గీకరణ ప్రక్రియను మరింత సమర్థవంతంగా నిర్వహించాలని సిబ్బందికి సూచించారు. అదే విధంగా ఎస్టేట్ పరిధిలో ఉన్న సి డ డి (నిర్మాణం మరియు కూల్చివేత) వ్యర్థాల ప్రాసెసింగ్ ప్లాంట్‌ను కూడా తనిఖీ చేశారు. గత వారంలో ప్లాంట్ పరిసర ప్రాంతాల్లో పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించాలని ఇచ్చిన ఆదేశాల నేపథ్యంలో ప్రస్తుతం ఆ పనులు పూర్తయ్యాయా లేదా అన్న విషయాన్ని పరిశీలించారు. పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుతూ నిర్వహణను క్రమం తప్పకుండా కొనసాగించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కమిషనర్ నగరంలో చెత్త నిర్వహణ వ్యవస్థను మరింత సమర్థవంతంగా అమలు చేయాలని, పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులకు సూచించారు. నగరాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

6వ జిల్లాల కలెక్టర్ల కాన్ఫరెన్సులో సూపర్ సిక్స్, సంక్షేమ పథఖాల అమలుపై సీఎం సమీక్ష.

వివిధ పథకాల లబ్దిదారులకు ప్రజా ప్రతినిధుల ద్వారా సంక్షేమ లేఖలు అందివ్వాలని సీఎం ఆదేశం.

సంక్షేమ పథకాల పారదర్శకతతో అమలుకు, ఓనర్ షిప్ తీసుకునేందుకు సంక్షేమ లేఖలు ఇవ్వాలని నిర్ణయం.

పెట్టుబడులు గురించి ఆలోచించినట్టే... పేదల గురించీ ఆలోచించాలని సీఎం సూచన

త్వరలో సంక్షేమ క్యాలెండర్ విడుదల చేయనున్నట్టు ప్రకటించిన ముఖ్యమంత్రి.

ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ...

(అమరావతి, ప్రజా జ్యోతి అనంతపురం జిల్లా ప్రతినిధి మార్చి 12)

సంక్షేమ పథకాల అమలుకు సంబంధించి ఓ లేఖను లబ్దిదారులకు అందించేలా చర్యలు తీసుకోండి

ప్రతీ లబ్దిదారుకూ ప్రతీ నెలా ఏం లబ్ది కలిగిందో తెలిసేలా చేయండి.

ఏ కుటుంబానికి ఏం లబ్ది కలిగిందో తెలిస్తే అంతా పారదర్శకంగా ఉంటుంది.

ప్రభుత్వం అందించే పెన్షన్, ఉచిత సిలెండర్, తల్లికి వందనం, ఫీజు రీఎంబర్సుమెంట్ లాంటివి లబ్దిదారులకు తెలియాలి.

దీపం 2.0 పథకానికి డిజిటల్ ఓచర్ జారీ చేసే అంశాన్ని పరిశీలించాలి.

డీబీటీ పథకాల్లో ప్రోగ్రామబుల్ వోచర్లను లబ్దిదారులకు ఇస్తే వారు వినియోగించుకుంటారు.

మార్చి 9 నాటికి 50.45 కోట్ల ప్రయాణాలను మహిళలు చేశారు. రూ.1775 కోట్లను ప్రభుత్వం ఆర్టీసీకి రీఎంబర్సు చేసింది.

డ్వాక్రా, మెప్మా సంఘాల సేవల్ని వినియోగించుకుని పీ4 సహా జీరో పావర్టీ కార్యక్రమాన్ని సమర్ధవంతంగా చేపట్టాలి.

కుటుంబ సాధికారిత సాధించేలా చర్యలు తీసుకోవాలి.

సంపద సృష్టితో పాటు ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలు అందేలా చూడాలి.

సంక్షేమ పథకాల అమలుకు సంబంధించి క్యాలెండర్ విడుదల చేస్తాం.

అన్నదాత సుఖీభవ ద్వారా రేపు మూడో విడత నిధులు విడుదల చేస్తున్నాం.

అన్నా క్యాంటీన్ల ద్వారా 7.5 కోట్ల భోజనాలు ఇప్పటి వరకూ పేదలకు అందించగలిగాం

అంగన్ వాడీ, ఆశాలకు గ్రాట్యూటీ అమలు చేస్తున్నాం.

రూ. వెయ్యి కోట్లతో రోడ్ల మరమ్మత్తులు చేపట్టాం.

పల్లె పండుగ కింద గ్రామీణ ప్రాంతాల్లో రూ.4 వేల కోట్ల వ్యయం చేశాం.

సంక్షేమ పథకాలు లాస్ట్ మైల్ డెలివరికి చేరడమనేది లక్ష్యంగా కలెక్టర్లు పనిచేయాలి.

సంక్షేమం, అభివృద్ధి సమతూకంగా జిల్లా కలెక్టర్లు పనిచేయాలి.

ప్రతీ ఒక్కరికీ ఇంటిస్థలం లేదా ఇంటిని మంజూరు చేసేలా చర్యలు.

ఉగాదికి 2.50 లక్షల మందికి సామూహిక గృహప్రవేశాల కార్యక్రమాన్ని నిర్వహిస్తాం.

ప్రతీ ఇంటికీ జేజేఎం కింద తాగునీటి కుళాయి ఇస్తాం... ప్రతి ఇంటికి ఇంటర్నెట్ అందేలా చర్యలు తీసుకుంటాం.

సాలిడ్, లిక్విడ్ మేనేజ్మెంట్ ద్వారా గ్రామాలు పరిశుభ్రంగా ఉంచాలి.

నెట్ జీరో కాన్సెప్టుగా ఘన వ్యర్థాలను వేస్ట్ టూ ఎనర్జీ ప్లాంట్లకు తరలించాల.

తడి వ్యర్థాలను కాంపోస్టు తయారు చేసేందుకు మళ్లించాలి.

500 పాఠశాలల్లో నెట్ జీరో కాన్సెప్టులో కిచెన్ గార్డెన్, బయోడైవర్సిటీలో భాగస్వాములను చేయాలి.

వీ బీజీ రామ్ జీ కింద రూ.9773 కోట్లు ఏపీకి కేటాయించారు.

ఇప్పుడు ఈ పథకం డిమాండ్ డ్రివెన్ కాదు... దీనికి అనుగుణంగా పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి.

పెట్టుడులు గురించి ఎలా ఆలోచిస్తున్నామో... పేదలకు అందించే సంక్షేమం గురించి... వారికి కల్పించే సాధికారత గురించీ కలెక్టర్లు ఆలోచించాలి.

ప్రజల ఆశలు ఆశయాలు ఆశీర్వాదాల తోప్రజల గుండెల్లో పుట్టిన పార్టీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ

మహానేత వైఎస్ఆర్ మార్గం జగన్ నాయకత్వం లో 16వ వసంతంలోకి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రయాణం

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన జిల్లా ఉపాధ్యక్షురాలు నైరుతి రెడ్డి

గుంతకల్లు మార్చి 12 (ప్రజా జ్యోతి): ప్రజల గుండెల్లో పుట్టిన పార్టీ,పేదల కన్నీళ్లు తుడిచే సంకల్పంతో ఏర్పడిన పార్టీ,సామాన్యుడి జీవితంలో వెలుగులు నింపే లక్ష్యంతో ముందుకు వచ్చిన పార్టీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అని అనంతపురం జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షురాలు నైరుతి రెడ్డి అన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ 16వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ రాష్ట్ర కార్యాలయం నుండి పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు గుంతకల్లు నియోజక వర్గ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే వై వెంకట్రామిరెడ్డి ఆదేశాల మేరకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అనంతపురం జిల్లా ఉపాధ్యక్షురాలు మరియు గుంతకల్లు మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ నైరుతి రెడ్డి గా చేతులు మీదుగా వైవిఆర్ క్యాంపు కార్యాలయంలో కార్యకర్తలు, నాయకులు కలిసి పార్టీ జెండా ఎగరవేసి, కేక్ కట్ చేసి 16వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించి పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నైరుతి రెడ్డి మాట్లాడుతూ మహానేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి అకాల మరణంతో కోట్లాది మంది పేదలు తమకు అండగా నిలిచే నాయకుడిని కోల్పోయామని ఆమె పేర్కొన్నారు. ఆ సమయంలో ప్రజల ఆశయాలు ఆగిపోకూడదని, పేదల భవిష్యత్తు చీకటిలో మునిగిపో కూడదని సంకల్పించిన నాయకుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి, రాజకీయ ప్రస్థానంలో అనేక కుట్రలు, కష్టాలు, అన్యాయాలు ఎదుర య్యాయని, అయినప్పటికీ ఆయన ఎక్కడా వెనక్కి తగ్గలేదన్నారు. ప్రజల కోసం చేసిన ఆ నిరంతర పోరాటమే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి బలమైన పునాది పడిందని,ఆ పోరాటానికి ప్రజలు ఇచ్చిన తీర్పుతో 2019లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిందని నైరుతి రెడ్డి తెలిపారు. జగన్ గారి పాలన కేవలం పరిపాలన మాత్రమే కాకుండా పేదల జీవితాలను మార్చిన సంక్షేమ విప్లవమని అన్నారు. రైతులకు, విద్యార్థు లకు, మహిళలకు గౌరవం తీసుకొచ్చిన పాలన పేదల ఇళ్లలో వెలుగు నింపిన పాలనగా జగన్ ప్రభుత్వం నిలిచిందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలలో దాదాపు 99 శాతం అమలు చేసి మాట నిలబెట్టుకున్న నాయకుడు జగన్ గారేనని తెలిపారు. స్వాతంత్ర్యం తర్వాత పేదల కోసం ఇంత విస్తృతంగా సంక్షేమ పథకాలు అందించిన ఘనత అప్పటి ముఖ్యమంత్రి జగన్ కే దక్కుతుందన్నారు. గ్రామ,వార్డు సచివాలయాలు, వాలంటీర్ వ్యవస్థలు ప్రభుత్వాన్ని ప్రజల గడప వద్దకు తీసుకువచ్చిన గొప్ప పరిపాలనా విప్లవమని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గుంతకల్లు పట్టణ, మండల కన్వీనర్లు, ప్రజా ప్రతినిధులు, రాష్ట్ర కమిటీ సభ్యులు జిల్లా కమిటీ సభ్యులు, మున్సిపల్, వైస్ చైర్ పర్సన్లు వార్డ్ కౌన్సిలర్లు, వార్డు ఇన్చార్జిలు మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు మండల నాయకులు, గ్రామ సర్పంచులు, పార్టీ అనుబంధ విభాగాల అధ్యక్షులు, ఎస్సీ, ఎస్టీ,బిసి, మైనారిటీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది

కూడేరు మండల కేంద్రంలో ఘనంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 16వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

ముఖ్యఅతిథిగా హాజరైన ఉరవకొండ యువ నాయకుడు రాష్ట్ర విద్యార్థి విభాగం జోనల్ ఇంచార్జ్ వై. ప్రణయ్ రెడ్డి గారు

మార్చి 12 ప్రజా జ్యోతి న్యూస్ రాయలసీమ ఇంచార్జ్ శ్రీనివాస్ నాయుడు : –ఉరవకొండ నియోజకవర్గం కూడేరు మండల కేంద్రంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 16వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహి ంచారు ఈ కార్యక్రమానికి యువనేత ప్రణయ్ రెడ్డి గారు ముఖ్యఅతిథిగా హాజరై వైఎస్ ఆర్సి పి జెండా ఆవిష్కరణ మరియు కేక్ కటింగ్ కార్యక్రమంలో పాల్గొన్నారు తదనంతరం వైఎస్ ఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో కూడేరు ప్రజా ప్రతినిధులు మరియు వైఎస్ఆర్ సీపీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై విజయ వంతం చేశారు. ఈ కార్యక్రమంలో కోడేరు ఎంపీపీ నారాయణరెడ్డి మండల కన్వీనర్ బైరెడ్డి రామచంద్రారెడ్డి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ అధ్యక్షులు చిన్న కొండప్ప గారి శ్రీనివాస్ నాయుడు జల్లిపల్లి దేవేంద్ర మంజునాథ్ రెడ్డి అన్ని గ్రామపంచాయతీ సర్పంచులు ఎంపీటీసీలు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

అహుడ గ్రీవెన్స్ త్వరితగతిన పరిష్కరించాలి

: అహుడ సెక్రటరీ జి.రామకృష్ణారెడ్డి



(ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి మార్చి 12) : అనంతపురము – హిందూపురము అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (అహుడా) పరిధిలో వస్తున్న గ్రీవెన్స్ త్వరిత గతిన పరిష్కరించాలని అహుడ సెక్రటరీ జి.రామ కృష్ణారెడ్డి ఆదేశించారు. గురువారం నగర ంలోని అహుడ కార్యాలయంలో గ్రీవెన్స్ డే నిర్వహించి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా నారాయణపురం పంచాయతీలో ఎలైట్ అపార్ట్మెంట్ లో పార్కింగ్ స్థలాన్ని షాపింగ్ కాంప్లెక్స్ గా మారుస్తున్నారని, దానిపై తగిన చర్యలు తీసుకోవాలని అర్జీదారులు అర్జీ అందించారు. మార్ట్ గేజ్ పరిశీలన చేయాలని అర్జీ అందించారు. ఉప్పరపల్లిలో అనధికార లేఅవుట్ లో భవనం కడుతున్నారని, కక్కలపల్లి ఎల్ఆర్ఎస్ ఓపెన్ సైట్ ని వెరిఫై చేయాలని, ఎల్ఆర్ఎస్ అప్రూవల్ కావాలని అర్జీలు సమర్పించగా, అర్జీలను వేగంగా పరిష్కరించాలని అహుడ సెక్రటరీ ఆదేశించారు. పరిగి చుట్టుపక్కల పరిధిలో అనధికార లేఅవుట్లపై ప్రత్యేక డ్రైవ్ లు వేసి తనిఖీలు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అహుడ పిఓ ఇషాక్, ఇంజినీర్ దుష్యంత్, ఈఓ అరుణ కుమారి, ఏఓ రవిచంద్రన్, పబ్లిక్ హెల్త్ ఆఫీసర్, జెపీఓ హరీష్ చౌదరి, డీఈ రేవంత్, సర్వేయర్ శరత్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కార వేదిక గ్రీవెన్స్ కార్యక్రమం

ఆళ్లగడ్డ ప్రజా జ్యోతి మార్చి =12 జి. మదుసుధన్ రెడ్డి (రిపోర్టర్) : ఉయ్యాలవాడ మండలం ఎంపీడీవో కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక గ్రీవెన్స్ కార్యక్రమంలో ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ పాల్గొనడం జరిగింది. ఉయ్యాలవాడ మండలానికి చెందిన ప్రజలు ఇల్లు లేని వారు, స్థలాలు లేని వారు ఇలా పలు సమస్యలపై ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ కు అర్జీలు ఇవ్వడం జరిగింది. ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ సానుకూలంగా స్పందించి సంబంధిత అధికారులతో తక్షణమే మాట్లాడి వారి సమస్యలన్నీ తక్షణమే పరిష్కరించాలని అధికారులకు ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ తెలియజేశారు. ఉయ్యాలవాడ మండలం కు సంబంధించి ఎక్కువ శాతం రైతులు ఉన్నారని వారికి కచ్చితంగా నీటిని అందించాలని అసెంబ్లీలో కూడా చర్చించడం జరిగిందని, అలాగే మన రాయలసీమకు సంబంధించి వరి పైరే కాకుండా రైతులు ఆర్టికల్చర్ వేసేలాగా చూడాలని అలాగే రాయలసీమ ప్రాంతానికి ఆర్టికల్చర్ కింద 30 వేల కోట్లు కేటాయించడం జరిగిందని ఈ 30 వేల కోట్లతో ఆర్టికల్చర్ డెవలప్మెంట్ కోసం గానీ ఏదైనా పరిశ్రమల కోసం అన్ని విధాలుగా చర్చలు జరుగుతున్నాయని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉయ్యాలవాడ మండల ప్రభుత్వ అధికారులు, టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొనడం జరిగింది.

విద్యార్థులకు తోడ్పాటును అందిస్తాం

–కె వి సుబ్బారెడ్డి కళాశాల ప్రిన్సిపల్ శ్రీనాథ్ రెడ్డి

ఆళ్లగడ్డ మార్చి 12 ప్రజా జ్యోతి న్యూస్ : ఆళ్లగడ్డ కె వి సుబ్బారెడ్డి ఇంటర్మీడియట్ కళాశాల ప్రిన్సిపల్ శ్రీనాథ్ రెడ్డి ఎద్దుల పాపమ్మ పెద్ద మద్దిలేటి రెడ్డి గవర్నమెంట్ హై స్కూల్ పదవ తరగతి పరీక్షలు రాయబోతున్న విద్యార్థినీ విద్యార్థులకు ప్రధానోపాధ్యాయుడు వీర రాఘవయ్య ఆధ్వర్యంలో పరీక్షలకు అవసరమైన ప్యాడు మరియు జామెంట్రీ బాక్స్ లను 150 మంది విద్యార్థులకు కెవి సుబ్బారెడ్డి ప్రిన్సిపల్ శ్రీనాథ రెడ్డి అందజేశారు అనంతరం శ్రీనాథ్ రెడ్డి మాట్లాడుతూ పేద విద్యార్థులకు మా కెవి సుబ్బారెడ్డి కళాశాల గత 25 సంవత్సరాల నుండి ఆళ్లగడ్డ పరిసర ప్రాంతాలలో ఉన్నటువంటి పేద విద్యార్థులకు విద్యారంగంలో చేయూతను అందిస్తున్నామని విద్యతోపాటు క్రీడలు కల్చర్ ఆక్టివిటీస్ ప్రోత్సహిస్తున్నామని ఏప్రిల్ 2వ తేదీ నుండి ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం విశ్లేషణ క్లాసులు నిర్వహిస్తున్నాము అని దీనిని విద్యార్థులు వినియోగించు పోవాలని , ఇంటర్మీడియట్లో 985 /1000 మార్కులతో మంచి ఫలితాలను సాధించాము అని శ్రీనాథ్ రెడ్డి అన్నారు,

మాదకద్రవ్యాలతో జీవితాలు నాశనం చేసుకోవద్దు

గుంతకల్లు మార్చి 12 (ప్రజా జ్యోతి): యువత మాదక ద్రవ్యాలకు బానిసలు అయితే జీవితాలు సర్వనాశనం అవుతాయని అనంతపురం జిల్లా ఈగల్ సెల్ ఇంచార్జ్,సబ్ ఇన్స్పెక్టర్ హనుమంతు అన్నారు. గురువారం స్థానిక శ్రీ శంకరానందగిరి స్వామి డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ డాక్టర్ కే.వెంకటేశ్వర్లు అధ్యక్షతన యాంటీ డ్రగ్స్ అవగాహన కార్యక్రమం నిర్వహించబ డింది. ఈ సందర్భంగా సబ్ ఇన్స్పెక్టర్ హనుమంతు మాట్లాడుతూ జీవితాలను నాశనం చేసే మాదక ద్రవ్యాల పట్ల యువత అప్రమత్తంగా ఉండాలని,వాటికీ బానిసకా వద్దని కోరారు. డ్రగ్స్ తదితర మత్తుపదార్థాలు అక్రమ రవాణా చేసే వ్యక్తులు చట్ట ప్రకారం కఠిన చర్యలకు గురవుతారని అన్నారు. డ్రగ్స్, గంజాయి సంబంధిత సమాచా రం లేదా ఫిర్యాదుల కోసం లేదా ఎవరైనా యువత డ్రగ్స్ కు అలవాటు పడినట్లు తెలిస్తే టోల్ ఫ్రీ నెంబర్ 1 9 7 2 కాల్ చేసి సమాచారం అందించాల న్నారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండి బాధ్యతాయుతమైన పౌరు లుగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. డ్రగ్స్ మరియు గంజాయి వాడకం వల్ల కలిగే శారీరక, మానసిక, సామాజిక, చట్టపరమైన పరిణామాలను ఆయన వివరించారు. ప్రిన్సిపల్ డాక్టర్ కె వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మత్తు పదార్థాలు వల్ల కలిగే నష్టాల గురించి యువత తెలుసుకొని మంచి మార్గంలో నడవాలని ఆయన సూచించారు. డ్రగ్స్ ను నివారించడం లో ప్రతి ఒక్కరు కృషి అవసరం అన్నారు. మత్తు పదార్థాల వల్ల విద్యార్థులు భవిష్యత్తును అంధకారం చేసుకోవద్దని ఆయన కోరారు. ఈ కార్యక్ర మంలో కళాశాల వైస్ ప్రిన్సిపా ల్ డాక్టర్ ఆర్.సురేష్ బాబు, కళాశాల ఈగల్ సేల్ కోఆర్డి నేటర్ డాక్టర్ వరప్రసాద్, అధ్యాపకులు టి. వెంకటర మణ, బసెట్టి క్రిష్టయ్య, చంద్రశేఖర్, పాల్గొన్నారు.

హెచ్ పి వి వ్యాక్సిన్ సంసిద్ధతపై బాలికలకు అవగాహన కార్యక్రమం

కనిగిరి మార్చి 12 ప్రజాజ్యోతి : బాలికల ఆరోగ్య రక్షణ కోసం గురువారం కనిగిరి డివిజన్ కేంద్రం లోని బాలికల సమీకృత వసతి గృహంలో వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో హెచ్ పి వి వ్యాక్సిన్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో హ్యూమన్ పాపిలోమా వైరస్ వల్ల మహిళల్లో సర్వైకల్ క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉందని, దీనిని నివారించడానికి హెచ్‌పీవీ వ్యాక్సిన్ ఎంతో కీలకమని పట్టణ ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ వెంకట ఫణి కుమార్ తెలిపారు. ముఖ్యంగా 14 సంవత్సరాల వయస్సు గల బాలికలు ఈ వ్యాక్సిన్ తీసుకోవడం ద్వారా భవిష్యత్తులో సర్వైకల్ క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గించుకోవచ్చని వివరించారు.అలాగే ఈ వ్యాక్సిన్ సురక్షితమైందని, ప్రభుత్వ ఆరోగ్య కార్యక్రమాల ద్వారా బాలికలకు అందుబాటులో ఉంటుందని తెలిపారు.గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ మంద్రు రమేష్ బాబు మాట్లాడుతూ బాలికలు తమ ఆరోగ్యంపై శ్రద్ధ వహించి వ్యాక్సిన్ తీసుకోవాలని, తల్లిదండ్రులు కూడా పిల్లల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని వ్యాక్సిన్ వేయించేందుకు ముందుకు రావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న బాలికలకు ఆరోగ్య పరిరక్షణ,వ్యక్తిగత పరిశుభ్రత, భవిష్యత్ ఆరోగ్య భద్రతపై కూడా అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో వసతి గృహ సంక్షేమ అధికారిణి జయంతి,ఎ ఎన్ ఎం లు శైలజ,షకీలా రాణి,హెల్త్ అసిస్టెంట్ జి.నాగరాజు ఆశా కార్యకర్తలు,బాలికలు తదితరులు పాల్గొన్నారు.

ఇంటి పన్నుల కోసం రంగంలోకి దిగిన ఎంపీడీవో

కాట్రేనికోన ప్రజాజ్యోతి : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ముమ్మి డివరం నియోజకవర్గం కాట్రేనికోన మండలంకాట్రేనికోన స్వర్ణ గ్రామ సచివాలయాన్ని ఎంపీడీఓ రాజేశ్వర్ రావు, డిప్యూటీ ఎంపీడీఓ శంకర్ నారాయణ ఆకస్మిక సందర్శన చేసారు. స్వర్ణ గ్రామ సచివాలయం ద్వారా అందిస్తున్న పౌర సేవలపై ఆరాతీశారు. అర్హులైన లబ్దిదారులు అందరికీ సంక్షేమ పథకాలు అందేలా ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని హితవు పలికారు. అనంతరం ఇంటి పన్ను వసూలుకై క్షేత్ర స్థాయిలో పర్యటించారు. విధిగా ఇంటిపన్ను చెల్లించాలని ప్రజానీకానికి పిలుపునిచ్చారు. ఆయన వెంటపంచాయతీ కార్యదర్శి జె వి సత్యనారాయణ, సచివాలయం సిబ్బంది,గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు

పదవ తరగతి పరీక్షలపై సీసీ కన్ను

కాట్రేనికోన ప్రజా జ్యోతి : డా బి ఆర్ అంబేద్కర్ కొనసీమ జిల్లా ముమ్మిడివరం నియోజకవర్గం కాట్రే నికోన మండలం కాట్రేనికోన ఈనెల 16వ తేదీన పదవ తరగతి పబ్లిక్ పరీక్ష లు ప్రారంభం కాను న్నాయి. కాట్రేనికోన మండలంలో కంది కుప్ప, కాట్రేనికోన చెయ్యేరు, సెంటర్లలో విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. మండలంలో మొత్తం 55 5మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారు. పైలట్ ప్రాజెక్టులో భాగంగా కంది కుప్ప హైస్కూల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు . వరండా గదుల్లో కలిపి మొత్తం 11 సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. మాస్ కాపీయింగ్ కు ఎటువంటి తావు లేకుండా పరీక్షల నిర్వహణ జరుగుతుందని హెచ్ఎం జేబీ వి రమణ అన్నారు.

జర్నలిస్టులకు ఉచిత కంటి పరీక్షలు అద్దాలు పంపిణీ

17 తేదీన అనంతపురం ప్రెస్ క్లబ్

కంటి ఆపరేషన్లు ఉచితం

శ్రీ మీనాక్షమ్మ ఫౌండేషన్ రవికాంత్ రమణ సౌజన్యంతో కార్యక్రమం

అనంతపురం సత్య సాయి జిల్లా ల లోనిజర్నలిస్టులందరూ రిజిస్ట్రేషన్ చేసుకోండి

మచ్చా రామలింగారెడ్డి

రాష్ట్ర అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్

(ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి మార్చి 12) : ఇటీవల కాలంలో వర్కింగ్ జర్నలిస్టులకు కంప్యూటర్ ప్రతిరోజు వార్తలు రూపంలో విపరీతంగా పని చేస్తుండడంతో పెద్ద ఎత్తున జర్నలిస్టులకు కంటి సమస్యలు వస్తున్నాయి వాటి సమస్యలు పరిష్కరించాలన్న లక్ష్యంతో సత్య సాయి, అనంతపురం జిల్లాలోని ఉమ్మడి అనంతపురం జిల్లాలోని వర్కింగ్ జర్నలిస్టుల అందరికీ కంటి ఆరోగ్యం కొరకు ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ ఏపీ జర్నలిస్టు డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో శ్రీ మీనాక్షమ్మ ఫౌండేషన్ రవికాంత్ రమణ గారి సౌజన్యము సహకారంతో ఈ కార్యక్రమాన్ని ఈ నెల 17 వ తారీకున అనంతపురం నగరంలోని ప్రెస్ క్లబ్ నందు వర్కింగ్ జర్నలిస్టులకు వారి కుటుంబ సభ్యులకు ఉచిత కంటి పరీక్షల అద్దాలు పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ ఏపీ జర్నలిస్ట్ డెవలప్మెంట్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షులు మచ్చా రామలింగారెడ్డి తెలిపారు వర్కింగ్ జర్నలిస్టుల తో పాటు వారి తల్లిదండ్రులు వారి పిల్లలు కూడా ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించడం జరుగుతుంది. అవసరమైతే కంటి అద్దాలు కంటి ఆపరేషన్లు సైతం ఉచితంగా చేయడం జరుగుతుందని జిల్లాలోని ప్రతి ఒక్క జర్నలిస్టు కుటుంబ సభ్యులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మచ్చా రామలింగారెడ్డి విజ్ఞప్తి చేశారు ఇటీవల కాలంలో జర్నలిస్టులు ఎక్కువగా కంప్యూటర్లు చూడడం వల్ల డెస్క్ జర్నలిస్టులు జర్నలిస్టులు అందరూ కంటి సమస్యలు బాధపడుతున్నారని వాటిని పరిష్కరించాలన్న లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని తీసుకున్నామని మచ్చ వివరించారు సత్య సాయి అనంతపురం జిల్లాలోనిఉమ్మడిఅనంతపురం జిల్లాలోని ధర్మవరం కదిరి పుట్టపర్తి పెనుకొండ మడకశిర రాప్తాడు సింగనమల కళ్యాణదుర్గం రాయదుర్గం తాడిపత్రి గుత్తి గుంతకల్ పామిడి అన్ని మండలాల్లో ఉన్నటువంటి జర్నలిస్టులు వారి కుటుంబ సభ్యులు అందరూ ఈ ఉచిత కంటి పరీక్షల్లో పాల్గొనవచ్చునని మచ్చ రామలింగారెడ్డి అన్నారు ఉచిత కంటి పరీక్షలు చేసుకోవాలని ఆసక్తి ఉన్న జర్నలిస్టులు వారి కుటుంబ సభ్యులు ఈనెల 9తొమ్మిదవ తారీకు లోపు వారి పేర్లను నమోదు చేసుకోవాలని మచ్చ రామలింగారెడ్డి అన్నారు జిల్లాలోని రెండు జిల్లాల అనంత సత్యసాయి జిల్లాలోని వర్కింగ్ జర్నలిస్టులు ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు సీనియర్ జర్నలిస్టులు డెస్క్ జర్నలిస్టులు చిన్న పత్రికలు, ఫోటోగ్రాఫర్లు, కెమెరామెన్లు, యూట్యూబ్ జర్నలిస్టులు , అన్ని వర్గాల వర్కింగ్ జర్నలిస్టులు వారి పేర్లను నమోదు చేసుకుని వచ్చునని అన్నారు ఆసక్తి కలవారు ఈనెల15 తేదీ సాయంత్రం ఐదు గంటల లోపు వారి ఆధార్ కార్డు మీడియా కార్డు జిరాక్స్ కాపీలతో కుటుంబ సభ్యుల వివరాలతోఅనంతపురం నగరంలోని అంకుశం పత్రిక కార్యాలయం నందు అందజేసి వారి పేర్లను రిజిస్ట్రేషన్ చేసుకోవాలని మచ్చా రామలింగారెడ్డి విజ్ఞప్తి చేశారు రిజిస్ట్రేషన్ చేసుకున్న వారికి మాత్రమే కంటి పరీక్షలు నిర్వహించడం జరుగుతుంది జర్నలిస్టు మిత్రులందరికీ సహకరించగలరు

రిజిస్ట్రేషన్ చేసుకోవలసిన అడ్రస్
మచ్చా రామలింగారెడ్డి
రాష్ట్ర అధ్యక్షులు ఎడిటర్ అంకుశం పత్రిక
9849152149
7386958666
షాకీర్ అధ్యక్షులు
వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్
సెల్ ఫోన్ నెంబర్
8074586699
విజయ రాజు
కార్యదర్శి
జర్నలిస్టు డెవలప్మెంట్ సొసైటీ
కోడిమి జర్నలిస్ట్ కాలనీ అనంతపురం
సెల్ నెంబర్
9490062555
ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ ఏపీ జర్నలిస్టు డెవలప్మెంట్ సొసైటీ

ఎటపాకలో మిన్నంటిన వైఎస్సార్‌సీపీ 16వ ఆవిర్భావ వేడుకలు

వైఎస్సార్ విగ్రహానికి నివాళులు అర్పించిన జెడ్పీటీసీ,ఎంపీపీ, పార్టీ శ్రేణులు

ఘనంగా కేక్ కట్ చేసి, పార్టీ జెండాను ఆవిష్కరించిన నాయకులు

ప్రజల గుండెల్లో నిలిచిన పార్టీ మన వైఎస్సార్‌సీపీ: నాయకుల ఉద్ఘాటన

ఎటపాక, మార్చి 12 (ప్రజాజ్యోతి): ప్రజల కోసం పుట్టిన పార్టీ, పేదల పక్షాన పోరాడే పార్టీగా గుర్తింపు పొందిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ 16వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఎటపాక మండలంలో గురువారం అంబరాన్నంటాయి. ఎమ్మెల్సీ అనంతబాబు, మాజీ ఎమ్మెల్యే నియోజకవర్గ ఇన్చార్జ్ నాగులపల్లి ధనలక్ష్మి ఆదేశాల మేరకు, మండల కమిటీ ఆధ్వర్యంలో రాజుపేట గ్రామంలో ఈ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. మండల ఉపాధ్యక్షులు శీలం నాగేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో, తొలుత దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి జెడ్పీటీసీ ఉబ్బా సుస్మిత, ఎంపీపీ కాక కామేశ్వరి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం పార్టీ జెండాను ఆవిష్కరించి, వైఎస్సార్‌సీపీ ఆశయాలను స్మరించుకుంటూ కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ పేదల సంక్షేమం కోసమే పరితపిస్తుందని, ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకుందని కొనియాడారు. రాజశేఖర్ రెడ్డి ఆశయ సాధనే లక్ష్యంగా పార్టీ ముందుకు సాగుతోందని పునరుద్ఘాటించారు. ఈ వేడుకల్లో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి కురినాల వెంకటేశ్వర్లు, గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి, మండల యువజన విభాగం అధ్యక్షులు తోట శశి కుమార్, మండల కార్యదర్శి దాసరి నరేష్, ప్రచార అధ్యక్షులు ముత్తిబోయిన రాము పాల్గొన్నారు. అలాగే కన్నాయిగూడెం గ్రామ కమిటీ అధ్యక్షులు చల్లా మని, ఎటపాక గ్రామ కమిటీ అధ్యక్షులు ముర్రం ముత్తయ్య, కార్యదర్శి పూనెం వీరాస్వామి, విద్యార్థి విభాగం మండల అధ్యక్షులు మైసాక్షి రాకేష్, వార్డు మెంబర్ గుమ్మడి నాగమణి, సీనియర్ నాయకురాలు గజ్జల ఆదిలక్ష్మి, విగ్రహ దాత ధనపాల గోపమ్మ, సీనియర్ నాయకులు శీలం కృష్ణ, మాచర్ల బాబురావు, సజ్జా సింహాచలం తదితర ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

వైస్సార్సీపీ కాంగ్రెస్ పార్టీ 16వ ఆవిర్భావ దినోత్సవం

కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం ప్రజా జ్యోతి రిపోర్టర్ :బి.ఎస్.వి ప్రసాద్ : ఈరోజు నరసాపురం నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు,నరసాపురం ఇంచార్జ్ ముదునూరి ప్రసాద్ రాజు అధ్యక్షత న జరుగుచున్న 16వ ఆవిర్భావ దినోత్సవం కార్యక్రమానికి ముఖ్య ముఖ్యఅతిథిగా లిప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్సార్ సిపి నాయకులు ఉ నరసాపురం పార్లమెంటు పరిశీలకులుఉ ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళీకృష్ణం రాజు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ బర్రి వెంకటరమణ పార్టీ ఎస్ఎస్సి మెంబర్ పిడి రాజు పార్టీ ఎస్ఎస్సి పెంద్ర వీరన్న , స్టేట్ అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ ప్రెసిడెంట్ తిరుమణి నాగరాజు ,మొగల్తూరు జడ్పిటిసి బాబ్జి నరసాపురం ,జడ్పిటిసి బొక్క రాధాకృష్ణ , ఎంపీపీ మైలబత్తుల సోనీ , నరసాపురం టౌన్ ప్రెసిడెంట్ కామన్ బుజ్జి, నరసాపురం మండల ప్రెసిడెంట్ ఉంగరాల రమేష్, మొగల్తూరు మండల అధ్యక్షులు రేవు నారాయణ రాజు , స్టేట్ బీసీ సెల్ జనరల్ సెక్రెటరీ దొంగ మురళి , స్టేట్ పంచా యతీ రాజ్ వింగ్ జనరల్ సెక్రెటరీ గిరి ,స్టేట్ ఎస్సీ సెల్ సెక్రెటరీ రవి , పశ్చిమగోదావరి జిల్లా ఉపాధ్యక్షులు పప్పుల రామారావు , జిల్లా జనరల్ సెక్రెటరీ పాల రాంబాబు , జిల్లా సెక్రెటరీ తిరుమాణి రామకృష్ణ రాజు , జిల్లా సోషల్ మీడియా అధ్యక్షులు బంధన పూర్ణచంద్రరావు జిల్లా ఆర్టిఐ విభాగ అధ్యక్షులు ఎజజంఅ మూర్తి ,నియోజవర్గ సోషల్ మీడియా అధ్యక్షులు నాగకుమారి, నియోజకవర్గ స్టూడెంట్ అధ్యక్షులు పంజా రాజేష్, నరసాపురం మండలం యూత్ అధ్యక్షులు కౌరు సురేష్ నరసాపురం టౌన్ యూత్ అధ్యక్షులు వల్లభుని శేఖర, మొగల్తూరు మండలం యూత్ అధ్యక్షులు వేగి బాబి మరియు నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

టైగర్ అలర్ట్

కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం ప్రజా జ్యోతి రిపోర్టర్ బి ఎస్ వి ప్రసాద్ : ఈరోజు మధ్యాహ్నం రెండు గంటల సమయానికి శృంగార గ్రామ పరిసర ప్రాంతాల్లో ఉన్న కొండలపై పులి ఉన్నట్లుగా ఫారెస్టు అధికారుల ఇచ్చిన సమాచారం మేరకు ఈరోజు శృంగధార మరియు పెదమల్లాపురం చుట్టుపక్కల గ్రామాల ప్రజలను పబ్లిక్ అడ్రస్ సిస్టం ద్వారా వారికి జాగ్రత్తలు చెప్పుచున్న డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్ మరియు శంఖవరం మండల తాసిల్దార్ తాతారావు మరియు అన్నవరం ఎస్సై జి. హరిబాబు ప్రజలు కొండపైకి పని నిమిత్తం వెళ్ళరాదని మరియు కొండపైన ఉన్న పశువులను ఊళ్లో తెచ్చుకోవాలని ఒంటరిగా ఆ చుట్టుపక్కల ప్రాంతాల్లో సంచరించరాదని రాత్రిపూట ఊళ్ళల్లో లైట్లు వేసుకోవాలని మరియు కంటిన్యూగా మైక్ సెట్ ఆన్ చేసి ఉంచుకోవాలని ప్రజలకు తగు జాగ్రత్తలు సూచనలుతెలిపినారు

వెలిగల్లు ప్రాజెక్టు నుండి రైతులకు కాల్వలు ద్వారా సాగునీరు ఇవ్వాలి

సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ పార్టీ

అన్నమయ్య జిల్లా కార్యదర్శి మావులూరి విశ్వనాథ్

చిన్నమండెం మార్చి 12 ప్రజా జ్యోతి : వెలిగల్లు ప్రాజెక్టు నుండి రైతులకు సాగునీరు ఇవ్వాలని సిపిఐ (ఎంఎల్)లిబరేషన్ పార్టీ అన్నమయ్య జిల్లా కార్యదర్శి మావులూరి విశ్వనాథ్ కోరారు గురువారం దిగువ గొట్టి వీడు గ్రామం. రామాపురం. లో సాగునీటి పై కర్రపత్రాలు. పంపిణీ చేశారు. ఈ సందర్భంగా. సిపిఐ (ఎంఎల్)లిబరేషన్ అన్నమయ్య జిల్లా కార్యదర్శి మావులూరి విశ్వనాధ. ఈ సందర్భంగా మాట్లాడుతూ మాధవరం గొర్లమదీడు దిగువగొట్టి వీడు ఎగువగొట్టివీడు గోరన్ చెరువు గ్రామాల్లో ఉన్న ప్రతి గుంటకు ప్రతి చెరువుకు వెలిగల్లు ప్రాజెక్టు నుండి కాల్వలు ద్వారా సాగునీటిని నింపి గ్రామాల్లో ఉన్న ప్రతి రైతును ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు ప్రతి రైతు కూడా వెయ్యి నుంచి 13 వందల అడుగుల లోతు వరకు బోరు బావులు వేసినా కూడా నీరు పడడం లేదని ఆయన అన్నారు ప్రతి రైతు లక్షల రూపాయలు ఖర్చుపెట్టి బోరు బావులు వేసుకున్న నీరు పడక అప్పుల ఊబిలో కూరుకుపోతూ ఆత్మహత్యల కు గురవుతున్నారని ఆయన తెలియజేశారు ఈ ప్రాంత గ్రామాల్లో ఉన్న ప్రతి బాగుపడాలంటే ప్రతి రైతు



సంతోషంగా ఉండాలంటే సాగునీరు మాత్రమే మార్గం అన్నారు అన్నీ ఉన్నా అల్లుని నోట్లో శని అన్నట్లుగా ఈ ప్రాంత రైతుల పరిస్థితి ఉందన్నారు పక్కనే ఉన్న వెలుగుల ప్రాజెక్టు నుండి రైతులకు సాగునీరు అందియక పోవడం చాలా బాధాకరం అన్నారు కాబట్టి ఈ ఐదు గ్రామాల్లో ఉన్న ప్రతి చెరువు కు ప్రతికుంటకు వెలిగల్లు ప్రాజెక్టు నుండి కాల్వవల ద్వారా సాగునీరు అందించాలని ప్రభుత్వాన్ని కోరారు ముఖ్యంగా మాధవరం గొర్లమదీడు దిగువ గొట్టి వీడు ఎకవగొట్టి వీడు గోరన్ చెర్వు గ్రామాల రైతులు అందరు సాగునీరు వచ్చే వరకు. పోరాటాలకు సిద్ధం కావాలన్నారు. సీపీఐ(ఎంఎల్)లిబరేషన్ పార్టీ చేపట్టిన సాగునీరు కోసం పోరాటానికి స్వచ్ఛందంగా కదిలి రావాలని ఆయా గ్రామాల ప్రజలకు ఆయన పిలుపునిచ్చారు రేపటి నుంచి ఈ ఐదు గ్రామాలలో సిపిఐ(ఎంఎల్) లిబరేషన్ పార్టీ ఆధ్వర్యంలో ప్రతి పల్లెలో ప్రతి ఇంటిని కలుస్తాం అని ఆయన అన్నారు రాజకీయాలకతీతంగా పార్టీలకతీతంగా కులమతాలకు అతీతంగా సాగునీరు కోసం ప్రతి ఒక్కరు చేయి చేయి కలిపి ముందుకు రావాలని పేరుపేరునా ఆయన రైతులను కోరారు ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎంఎల్) లిబరేషన్ పార్టీ నాయకులు ఎం పెద్దన్న మాధవరం గ్రామ కార్యదర్శి మల్లికార్జున నాయుడు ఎం చలపతి రాగవ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే కూటమి ప్రభుత్వ ధ్యేయం

తెలుగు యువత ప్రధాన కార్యదర్శి వల్లభనేని చందు

రూ. 6 లక్షల ఎంపీటీసీ నిధులతో సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన

ఎటపాక, మార్చి 12 (ప్రజాజ్యోతి): గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలుగు యువత ప్రధాన కార్యదర్శి వల్లభనేని చందు, యూనిట్ ఇంచార్జ్ బాచినేని మల్లేశ్వరరావు పేర్కొన్నారు. గురువారం ఎటపాక మండలం, టీపీవీడు పంచాయతీ పరిధిలోని టీపీవీడు గ్రామంలో రంపచోడవరం నియోజకవర్గ ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి ఆదేశాల మేరకు రూ. 6 లక్షల ఎంపీటీసీ నిధులతో నూతనంగా నిర్మించనున్న సిసి రోడ్డు పనులకు వారు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రతి గ్రామంలో సిమెంట్ రోడ్ల నిర్మాణానికి ప్రాధాన్యతనిస్తూ పల్లెలను అభివృద్ధి పథంలో నడిపిస్తున్నామన్నారు. గత ప్రభుత్వ హయాంలో కనీసం ఒక తట్ట మట్టి కూడా వేసే పరిస్థితి లేక రాష్ట్రం అధోగతి పాలైందని విమర్శించారు. నేడు కూటమి ప్రభుత్వ హయాంలో ప్రతి గ్రామం అభివృద్ధి దిశగా అడుగులు వేస్తోందని వారు ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఎట పాక మండల అధ్యక్షుడు మారాసు గంగాధర్, టీపీవీడు సర్పంచ్ మోసం రాజులు, టీడీపీ సీనియర్ నాయకులు కడియాల వెంకటేశ్వరరావు, గ్రామ పార్టీ అధ్యక్షుడు దుద్దుకూరి సతీష్ పాల్గొన్నారు. వీరితో పాటు గ్రామ సెక్రటరీ రాజు దొర, మాజీ మండల కార్యదర్శి పూనంటి వెంకటేశ్వరరావు, నాయకులు దుద్దుకూరి త్రివిక్రమ రావు, వార్డు మెంబర్ పలకా రమేష్, కాంట్రాక్టర్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

"నీతి వాక్యం""



మార్చి 12:ప్రజాజ్యోతి రిపోర్ట్: బి లోకేష్ :చెడుతనం పెరిగిన కాలంలో మంచివాడు ఓడిపోవడం కాదు...

పరిస్థితులకు తగ్గట్టు ఆలోచించి మంచితనాన్ని నిలబెట్టడం నిజమైన విజయం."

"కాలం మారుతుంది... పరిస్థితులు మారుతాయి...
కానీ మంచితనం మారకూడదు.
చెడుతనంపెరిగినప్పుడుమంచివాడు పారిపోవడం కాదు,
తన ఆలోచన విధానాన్ని మార్చుకొని
మంచితనాన్ని కాపాడుకుంటూ ముందుకు సాగాలి.
ఇప్పుడున్న సమాజంలో
మంచివారి సంఖ్య తగ్గినట్టు అనిపిస్తుంది...
చెడుతనం మాత్రం గట్టిగా వినిపిస్తుంది...
న్యాయం మాట్లాడే వాడు ఒంటరిగా కనిపిస్తాడు,
అన్యాయం చేసే వాడు గుంపులో కనిపిస్తాడు.
ఇలాంటి సమయంలో చాలా మంది మంచి మనుషులు
"ఈ సమాజం మనకోసం కాదు" అని అనుకుంటారు.
కానీ నిజం ఏమిటంటే
మంచివారు సమాజం నుండి దూరమైతే
సమాజం చెడవారి చేతిలో పడిపోతుంది.

అందుకే మంచివాడు చేయాల్సింది పారిపోవడం కాదు...

పరిస్థితులను అర్థం చేసుకోవడం.

ఆలోచన విధానాన్ని కొంచెం మార్చుకోవాలి...

కానీ తన విలువలు మాత్రం వదలకూడదు.

ఎందుకంటే ---

మంచితనం బలహీనత కాదు,
అది ధైర్యం.
అది సహనం.
అది సమాజాన్ని మార్చగల శక్తి.
మంచివాడు మారాలి... కానీ మంచితనం మారకూడదు.

పరిస్థితులకు తగ్గట్టు ఆలోచన మారితేనే విలువలు నిలుస్తాయి.

మంచివారు మౌనంగా ఉంటే చెడువారు శక్తివంతం అవుతారు.

సమాజాన్ని మార్చేది ఒక మంచి ఆలోచనే.

మంచితనం ఓడిపోదు... కొంతకాలం పరీక్ష మాత్రమే ఎదుర్కొంటుంది.

ఉదాహరణలు.. మహాత్మా గాంధీ భారతదేశం బ్రిటిష్ పాలనలో ఉన్నప్పుడు అన్యాయం ఎక్కువగా ఉండేది.

అయినా కూడా మహాత్మా గాంధీ హింస మార్గం కాకుండా అహింస మార్గం ఎంచుకున్నారు.

పరిస్థితులకు తగ్గట్టు ఉద్యమం మార్చినా
మంచితనం మాత్రం ఎప్పుడూ వదలలేదు.
అబ్దుల్ కలాం ఉదాహరణ..
పేద కుటుంబంలో పుట్టిన డాక్టర్ ఏ.పి.జె. అబ్దుల్ కలాం ఎన్నో కష్టాలు ఎదుర్కొన్నారు.
అయినా ఆయన తన మంచితనం, వినయం, కష్టపడే స్వభావం వల్ల
భారతదేశానికి ప్రజల అధ్యక్షుడిగా నిలిచారు.
సాధారణ జీవితం..
ఒక నిజాయితీ గల ఉద్యోగి ఉన్నాడని అనుకోండి.
చుట్టూ చాలా మంది తప్పు మార్గంలో డబ్బు సంపాదిస్తున్నా...
అతను తన నిజాయితీని కాపాడుకుంటే
మొదట అతన్ని ఎగతాళి చేస్తారు.
కానీ చివరికి
అతనే అందరికీ ఆదర్శంగా మారుతాడు.
ముగింపు..
"చెడుతనం గట్టిగా కనిపించవచ్చు...
కానీ సమాజాన్ని నిలబెట్టేది ఇంకా మంచితనమే...!!

పాలకొల్లులో ఘనంగా జరిగిన వైస్సార్సీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు.

పాలకొల్లు. ప్రజాజ్యోతి రిపోర్టర్ కొట్టి రామం. మార్చి 12.: వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ 16వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పాలకొల్లు వైస్సార్సీపీ పట్టణ అధ్యక్షులు కోరాడ శ్రీనివాస్ ఆధ్వర్యంలో వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం వైస్సార్సీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా జరిపారు. పాలకొల్లు వైఎస్సార్సీపి ఇంచార్జ్ గుడాల శ్రీహరి గోపాలరావు వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరణ జరిపి కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి యడ్ల తాతాజీ ఎస్ ఎస్ ఎల్ కమిషన్ మెంబర్ చెల్లెం ఆనంద ప్రకాష్ మాజీ ఎమ్మెల్సీ మేకా శేషుబాబు , రాష్ట్ర వైస్సార్సీపీ మహిళా కార్యదర్శి కర్రా జయ సరిత చిలుకూరు దత్తాత్రేయ వర్మ నడపన గోవిందరాజు పోడూరు మండల అధ్యక్షులు కె వీరస్వామి పట్టణ కార్యకర్తలు, మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

కూతురు పుట్టిన రోజు సందర్భంగా రక్తదానం చేసిన తండ్రి

(ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి మార్చి 12) : హర్షిణి ఎన్విరాన్మెంట్ సొసైటీ అధ్యక్షుడు, మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ గుత్తి ప్రెసిడెంట్ కాయపాటి నరేష్ యాదవ్ తన కూతురు హర్షిణి యాదవ్ ఐదోవ పుట్టిన రోజు సందర్భంగా రక్తదానం చేయడం జరిగింది. అదేవిధంగా మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ తాడిపత్రి ప్రెసిడెంట్ పల్ల శ్రీరంగ రక్తదానం చేయడం జరిగింది. బెంగళూరులోని రామయ్య మెమోరియల్ హాస్పిటల్లో చికిత్స పొందుతున్న గుత్తి మండలం బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన జల్లా మోహన్ రెడ్డి అనే వ్యక్తికి అత్యవసరంగా ఏ పాజిటివ్ ప్లేట్లెట్లు అత్యవసరం కాగా తన కూతురు పుట్టిన రోజు సందర్భంగా ప్రతి సంవత్సరం ఏదో ఒక మంచి పని చేయాలని తలంపుతో ఉన్న తనకు నిండు ప్రాణాన్ని నిలబెట్టడమే పెద్ద అవకాశంగా భావించి గుత్తి నుంచి బెంగళూరుకు వెళ్లి ఏ పాజిటివ్ ప్లేట్లెట్లను దానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా పేషంట్ బంధువులు మాట్లాడుతూ మా కోసం గుత్తి నుంచి ఇంత దూరం ప్రయాణం చేసి వచ్చి రక్తదానం, ప్లేట్లెట్లను దానం చేసినందుకు ఇద్దరికీ కృతజ్ఞతలు తెలపడం జరిగినది. అదేవిధంగా నరేష్ యాదవ్ మాట్లాడుతూ పర్యావరణాన్ని కాపాడాలనే ఉద్దేశంతో హర్షిని ఎన్విరాన్మెంట్ సొసైటీ ప్రారంభించడం జరిగిందని గుత్తి మరియు చుట్టుపక్కల గ్రామాలలో హరిత వనాలను ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉదయ్ ఎన్విరాన్మెంట్ సొసైటీ అధ్యక్షుడు ఎస్.నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ నెట్టికంటి ఆంజనేయ స్వామి వారి దేవాలయ పునర్నిర్మానం

శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న : ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం

గుంతకల్లు మార్చి 12 (ప్రజా జ్యోతి): మండలంలోని కసాపురం గ్రామం లో వెలిసినటువంటి శ్రీ నెట్టికంటి ఆంజనేయ స్వామి వారి దేవాలయ పునర్నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన గుంతకల్లు నియోజకవర్గం శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం, తెలంగాణ నారాయణ పేట నియోజక వర్గం బిఆర్ ఎస్ మాజీ శాసనసభ్యులు సుంకి రాజేంద్ర రెడ్డి మరియు గుంతకల్లు నియోజకవర్గం ఎమ్మెల్యే గారి సోదరులు గుంతకల్లు మండల ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణస్వామి మరియు గుమ్మనూరు శ్రీనివాసులు ముందుగా ఎమ్మెల్యే కి ఆలయ కమిటీ సభ్యులు పురోహితు లు ఘన స్వాగతం పలికారు.శ్రీ నెట్టికంటి ఆంజనేయ స్వామి వారిని దర్శించుకున్న అనంతరం కసాపురం ఆలయ కమిటీ వారు కసాపురం దేవాలయం పునర్ నిర్మాణం లో భాగంగా విమానగోపురం, అర్థమండపం, మహామండ పాలకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గుంతకల్లు మండలం కసాపురం గ్రామం లో శ్రీ నెట్టికంటి ఆంజనేయ స్వామి వారు గుంతకల్లు నియోజకవర్గంలో వెల్చడం భక్తాదులంతా చాలా అదృష్టవంతులు అని అలాగే ఇలాంటి మహోత్సవ కార్యక్ర మంలో నేను పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నాను ఇంకా రాబోయే రోజులలో దేవాలయం అభివృద్ధి చేయడానికి కోసం నా వంతు కృషి చేసి సంబంధిత అధికారులతో మాట్లాడి కసాపురం దేవాలయం అభివృద్ధి చేస్తానని మీ అందరికీ తెలియజేస్తున్నారు.ఈ కార్యక్రమంలో గుంతకల్లు పట్టణం మరియు మండల కూటమి నాయకులు కార్యకర్త లు అనుబంధ కమిటీ సభ్యు లు భక్తాదులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయడం జరిగినది.

అన్నమయ్య జిల్లా పోలీస్ శాఖలో భారీ అవినీతి 15 మంది సిబ్బంది సస్పెన్షన్

అన్నమయ్య జిల్లా మార్చి 12 ప్రజా జ్యోతి : క్రమశిక్షణకు మారుపేరైన పోలీస్ శాఖలో ఒక అవినీతి తిమింగలం చేసిన పని జిల్లా వ్యాప్తంగా సంచలనం సృష్టించింది. అన్నమ య్య జిల్లా కేంద్ర పోలీస్ కార్యాలయం (డిపిఓ)లో జరిగిన భారీ ఆర్థిక అవకతవకలపై విచారణ పూర్తి చేసిన ఎస్పీ ధీరజ్ గారు ప్రధాన నిందితుడితో సహా మొత్తం 16 మంది సిబ్బందిని సస్పెండ్ చేస్తూ బుధవారం సంచలన ఉత్తర్వులు జారీ చేశారు.రూ. 37 లక్షల నిధుల మళ్లింపు అన్నమయ్య జిల్లా ఏర్పడిన 2022 సంవత్సరం నుంచి రాయచోటి లోని జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న జయ కుమార్ రెడ్డి ఈ అక్రమాలకు ప్రధాన సూత్రధారి. సాటి సిబ్బందికి ఆదర్శంగా ఉండాల్సిన అతను, వారి జీతాల పైనే కన్నేశాడు. వ్యవస్థలో ఉన్న లోటుపాట్లను ఆసరాగా చేసుకుని, ఏకంగా రూ. 37 లక్షల ప్రభుత్వ ధనాన్ని పక్కదారి పట్టించాడు.అవినీతి గుట్టు విప్పిన 'హోంగార్డు' జీతం తనకు అనుకూలంగా ఉండే కొంతమంది సిబ్బందితో ఒక బృందాన్ని ఏర్పాటు చేసుకున్న జయ కుమార్ రెడ్డి, కమిషన్ల కోసం ఇతరుల జీతాలను వీరికి మళ్లించేవాడు. అయితే, ఈ పాపం పండే రోజు రానే వచ్చింది. గతంలో మృతి చెందిన ఓ హోంగార్డు పేరుతో నిరంతరాయంగా జీతం జమ చేస్తూ వస్తుండటంతో ఉన్నతాధికారులకు అనుమానం వచ్చింది. అంతర్గత తనిఖీల్లో ఈ భారీ కుంభకోణం వెలుగులోకి వచ్చింది.ఈ వ్యవహారంపై అన్నమయ్య జిల్లా ఎస్పీ ధీరజ్ సీరియస్ అయ్యారు. అదనపు ఎస్పీ వెంకటాద్రిని విచారణాధికారిగా నియమించి పూర్తి స్థాయి విచారణ జరిపించారు. ఆధారాలు దొరకడంతో రాయచోటి అర్బన్ పోలీస్ స్టేషన్‌లో ఎఫ్.ఐ.ఆర్ (ఎఫ్ ఐ ఆర్) నమోదు చేసి, కింది వారిని సస్పెండ్ చేశారు:

A1 జయ కుమార్ రెడ్డి జూనియర్ అసిస్టెంట్ (ప్రధాన నిందితుడు)
A2 సురేష్ బాబు సీనియర్ అసిస్టెంట్
A3 హరిబాబు హెడ్ కానిస్టేబుల్
A4 రాజేష్ బాబు హెడ్ కానిస్టేబుల్
A5 శ్రీరాములు కానిస్టేబుల్
A6 రాఘవేంద్ర కానిస్టేబుల్
A7 నాగరాజ రెడ్డి కానిస్టేబుల్
A8 మస్తాన్ ప్రసాద్ కానిస్టేబుల్
A9 మోహన్ కుమార్ కానిస్టేబుల్
A10 కె. రమేష్ కుమార్ కానిస్టేబుల్
A11 సి. జయచంద్ర కానిస్టేబుల్
A12సి. విజయ్ కుమార్ కానిస్టేబుల్
A13 ఆర్. సుబ్బయ్య కానిస్టేబుల్
A14 కె. వెంకట సిద్ధులు కానిస్టేబుల్
A15 వి. శ్రీనివాసులు కానిస్టేబుల్

సొంత శాఖలోనే అవినీతికి పాల్పడి, 15 మంది జీవితాలతో ఆడుకున్న జయ కుమార్ రెడ్డి చర్యలపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. నిధుల దుర్వినియోగానికి పాల్పడితే ఎంతటి వారైనా వదిలేది లేదని ఎస్పీ ఈ చర్యల ద్వారా స్పష్టమైన హెచ్చరికలు జారీ చేశారు.రాయచోటి అర్బన్ పోలీస్ స్టేషన్‌లో వీరిపై కేసు నమోదైంది.

పాలకొల్లులో నేటి నుండి జాతీయస్థాయి నాటిక పోటీలు.

పాలకొల్లు కళాపరిషత్ అధ్యక్షులు కె వి కృష్ణ వర్మ.

పాలకొల్లు. ప్రజాజ్యోతి రిపోర్టర్ కొట్టి రామం. మార్చి 12. : పాలకొల్లు కళాపరిషత్ ఆధ్వర్యంలో ఈ నెల 13 నుండి 15 వరకూ పాలకొల్లు బస్ స్టాండ్ సమీపంలోని ఆదబాల థియేటర్ ప్రాంగణం లో జరిగే జాతీయ స్థాయి నాటిక పోటీలు శుక్రవారం నుండి ప్రారంభం అవుతాయని పాలకొల్లు కళాపరిషత్ అధ్యక్షులు కె వి కృష్ణ వర్మ తెలిపారు.దేశవ్యాప్తంగా గల ప్రసిద్ధ నాటిక బృందాలు ప్రదర్శించే అద్భుతమైన రంగస్థల నాటి క ప్రదర్శనలను, విశిష్ట అతిథుల సమక్షంలో జరిగే ప్రారంబోత్సవ కార్యక్రమం, 15న జరిగే ముగింపు సభలో బహుమతుల ప్రధానం,రంగస్థల కళాకారులకు సన్మానాల కార్యక్రమాలలో రంగస్థల కళలను ప్రేమించే వారితో పాటు పాలకొల్లు తదితర ప్రాంతాల కళాభిమానులు, కళాకారులు విచ్చేసి తిలకించి మూడు రోజుల సాంస్కృతిక మహోత్సవాన్ని ఆస్వాదించి జయప్రదం చెయ్యాలని అధ్యక్షులు కె వి కృష్ణవర్మ ప్రధాన కార్యదర్శి మానాపురం సత్యనారాయణ, కార్యదర్శి జక్కంపూడి కుమార్ కోశాధికారి కొనిజేటి గుప్త లు కోరారు.

గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలతో డిఆర్ఓ సమావేశం

(ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి మార్చి 12) :అనంతపురం కలెక్టరేట్ లోని డిఆర్ఓ ఛాంబర్ లో గురువారం గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలతో డిఆర్ఓ ఏ.మాలోల నెలవారీ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ ఇప్పటివరకు జరిగిన ఎన్నికల క్లెయిమ్స్ డిస్పోజల్ , ఓటర్ మ్యాపింగ్ తదితర అంశాలపైసమీక్షించారు. ఈ సమావేశంలో ఎన్నికల విభాగం డిప్యూటీ తహసిల్దార్ కనకరాజ్, సీనియర్ అసిస్టెంట్, బెంజి మెన్, మరియు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు నారాయణస్వామి (టిడిపి) ఈశ్వర్ ప్రసాద్ సోమశేఖర్ రెడ్డి (వైఎస్ఆర్సిపి) ఇమామ్ వలి (ఐ ఎన్ సి) బాల రంగయ్య (సిపిఐ. ఎం) అంజయ్య (బీఎస్పీ) పాల్గొన్నారు.

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 16వ ఆవిర్భావ దినోత్సవం అన్నవరం కేకే ఫంక్షన్ హాల్లో ఘనంగా నిర్వహించడం జరిగింది.

కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజక వర్గం ప్రజా జ్యోతి రిపోర్టర్ బి ఎస్ వి ప్రసాద్: ఈ కార్యక్రమంలో అన్నవరం వైఎస్ఆర్ సీపీ టౌన్ ప్రెసిడెంట్ ఆసిన్ శ్రీను మాట్లాడుతూ పార్టీ ఆవిర్భవించి 15 సంవత్సరాల పూర్తి చేసుకొని 16వ సంవత్సరంలో అడుగు పెడుతున్న సందర్భంగా రానున్న రోజుల్లో 2029లో వైయస్ జగన్మోహన్ రెడ్డి గారిని సీఎం చేయాలని ప్రత్తిపాడు నియోజకవర్గం ఇంచార్జ్ ముద్రగడగిరి ఎమ్మెల్యే చేయాలని ఆ దిశగా ప్రతి కార్యకర్త పనిచేయాలని అయినా ప్రతి ఒక్కరిని ఉద్దేశించి మాట్లాడడం జరిగింది.తదనంతరం పలువురు వక్తలు మాట్లాడుతూ జిల్లా లీగల్ సెల్ ఉపాధ్యక్షుడు బత్తుల రవికుమార్ మాట్లాడుతూ వైయస్ రాజశేఖర్ రెడ్డి మరణానంతరం ఎంతోమంది చనిపోయిన వారి కుటుంబాలను పరామర్శించడం కొరకై ఆరోజు వైయస్ జగన్ ఓదార్పు యాత్ర చేయటానికి ఇప్పుడు ఉన్నటువంటి కాంగ్రెస్ పార్టీ నిరాకరించడంతో పార్టీకి రాజీనామా చేసి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని 2011 సంవత్సరంలో జగ్గంపేట దగ్గర పార్టీ ఆవిర్భవించడం జరిగిందని తర్వాత ప్రత్యక్ష రాజకీయాల్లోకి రావడంతో మొదటిసారి 67 సీట్లకే పరిమితమై బలమైన ప్రతిపక్షంగా ఎన్నో సవాళ్లు ఎదుర్కొని 2019లో అధికారంలోకి వచ్చి ఎన్నో సంక్షేమ ల అందించిన ఘనత వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ది అని సందర్భంగా గుర్తు చేసుకున్నారు ఈ కార్యక్రమంలో కొండపల్లి అప్పారావు, బొబ్బరాడ సత్యవరప్రసాద్,బొబ్బిలి ఎంకన్న బాబు,వీర్ల శ్రీను, అల్లాడ సూరిబాబు, ఆరికెల లోవ దొర, గూనూరు పోతురాజు, నౌడు శ్రీను, దోమడ రాంబాబు, సింగంపల్లి రాము, పోతా ప్రగడ నాగార్జున, కొండి సూరిబాబు, చల్లా వీర్రాజు, ఎల్ఐసి నాయుడు బాబ్జి తదితరులు పాల్గొన్నారు

ఈ దొర్నిపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో. HPV వ్యక్షినేషన్

దొర్నీపాడు ప్రజా జ్యోతి మార్చి =12(టి అఖీల్ రిపోర్టర్) : దొర్నిపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్. రుహుళ్ల ఖాన్ ఆధ్వర్యంలో 14 సంవత్సరాల ఆడపిల్లలకు ఫ్రీ వ్యక్షినేషన్ గర్భశాయ ముఖద్వార కాన్సర్ ను అరికట్టడానికి. క్యాన్సర్ నివారణకు ఇది ఎంతో కీలకం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో. సి హెచ్ ఓ. రవికుమార్. సూపవైజర్ సాయికృప. స్టాఫ్ నర్స్ దానమ్మ. ఆశవర్కర్లు పాల్గొన్నారు

బొడ్డేపల్లి రాజగోపాలరావు జీవితం భావితరాలకు ఆదర్శప్రాయం

- వంశధార ప్రాజెక్టు నిర్మాణానికి ఆద్యుడు రాజగోపాలరావు
- ఉత్తరాంధ్ర జిల్లాల అభివృద్ధికి ఆయన చేసిన కృషి ఎనలేనిది
- వైసిపి రాష్ట్ర కార్యదర్శి (పార్లమెంట్), రాష్ట్ర కళింగ కార్పొరేషన్ మాజీ చైర్మెన్ దుంపల రామారావు

శ్రీకాకుళం , ప్రజాజ్యోతి న్యూస్ :శ్రీకాకుళం జిల్లా రాజకీయ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిన మహానేత , మాజీ పార్లమెంట్ సభ్యులు స్వర్గీయ బొడ్డేపల్లి రాజగోపాలరావు 103 వ జయంతి వేడుకలను శ్రీకాకుళం నగరంలో నవభారత్ జంక్షన్ వద్ద వైసిపి రాష్ట్ర కార్యదర్శి (పార్లమెంట్) ,రాష్ట్ర కళింగ కార్పొరేషన్ మాజీ చైర్మన్, రాష్ట్ర కళింగ సామాజిక వర్గ అధ్యక్షులు దుంపల రామారావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. .ఈ సందర్భంగా బొడ్డేపల్లి రాజగోపాల్ రావు విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం దుంపల రామారావు మాట్లాడుతూ ఆరు సార్లు పార్లమెంట్ సభ్యునిగా గెలిచి ప్రజల విశ్వాసాన్ని సంపాదించిన అరుదైన నాయకుడని , ఈ సందర్భంగా జిల్లా అభివృద్ధికి ఆయన చేసిన సేవలను వివరించారు. రాజకీయాల్లో విలువలకు ప్రాధాన్యతనిస్తూ నాయకత్వాన్ని పెంపొందిస్తూ అందరూ ఎదిగేలా రాజగోపాల్ రావు చేయూతున్నదించారన్నారు. ఆయన అందరివాడని, రాజగోపాల్ రావు అనగానే అందరూ హృదయాల్లో ఒక మంచి గుర్తింపు ఉంటుందని ,ఆయనలో ఉన్న లక్షణాలు మనందరికీ ఒక ఆదర్శం కావాలని ఆకాక్షించారు. జిల్లా అభివృద్ధిలో బొడ్డేపల్లి రాజగోపాల్ రావు ది చెరగని ముద్ర అని తెలిపారు. జిల్లా వ్యవసాయకంగా, పారిశ్రామికంగా అభివృద్ధి చెందేందుకు ఎంతో కృషిచేసారని, వంశధార ప్రాజెక్టుకు అప్పటి ముఖ్యమంత్రి సంజీవయ్య చేత శంకుస్థాపన చేయించారన్నారు. ఆమదాలవలసలో సుగర్ ఫాక్టరీ, పారిశ్రామికవాడ, శ్రీకాకుళంలో పారిశ్రామికవాడ, పారిశ్రామిక శిక్షణా సంస్థల స్థాపనలో ఆయనకృషి మరువరానిదని కొనియాడారు. రాష్ట్రంలో వెనుకబడిన జిల్లాగా శ్రీకాకుళాన్ని కేంద్ర ప్రభుత్వం గుర్తించడంలో కృషి చేశారని, దీనివలన పరిశ్రమల స్థాపనకు, ఎన్నో రాయితీలు పొందటానికి ఈ జిల్లాకు అవకాశం కలిగిందని తెలిపారు. పంచాయతీ స్థాయి నుంచి పార్లమెంట్ వరకు ఎదిగి తన రాజకీయ జీవితాన్ని ప్రజలకే అంకితం చేశారన్నారు. రానున్న భావితరాలకు బొడ్డేపల్లి రాజగోపాల రావు చేసిన సేవలు తెలియజేసే భాధ్యత మనందరి పైన ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సనపల నారాయణ రావు ,వైఎస్సార్సీపీ జిల్లా పెన్షనర్ల విభాగ అధ్యక్షులు పప్పల రాధాకృష్ణ ,పప్పల రామచంద్ర రావు ,పప్పల రమేష్ కుమార్, పేడాడ మురళీ , కుశేలపురం మాజీ సర్పంచ్ పైడి త్రిమూర్తులు , శ్రీనివాస్ ,ఎర్రంనాయుడు , సి. హెచ్ వెంకట్రావు , సీపాన రామారావు , పప్పల రమేష్ , గుంట జ్యోతి , ధనుంజయ రావు , దుంపల గోవింద రావు , పప్పల రాధాకృష్ణ , కొత్తకోట సూర్యారావు ,గురుగుబెల్లి రాజు ,సూర రామారావు , సూర శ్రీనివాస రావు , పొన్నాడ సత్యం ,ఈశ్వర రావు ,గోవింద రావు తదితరులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

ఘనంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు.

రుద్రవరం మార్చి 12 ప్రజా జ్యోతి న్యూస్ : రుద్రవరం మండల కేంద్రం రుద్రవరంలోని అమ్మవారు శాల నాలుగు రోడ్ల కూడలిలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ఆళ్లగడ్డ మార్కెట్ యార్డ్ కమిటీ మాజీ చైర్మన్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులుగంధం రాఘవరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని కేక్ కట్ చేశారు. అనంతరం గంధం రాఘవరెడ్డి విలేకరులతో మాట్లాడుతూ.. వైఎస్ఆర్సిపి కేవలం ఒక రాజకీయ పార్టీ మాత్రమే కాదని, అది ప్రజల ఆకాంక్షల నుంచి పుట్టిన ఒక మహా శక్తి అని కొనియాడారు. జాతీయ పార్టీ అయిన కాంగ్రెస్‌ను ఎదిరించి, అనేక ఆటుపోట్లను తట్టుకుని వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఈ పార్టీని స్థాపించారని గుర్తు చేశారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం 'సూపర్ సిక్స్', 'సూపర్ సెవెన్' అంటూ ప్రజలకు మాయమాటలు చెప్పి మోసం చేసిందని, కానీ ఏ ఒక్క పథకం కూడా సక్రమంగా అమలు కావడం లేదని ఆయన విమర్శించారు. నేడు ఎన్నికలు జరిగినా ప్రజలు జగన్మోహన్ రెడ్డి నాయకత్వాన్ని బలపరుస్తారని, అత్యధిక మెజారిటీతో మళ్ళీ వైఎస్ఆర్సిపిని గెలిపించడానికి ప్రజలంతా సిద్ధంగా ఉన్నారని ధీమా వ్యక్తం చేశారు. ఈ వేడుకల్లో భాగంగా వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. పార్టీ జెండాలను ఎగురవేసి, ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకుంటూ జై జగన్ నినాదాలతో సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు టి లింగం దిన్నె హరి నారాయణ, టి ఏ నరసింహారావు, కొల్లం పుల్లయ్య, కొల్లం నరసింహులు, మబ్బు బాలస్వామి, చంద్రశేఖర్ రెడ్డి, మదర్ సాహెబ్, జాకీర్ హుస్సేన్, నజీర్ హుస్సేన్, నంబర్ వన్ హుస్సేన్, డిష్ భాస్కర్, పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

వైఎస్ఆర్సిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

బనగానపల్లె (ప్రతినిది)ప్రజా జ్యోతి మార్చి 12 : బనగానపల్లె నియోజకవర్గం లో మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి గారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన వైయస్సార్ సిపి పార్టీ ఆవిర్భావ దినోత్సవం....వైఎస్ఆర్సిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఊరు ఊరు వాడవాడలో ఘనంగా నిర్వహించిన వైఎస్ఆర్ పార్టీ శ్రేణులు....15 వసంతాలు పూర్తి చేసుకొని 16 వ వసంతంలోకి అడుగుపెట్టిన వైఎస్సార్సీపీ పార్టీ.....బనగానపల్లె పట్టణం వైఎస్సార్సీపీ కార్యాలయం నందు వైఎస్సార్సీపీ పార్టీ జెండాను ఆవిష్కరించిన బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి గారు....వైఎస్సార్సీపీ పార్టీ శ్రేణుల మధ్య కేక్ కట్ చేసిన బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి గారు....వైయస్సార్ ఆశయ సాధన కోసమే పురుడు పోసుకున్న పార్టీ వైఎస్ఆర్సిపి పార్టీ.....ఎన్నో కష్టాలను,ఎన్నో సవాళ్లను అధిగమించి నేడు 15 వసంతాలు పూర్తి చేసుకొన్న పార్టీ వైఎస్సార్సీపీ పార్టీ....వైఎస్ఆర్సీపీ అధ్యక్షులు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గారి నేతృత్వంలో ప్రజల పక్షాన పోరాటాలు చేస్తున్న ఏకైక పార్టీ వైఎస్సార్సీపీ పార్టీ....గడిచిన 15 ఏళ్లలో ఎన్నో సవాళ్లను అధిగమించి అధికారం చేపట్టి రాష్ట్రాభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాలను కొనసాగించి

రాష్ట్ర చరిత్రలో చెరగని ముద్ర వేసుకొన్న వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గారు...గత రెండు సంవత్సరాల నుంచి అప్రజాస్వామిక విధానాలతో,అన్యాయంగా వైఎస్సార్సీపీ శ్రేణుల పై అక్రమ కేసులు బనాయించిన కూటమి ప్రభుత్వం....అధికార పార్టీ వత్తిళ్లను తట్టుకొని ,అక్రమ కేసులకు భయపడకుండా వైయస్సార్ పార్టీ జెండాను మోస్తున్న ప్రతి వైఎస్సార్సీపీ నాయకునికి,కార్యకర్తకు సెల్యూట్....మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి గారు

రాబోయేది మన వైఎస్సార్సీపీ ప్రభుత్వమే..... వైఎస్సార్సీపీ శ్రేణుల పై కక్ష సాధింపు చర్యలకు పాల్పడిన ప్రతి ఒక్క కూటమి నాయకులకు తిరిగి వడ్డీతో సహా తిరిగి చెల్లిస్తాం.....గత 15 సంవత్సరాల నుంచి వైఎస్సార్సీపీ పార్టీకి వెన్నుదన్నుగా నిలిచిన ప్రతి వైఎస్సార్సీపీ కార్యకర్తకు హాట్సాఫ్.....2029 ఎన్నికల్లో ప్రతి ఒక్కరు వైఎస్సార్సీపీ పార్టీ విజయానికి కృషి చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చిన బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి గారు....

అరుదైన రక్తం రక్తదానం చేసిన ప్రకాష్

గుంతకల్లు మార్చి 12 (ప్రజా జ్యోతి): గురువారం పట్టణంలోని గవర్న మెంట్ హాస్పిటల్ నందు మునియప్ప అనే పేషెంట్ కు రక్తం అవసరం కాగా గుం తకల్లు లెజెండ్ బ్లడ్ ఆర్గనైజేషన్ అధ్యక్షుడు రంజాన్ ని సంప్ర దించగా రక్తదాత అ రుదైన రక్తం బి నెగి టివ్ ప్రకాష్ కి ఫోన్ చేయగా వెంటనే స్పందించి గవర్నమెం ట్ బ్లడ్ బ్యాంకు కి వచ్చి రక్తదానం చేశాడు రక్తదానం చేసిన ప్రకాష్ కి మా లెజెండ్ బ్లడ్ ఆర్గనైజేషన్ తరపున నిండు నూరేళ్లు ఆయుష్ ఆరోగ్యం బాగుండాలని మనస్ఫూర్తిగా ఆ దేవున్ని కోరుకుంటున్నారు. ఈ రక్తదానంలో కార్యక్రమంలో రూరల్ పోలీస్ స్టేషన్ . పి. సి. వీరనారాయణ పాల్గొన్నారు.

నివాళులర్పిస్తున్న టిడిపి యువ నాయకుడు భూమా జగత్

శిరివెళ్ళ మార్చి 12 ప్రజా జ్యోతి న్యూస్ : శిరివెళ్ళ మండలం వీరారెడ్డి పల్లె గ్రామానికి చెందిన టీడీపీ నాయకుడు కొండమడుగుల శ్రీనివాస్ రెడ్డి తండ్రిగారు కొండమడుగుల సాంబిరెడ్డి గత రాత్రి అనారోగ్యంతో మృతి చెందారని విషయం తెలుసుకున్న టిడిపి యువ నాయకుడు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి అక్కడికి వెళ్లి పూలమాలవేసి నివాళులర్పించారు.

అనంతరం కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ భూమా కుటుంబం టిడిపి ప్రభుత్వం ఎల్లవేళలా మీకు అండగా ఉంటుందని ఆళ్లగడ్డ టిడిపి యువ నాయకుడు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి భరోసా ఇవ్వడం జరిగింది.

సూర్యలంక అభివృద్ధిపై సీఎంకు ప్రణాళిక వివరించిన బాపట్ల కలెక్టర్

బాపట్ల మార్చి 12 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) : బాపట్ల జిల్లాలోని సూర్యలంక బీచ్‌ను పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయడానికి రూపొందించిన ప్రణాళికపై రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన కలెక్టర్ల సదస్సులో చర్చ జరిగింది. జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ వాసుదేవ బీచ్ అభివృద్ధికి సంబంధించిన ప్రణాళిక నివేది కను సీఎంకు సమర్పించి, పీపీటీ ద్వారా వివరించారు. రాష్ట్ర సచివాలయంలో గురువారం జరిగిన కలెక్టర్ల సదస్సు రెండో రోజున బాపట్ల జిల్లాలోని సూర్యలంక బీచ్ అభివృద్ధి అంశం ప్రధానంగా చర్చకు వచ్చింది. సూర్యలంక బీచ్‌ను గోవా తరహాలో అభివృద్ధి చేసే దిశగా రూపొందించిన ప్రణాళికపై జిల్లా కలెక్టర్. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు వివరించారు.బీచ్ ప్రాంతంలో బీచ్ షాక్స్ ఏర్పాటు, పర్యాటకులకు అవసరమైన మౌలిక వసతుల కల్పన వంటి అంశాలపై ప్రభుత్వం తుది పాలసీ ఆమోదం లభిస్తే అభివృద్ధి పనులు వేగంగా చేపట్టవచ్చని కలెక్టర్ తెలిపారు. ఇందుకు సంబంధించి అధికారుల బృందం గోవా రాష్ట్రంలో మూడు రోజులపాటు పర్యటించి అక్కడి పర్యాటక అభివృద్ధి నమూ నాలను అధ్యయనం చేసి సమగ్ర నివేదికను ప్రభుత్వానికి సమర్పించినట్లు చెప్పారు.రాష్ట్ర ప్రభుత్వ విజన్ మేరకు సూర్యలంక బీచ్‌ను పర్యాటక కేంద్రంగా అభివృద్ధి

చేసేలా ప్రణాళిక రూపొందించామని కలెక్టర్ వెల్లడించారు. వర్షాకాలం రాకముందే నూతన విధానం అమల్లోకి వస్తే పర్యాటకాభివృద్ధికి తోడ్పడుతుందని ఆయన సీఎంకు వివరించారు. ఈ సందర్భంగా ప్రణాళికపై స్పందించిన ముఖ్యమంత్రి అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

టీడీపీ మండల కార్యదర్శి గోవిందు గౌడ్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు

20 ఏళ్లుగా నిరంతరాయంగా కొనసాగుతున్న సేవా సంప్రదాయం

సకల జనుల క్షేమం కోసమే..ఉపవాస దీక్షలు అని వ్యాఖ్య

కుల మతాలకతీతంగా అందరూ ఐక్యమత్యంగా ఉండాలని పిలుపు

హోళగుంద, మార్చ్ 12, ప్రజా జ్యోతి న్యూస్ – హోళగుంద మండల కేంద్రంలోని రాజానగర్ కాలనీలో గల నూరానీ జామియా మసీదు లో టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి ఈబీజీ గోవింద్ గౌడ్ గారి ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు కార్యక్రమం అత్యంత వైభవం గా జరిగింది. రంజాన్ పవిత్ర మాసంలో ముస్లిం సోదరులందరూ ఐక్యంగా జరుపుకునే ఈ ఇఫ్తార్ విందును టిడిపి మండల కార్యదర్శి గోవింద్ గౌడ్ గత 20 సంవత్సరాలుగా ఒక సంప్రదాయంగా నిర్వహిస్తూ వస్తున్నారు. ఇందులో భాగంగా బుధవారం రాజా నగర్ కాలనీ నూరాని మసీదులో ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ఈబీజీ గోవింద్ గౌడ్, యువ నాయకులు రాజేంద్ర గౌడ్, భువనేష్ గౌడ్, ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా మసీదులలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించిన అనంతరం, గోవిందు గౌడ్ గారు విందును ప్రారంభించారు.ఈ సందర్భంగా గోవిందు గౌడ్ గారు మాట్లాడుతూ రంజాన్ మాసం క్రమశిక్షణకు, దాతృత్వానికి ప్రతీక అని, కులమతాలకు అతీతంగా అందరూ కలిసి మెలిసి ఉండాలన్నదే ఈ విందు ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. ఈ ఇఫ్తార్ విందు కార్యక్రమంలో టిడిపి నాయకులు పీరన్న ,చినిగి సాబ్, హుస్సేన్ పీరా, సులేమాన్, పీర్‌సాబ్,ఉసేని,దూదేకుల పెద్దలు, మత గురువులు, టిడిపి నాయకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

ఘనంగా వైయస్సార్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

చింతూరు. మార్చి 12.ప్రజాజ్యోతి : చింతూరులో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ 16వ ఆవిర్భావ దినోత్సవాన్ని చింతూరు మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. మొదటగా మండల కేంద్రంలోని దివంగనేత వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాము వద్ద పార్టీ జెండాను ఎగరవేశారు. అనంతరం దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేశారు. అనంతరం రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద పార్టీ జెండా రంగులతో ఉన్నటువంటి కేకును ఆనందోత్సాహాల మధ్య కట్ చేసి పండగ వాతావరణం లా ఆవిర్భావ దినోత్సవమును జరుపుకున్నారు. వైయస్సార్ పార్టీ ఆవిర్భవించి 15 సంవత్సరాలు పూర్తి చేసుకుని 16 సంవత్సరంలో అడుగుపెడుతున్న తరుణంలో.. మండల నాయకులు మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో అధికారంలో ఉన్నటువంటి తెలుగుదేశం ప్రభుత్వం మన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలపై అక్రమ కేసులు పెడుతూ భయభ్రాంతులకు గురి చేస్తున్నప్పటికీ పార్టీకి వెన్నంటి ఉంటూ పార్టీ కార్యక్రమాల లొ చురుకుగా పాల్గొంటున్న టువంటి కార్యకర్తలకు నాయకులకు అభినందనలు తెలియజేశారు. అధికారంలోకి వచ్చినటువంటి తెలుగుదేశం ప్రభుత్వం ఎన్నో అమలు కానీ అమలు చేయలేని వాగ్దానాలను ఇచ్చి అధికారంలోకి వచ్చింది... అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీలను అమలు చేయకుండా అన్ని హామీలు ఇచ్చేశాం సూపర్ సి క్స్ ని అమలు చేశాము అని అబద్ధపు ప్రచారాలు చేసుకుంటున్నారు... ఎన్నికలలో హామీలు ఇచ్చినటువంటి బిసి మైనారిటీ వర్గాల అందరికీ 50 సంవత్సరాలకే పెన్షన్లు ఇవ్వాలని.. అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు అవుతున్నప్పటికీ ఇంతవరకు ఒక్క కొత్త పెన్షన్ కూడా మంజూరు చేయ లేదని.... ఇప్పటికైనా వెంటనే కొత్త పెన్షన్లు మంజూరు చేయాలని... నిరుద్యోగులకు ఇస్తానన్నటువంటి నెలకు మూడు వేల రూపాయల నిరుద్యోగ భృతిని చెల్లించాలని.... రాష్ట్రం లోని మహిళలందరికీ....18 సంవత్సరాలు నిండిన మహిళలు ఒక కుటుంబంలో ఎంత మంది ఉంటే అంతమందికి నెలకి 1500 రూపాయల చొప్పున ఇస్తాను అని చెప్పిన టువంటి హామీని అమలు చేయాలని ... మేము అధికారంలోకి వచ్చిన వెంటనే వాలంటీర్లు అందరినీ కొన సాగిస్తాము అలాగే వాళ్లకి, ఐదు వేల రూపాయలు సరి పోవటం లేదు పదివేల రూపాయలు ఇస్తాము అన్నటువంటి హామీని నెరవేరుస్తూ వాలంటీర్లు అందరినీ విధులలో చేర్చుకొని... అధికారం వచ్చినప్పటి నుంచి ఇప్పటివరకు వారికి రావలసినటువంటి మీరు ఇస్తానన్నటువంటి 10 వేల రూపాయల్ని లెక్కకట్టి ఇవ్వాలని ....అధికారంలోకి వచ్చినప్పటి నుంచి మహిళలకు నిరుద్యోగులకు రావలసిన మొత్తాన్ని లెక్క కట్టి ఇవ్వాలని... ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా పొద్దున లేచిన దగ్గర నుండి జగన్ గారిని తిట్టడమే పనిగా పెట్టుకోవడం సరికాదని ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండల నాయకులు పేర్కొన్నారు... ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ యగుమంటి రామలింగారెడ్డి , జడ్పిటిసి సభ్యులు చిచ్చుడి మురళి, ఎంపీపీ సవలం అమల, మండల కో ఆప్షన్ నెంబర్ మహమ్మద్ జిక్రియ,మాజీ సొసైటీ చైర్మన్ శ్యామల విజయ రెడ్డి, సీనియర్ నాయకులు ఎస్కే ఖాదర్ షరీఫ్,చింతూరు మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు మరియు

ఏజీ కోడేరు గ్రామపంచాయతీ సర్పంచ్ అగరం సుబ్బలక్ష్మి, మడకం రాజమ్మ ,చింతూరు గ్రామపంచాయతీ సర్పంచ్ కారం కన్నారావు, కుమ్మూరు గ్రామ పంచాయతీ సర్పంచి ముచ్చిక నాగార్జున, పేగ గ్రామపంచాయతీ సర్పంచ్ పాయం చంద్రయ్య, వైఎస్ఆర్ పార్టీ నాయకులు, వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షులు కోట్ల కృష్ణ, మండల యువజన అధ్యక్షులు మడివి రాజు, చింతూరు పంచాయతీ రూరల్ పార్టీ అధ్యక్షులు కారం సాయిబాబా, చింతూరు పట్టణ పార్టీ అధ్యక్షులు ఇల్లా మురళి, చింతూరు పట్టణ యూత్ అధ్యక్షులు ఖాన.. అమీర్ షహేన్షా (పండు), చింతూరు గ్రామపంచాయతీ రూరల్ పార్టీ యువజన అధ్యక్షుడు పాండ్రు మహేష్, నాయకులు కాకా సీతారామయ్య,నరెడ్ల రామాంజనేయులు,ఎన. కరీముల్లా,మడకం రమేష్, మానె సత్యనారాయణ,మడివి పెంటయ్య,అచ్చే గణపతి, కారంపూడి శ్రీను, కారంపూడి రాజేష్, వేగి తోట శేఖర్, చట్టి శ్రీను,పోతనపల్లి,లక్కవరం,తులసిపాక గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు

అన్నదాత సుఖీభవ పథకం మూడో విడత నిధుల విడుదలకు ఏర్పాట్లు

బాపట్ల మార్చి 12 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) : రైతులకు ఆర్థిక భరోసా కల్పించే లక్ష్యంతో అమలు చేస్తున్న అన్నదాత సుఖీభవ పథకం మూడో విడత నిధులను మార్చి 13న విడుదల చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు.రైతులకు ఆర్థిక భరోసా కల్పించే లక్ష్యంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అమలు చేస్తున్న అన్నదాత సుఖీభవ పథకం కింద మూడో విడత నిధుల విడుదల కార్యక్రమాన్ని మార్చి 13న నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ వాసుదేవా తెలిపారు.ఈ పథకం ద్వారా అర్హత కలిగిన ప్రతి రైతు కుటుంబానికి సంవత్సరానికి రూ.20,000 వరకు ఆర్థిక సహాయం అందజేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే రెండు విడతల్లో జిల్లాలో 1,60,441 మంది రైతులకు రూ.215 కోట్లకు పైగా నిధులు వారి ఖాతాల్లో జమ చేసినట్లు పేర్కొన్నారు.మూడో విడతలో రాష్ట్ర ప్రభుత్వం రూ.4,000 మరియు కేంద్ర ప్రభుత్వం రూ.2,000 చొప్పున మొత్తం రూ.6,000 రైతుల ఖాతాల్లో జమ చేయనున్నట్లు తెలిపారు. ఈ విడతలో మొత్తం రూ.91.35 కోట్ల నిధులు 1,60,441 మంది రైతులకు అందనున్నాయి. ఈ కార్యక్రమం రాష్ట్ర స్థాయిలో సాయంత్రం 4 గంటల నుంచి 6 గంటల వరకు, కేంద్ర స్థాయిలో సాయంత్రం 5 గంటలకు నిర్వహించబడుతుందని తెలిపారు. బాపట్ల జిల్లాలోని అన్ని నియోజకవర్గాలు మరియు రైతు సేవా కేంద్రాల్లో ఈ కార్యక్రమం నిర్వహించనున్నట్లు చెప్పారు. ప్రజాప్రతినిధులు, రైతులు మరియు సంబంధిత అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొనాలని జిల్లా కలెక్టర్ కోరారు.

ఆళ్లగడ్డ ప్రజా జ్యోతి. మార్చి 12 జి.మదుసుధన్ రెడ్డి : ఆళ్లగడ్డ నియోజకవర్గంలోని సిరివెళ్ల మిట్టమీద ఆర్టీసీ బస్సులు నిలపకుండా ఉన్నారు. దయచేసి నంద్యాల డిపో మేనేజర్ గారు ఆళ్లగడ్డ డిపో మేనేజర్ గారు సహకరించాలని కోరుకుంటున్నాము. ఆడవాళ్లు చాలామంది వస్తున్నారు ఈ పండగ సమయము ఉగాది పండగ రంజాన్ పండగ జనాలు చాలామంది వస్తున్నారు సిరివెళ్ల మెట్టకు దయచేసి బసులు ఆపాలని ప్రయనికులు కోరుకుంటున్నారు

తాడేపల్లి లో సజ్జల రామకృష్ణ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన - ముగతి వీరుపాక్షి రెడ్డి

నందవరం మార్చ్ 12(ప్రజా జ్యోతి): వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయం తాడేపల్లి లో పార్టీ ముఖ్య నాయకులు సజ్జల రామకృష్ణారెడ్డి,చల్లా మధుసూదన్ రెడ్డి, నాగార్జున యాదవ్ గారిని మర్యాదపూర్వకంగా కలిసి ఎమ్మిగనూరు నియోజకవర్గంలోని ప్రస్తు త రాజకీయ పరిస్థితులపై చర్చించిన వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర బీసీ సెల్ సంయుక్త కార్యదర్శి ముగతి వీరుపాక్షి రెడ్డి, నియోజకవర్గ విద్యార్థి విభాగ అధ్యక్షులు బలరాంయాదవ్ నందవరం మండల ఉపాధ్యక్షుడు రాఘవరెడ్డి ఎమ్మిగనూరు నియోజకవర్గంలో నాయకులు, కార్యకర్తలు, అభిమానుల మధ్య ఇటీవల చోటు చేసుకుంటున్న పరిణామాలు మరియు ఏర్పడిన గందరగోళ పరిస్థితుల గురించి వివరించారు. నాయకులు మరియు కార్యకర్తల మధ్య ఉన్న ఈ పరిస్థితులను ఎలా సద్దుమణిగించాలి, పార్టీ బలోపేతానికి అందరూ కలిసికట్టుగా పనిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని వారు కోరారు. దీనిపై సానుకూలంగా స్పందించిన సజ్జల రామకృష్ణారెడ్డి ఈ విషయాలను పార్టీ అధినేత దృష్టికి తీసుకెళ్లి సమస్యలు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో రాజశేఖర్, సోమశేఖర్, తులసిరామ్ పాల్గొన్నారు.

రైతులకు నేడు అన్నదాత సుఖీభవ నిధుల జమ.

పాలకొల్లు, ఆచంట నియోజకవర్గాలలో రైతులకు సభలు.

పోడూరు వజ్ర భారతి ప్రతినిధి కొట్టి రామం.మార్చి 12. రైతులకు ఈ నెల 13న అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ పథకాలలో 3వ విడత నిధులు జమ కానున్నాయని మండల వ్యవసాయ అధికారి ఎమ్. విశ్వాసరావు తెలిపారు. ఈ సందర్భంగా పాలకొల్లు నియోజకవర్గం పరిధిలోని రైతులకు పాలకొల్లు మండలం శివదేవుని చిక్కాలలో శుక్రవారం సాయంత్రం నాలుగు గంటలకు రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అధ్యక్షతన బహిరంగ సభ జరుపబడుతుందని అదే విధంగా ఆచంట నియోజకవర్గం పరిధిలోని రైతులకు పెనుమంట్ర మండలం మార్టేరు వేణుగోపాలస్వామి ఆడిటోరియంలో ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ ఆధ్వర్యంలో బహిరంగ సభ జరుగునని తెలిపారు.ఈ బహిరంగ సభలలో పాలకొల్లు, ఆచంట నియోజకవర్గాల ప్రజా ప్రతినిధులు, రైతులు పాల్గొని విజయవంతం చెయ్యాలని వారు కోరారు. పాలకొల్లు నియోజకవర్గం పరిధిలోని పోడూరు మండలంలో గల ఎనిమిది గ్రామాలలోని 3,773 మంది రైతులకు రూ రెండు కోట్ల 14 లక్షల రూపాయలు ఆచంట నియోజకవర్గం పరిధిలోని పోడూరు మండలం లోని ఎనిమిది గ్రామాలలోని 2,952 మంది రైతులకు ఒక కోటి 67 లక్షల రూపాయలు జమ కానున్నాయని అయన తెలిపారు.

ప్రజా సంక్షేమమే వైసీపీ పార్టీ ధ్యేయం

బిబి వైసీపీ నాయకులు

హోళగుందలో ఘనంగా వైసీపీ పార్టీ ఆవిర్భావ దినోత్సవం

హోళగుంద,మార్చ్ 12, ప్రజా జ్యోతి న్యూస్ – ప్రజల సంక్షేమమే వైఎస్ఆర్సిపి పార్టీ ధ్యేయమని,జగనన్న మాటే వైసీపీ నాయకులకు, కార్యకర్తలకు శాసనం అని,జన సంక్షేమ పథకాలే మార్గదర్శనం అని మండల వైఎస్సార్సీపి నాయకులు కార్యకర్తలు స్పష్టం చేశారు. గురువారం మండల కేంద్రమైన హోళగుందలో వైసీపీ కన్వీనర్ షఫీఉల్లా ఆధ్వర్యంలో వైఎస్ ఆర్సిపి పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. కార్యక్రమంలో భాగంగా స్థానిక స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వద్ద ఉన్న దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం బస్టాండ్ లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగురవేశారు .ఈ కార్యక్రమంలో వైసిపి మండల నాయకులు కార్యకర్తలు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మార్చి 12న వైసీపీ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని వేడుకల నిర్వహించుకోవడం జరుగుతుందని తెలిపారు.పార్టీ విజయవంతంగా 15 వసంతాలు పూర్తి చేసుకుని 16వ సంవత్సరంలోకి అడుగుపెడుతోందని వారు తెలిపారు. విశ్వసనీయతకు మారుపేరు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అని,పార్టీ విలువలు మరియు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడాన్ని మన జెండా.. ప్రజల అజెండా ప్రజల ఆకాంక్షలే పార్టీ ధ్యేయమని తెలిపారు.ఈ సందర్భంగా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ 16వ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.15 ఏళ్ల సుదీర్ఘ ప్రయాణంలో పార్టీ వెంట నడిచిన ప్రతి కార్యకర్తకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కోగిలతోట శేషప్ప, ఎంపీపీ తనయుడు ఈసా, జిల్లా ఉపాధ్యక్షులు ఎస్కే గిరి,కెంచప్ప,సింధువాలం హనుమప్ప,మల్లయ్య, మల్లికార్జున, లింగంపల్లి క్రిష్టప్ప, మహమ్మద్, రహమతుల్లా, మల్లయ్య, పులి మర్రి స్వామి, ముజామిల్, వెంకటేష్, తవాఫ్, మార్లమడికి చంద్ర, రఫీక్, దిడ్డి ఆంజనేయులు, రహంతుల్లా తదితరులు పాల్గొన్నారు.

నందవరం మండలంలో కోటి 50 లక్షల రూపాయలతో సిసి రోడ్లు, డ్రైనేజీలు

మండల అభివృద్ధి కూటమీ ప్రభుత్వ తోనే సాధ్యం– మండల కన్వీనర్ కాశీం వలి

నందవరం మార్చ్ 12 (ప్రజాజ్యోతి):మాచాపురం గ్రామంలో ఎమ్మెల్యే డాక్టర్ బి వి జయ నాగేశ్వర్ రెడ్డి సహకారంతో దాదాపు 14 లక్షల రూపాయలతో ఎస్సీ కాలనీ లో సిసి రోడ్డు డ్రైనేజీ నిర్మాణం చేపట్టారని మండల కన్వీనర్ ఖాసిం వలి అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంక్షేమంతో పాటు అభివృద్ధిని రెండు కళ్ళతో తీసుకొని రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు సహకారంతోఎమ్మెల్యే బి వి జయ నాగేశ్వరరెడ్డి సహకారంతో నందవరం మండలంలో ఒక కోటి 50 లక్షల రూపాయలతో సిసి రోడ్లు మరియు డ్రైనేజీలు ఏర్పాటు చేయడం జరిగినది. దీనిలో భాగంగా మాచాపురం గ్రామంలో పంచాయతీ రాజ్ ఏ ఈ నరసింహులు, కాంట్రాక్టర్ సీతారాముడు, సామేలు, బడిషావలి, చిన్నరాజు వలి జగ్జీవన్, దేవ సాయం,ఏసు తదితరులు పాల్గొన్నారు.

కూటూరు పశువైద్యశాల దుస్థితి

ఫ్రిజ్ ఉంది కానీ.. కరెంటు లేదు!

ఆసుపత్రిలో అస్తవ్యస్తంగా అందుతున్న సేవలపై సర్వత్రా విమర్శలు

సొంత ఇళ్ల నుండే వ్యాక్సిన్లు తెస్తున్న వైనం..

పట్టించుకోని అధికారులు

ఆగ్రహం వ్యక్తం చేస్తున్న గ్రామస్థులు

కూనవరం, మార్చి 12 (ప్రజాజ్యోతి): ప్రభుత్వాలు పశువుల ఆరోగ్యం, పశుసంవర్ధక అభివృద్ధి కోసం కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్నామని చెప్పుకుంటున్నప్పటికీ, క్షేత్ర స్థాయిలో మాత్రం పరిస్థితులు అందుకు భిన్నంగా ఉన్నాయని తెలుస్తోంది. కూనవరం మండల పరిధిలోని కూటూరు పశువైద్యశాల దుస్థితి దీనికి నిదర్శనంగా నిలుస్తోంది. నాలుగు పంచాయతీల పరిధిలోని మూగజీవాలకు సేవలందించాల్సిన ఈ ఆసుపత్రి సమస్యల మధ్య సతమతం అవుతోంది.

కరెంటు లేక ఫ్రిజ్ నిరుపయోగం: ఈ పశువైద్యశాలకు సుమారు మూడు సంవత్సరాల క్రితం వ్యాక్సిన్ల భద్రపరిచేందుకు ఫ్రిజ్‌ను మంజూరు చేశారు. అయితే ఆసుపత్రికి విద్యుత్ సౌకర్యం లేకపోవడంతో ఆ ఫ్రిజ్ ఇప్పటివరకు ఉపయోగంలోకి రాలేదు. దీంతో విలువైన వ్యాక్సిన్లను భద్రపరచడం కష్టంగా మారింది. గ్రామస్తులు పలుమార్లు విద్యుత్ కనెక్షన్ గురించి ప్రశ్నించగా, త్వరలోనే ఏర్పాటు చేస్తామని అధికారులు చెప్పి కాలం గడిపినట్లు స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

సొంత ఇళ్ల నుంచే వ్యాక్సిన్లు: ఫ్రిజ్ పనిచేయకపోవడంతో కింది స్థాయి సిబ్బంది అయిన ఏహెచ్ఏలు కూనవరం నుంచి లేదా తమ సొంత ఇళ్లలోని ఫ్రిజ్‌లలో నిల్వ చేసిన వ్యాక్సిన్లను తీసుకువచ్చి పశువులకు వేయాల్సిన పరిస్థితి నెలకొంది. ఈ పరిస్థితి పశువైద్య సేవల నిర్వహణలో ఉన్న వైఫల్యాలను బయటపెడుతోందని గ్రామస్తులు అంటున్నారు.

వైద్యుల కొరత: విద్యుత్ సమస్యతో పాటు సిబ్బంది కొరత కూడా తీవ్రంగా ఉంది. ఈ వైద్యశాలలో డాక్టర్ పోస్టు ఉందో లేదో కూడా స్పష్టత లేకుండా అయోమయం నెలకొంది. నాలుగేళ్ల క్రితం వరకు డాక్టర్లు క్రమం తప్పకుండా వచ్చేవారని, కానీ గత నాలుగేళ్లుగా వైద్యుల సేవలు అందుబాటులో లేవని స్థానికులు వాపోతున్నారు.

చర్యలు తీసుకోవాలి: కూటూరు పశువైద్యశాలకు వెంటనే విద్యుత్ సౌకర్యం కల్పించడంతో పాటు పూర్తిస్థాయి సిబ్బందిని నియమించాలని గ్రామస్తులు ప్రభుత్వాన్ని, ఉన్నతాధికారులను కోరుతున్నారు. సమస్యలను పట్టించుకోకపోతే ఆందోళనలు చేపట్టాల్సి వస్తుందని వారు హెచ్చరిస్తున్నారు.

ప్రమాదంలో గాయపడిన జనసైనికుడు

పరామర్శించిన జనసేన నాయకులు గురప్ప, ఓబులేసు

బనగనపల్లె(కోవెలకుంట్ల)ప్రజా జ్యోతి మార్చి =12 : కోవెలకుంట్ల మండలం గుల్లదుర్తి గ్రామానికి చెందిన జనసైనికుడు పేరూరి గురప్ప ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. సమాచారం తెలుసుకున్న జనసేన నాయకులు దోడియం గుర్రప్ప బోధనం ఓబులేసు ఆసుపత్రికి వెళ్లి గాయపడిన జనసైనికుడి పరామర్శించారు. వైద్యులను ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని మెరుగైన చికిత్స అందించాలని కోరారు.

వంక పారితే రాకపోకలు కష్టం

బనగానపల్లె (కొలిమిగుండ్ల)ప్రజా జ్యోతి మార్చి12 : కొలిమిగుండ్ల మండలంలోని అబ్దుల్లాపురం–కోరుమానుపల్లె గ్రామాల మధ్య కల్వర్టు లేక ఆయా గ్రామాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. గతంలో చిన్న కల్వర్టు నిర్మించడంతో వర్షాకాలంలో వంకలో నీరు పెద్ద ఎత్తున ప్రవహిస్తే రాకపోకలకు నిరంతరం అంతరాయం ఏర్పడేది. మరోవైపు గ్రామంలోని మురికి నీరు వంకకు చేరి రహదారిపై ప్రవహిస్తోంది. వచ్చే వర్షాకాలంలో ఇబ్బంది తలెత్తకుండా ఎండాకాలంలోనే కల్వర్టు నిర్మించాలని ప్రజలు కోరుతున్నారు.

అన్నదాతల సంక్షేమమే కూటమి ధ్యేయం

– మండల కన్వీనర్ కాశీంవలి

నందవరం మార్చ్ 12 (ప్రజా జ్యోతి): అన్నదాతల సంక్షేమమే కూటమి ప్రభుత్వం ధ్యేయంగా పని చేస్తుందని టిడిపి మండల కన్వీనర్ ఖాసీం వలి అన్నారు. గురువారం మండల తెదేపా కార్యాలయంలో వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అన్నదాత సుఖీభవ కింద నాలుగు వేలు,కేంద్ర ప్రభుత్వం పీఎం కిసాన్ కింద రెండు వేల రూపాయలు శుక్రవారం రైతుల బ్యాంకు ఖాతాలో జమ చేయనున్నారు. నందవరం మండలం లోని 12,939మంది రైతులకు అన్నదాత ద్వారా 5కోట్ల 18లక్షలు, పీఎం కిసాన్ ద్వారా 2కోట్ల 14లక్షల రూపాయలు ప్రభుత్వం విడుదల చేస్తుందన్నారు.రైతులు, ప్రజలు కూడా మంచి చేసి ప్రభుత్వానికి అండగా నిలవాలని కోరారు. సీఎం చంద్రబాబు,డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్,మంత్రి లోకేష్, ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి లకు నందవరం మండల రైతుల తరుపున కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు శంకరమ్మ, నరసింహులు,పేటా సామ్యేల్,గొవిందు,గణేష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

పరీక్షా కేంద్రాలకు చీఫ్ అధికారుల నియామకం

బనగానపల్లె (కొలిమిగుండ్ల)ప్రజా జ్యోతి మార్చి 12 : కొలిమిగుండ్ల మండలంలోని 4పరీక్ష కేంద్రాలకు జిల్లా విద్యాశాఖ అధికారులను నియమించింది.కొలిమిగుండ్ల జడ్పీ పాఠశాలకు జయసుధ, సుబ్బలక్ష్మమ్మ, మోడల్ స్కూల్కు వెంకటేశ్వర రెడ్డి, నారాయణరెడ్డి బాధ్యతలు చేపట్టనున్నారు.అంకిరెడ్డిపల్లికి రామకోటిరెడ్డి, లీలా మాధురి,తిమ్మానాయినిపేటకు పాండురంగారెడ్డి, శంకర్ చీఫ్, డీవోగా వ్యవహరిస్తారని వీజూ అబ్దుల్ కలాం తెలిపారు. అధికారులు సజావుగా పరీక్షలు నిర్వహించాలని సూచించారు.

పదవ తరగతి పబ్లిక్ పకడ్బందీగా నిర్వహించాలి.

ఆళ్లగడ్డ ప్రజా జ్యోతి మార్చి 12 (జి. మదుసుధన్ రెడ్డి రిపోర్టర్) : రాష్ట్రవ్యాప్తంగా జరగనున్న పదో తరగతి (ఎస్ఎస్ఎల్సీ) వార్షిక పరీక్షలకు సంబంధించి విద్యాశాఖ అన్ని ఏర్పాట్లు ఇప్పటికే పూర్తి చేసింది. ఈ ఏడాది లక్షలాది మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నారు. పరీక్షలు అత్యంత పారదర్శకంగా, పకడ్బందీగా నిర్వహించేందుకు నిఘా బృందాలను ఏర్పాటు చేశారు.?విద్యార్థులు ఎటువంటి ఒత్తిడికి లోనుకాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని ఆంధ్ర విద్యార్థి సంఘం తరఫున కోరుతున్నాం. హాల్ టికెట్లలో పరీక్షా కేంద్రం వివరాలు, నిబంధనలు పొందుపరచడమైనది. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుంది. మొబైల్ ఫోన్లు లేదా ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులను కేంద్రంలోనికి అనుమతించబడవు."పరీక్ష రాసే విద్యార్థులకు ఉచిత బస్సు సౌకర్యం ఏర్పాటు చేయడం జరిగింది.

విద్యార్థులకు సూచనలు: సమయపాలన: ఉదయం 9:00 గంటలకే పరీక్షా కేంద్రానికి చేరుకోవడం ఉత్తమం.కచ్చితంగాహాల్ టికెట్, పెన్నులు, పెన్సిల్, ఎరేజర్ వెంట ఉంచుకోవాలి. పరీక్ష కేంద్రానికి ఒక గంట ముందు చేరుకోవాలి.

దొర్నిపాడు. 6 వ తరగతి మరియు ఇంటర్ ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం.

దొర్నిపాడు ప్రజాజ్యోతి మార్చి.12 (టి. అఖిల్ రిపోర్టర్) : దొర్నిపాడు మండలంలో అమ్మిరెడ్డి నగరం కస్తూరిభాగాంధీ బాలికల విద్యాలయంలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు స్పెషల్ ఆఫీసర్ జయమణి తెలిపారు. 6 వ తరగతిలో 40 సీట్లు. ఇంటర్ మొదటి ఏడాదిలో 40 సీట్లు. ఇంటర్ రెండవ ఏడాదిలో 20 సీట్లు ఖాళీలు ఉన్నట్లు ఆమె పేర్కొన్నారు. ఈ నెల 12 వ తేదీ నుంచి ఏప్రిల్ 1 వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చని అర్హత కలిగిన విద్యార్థినులు సద్వినియోగం చేసుకోవచ్చని ఆమె పేర్కొన్నారు

మహిళా శానిటేషన్ కార్మికులకు ఘన సత్కారం

నారి లెడ్ స్వచ్ఛత ప్రచారంలో భాగంగా కార్యక్రమం

బాపట్ల మార్చి 12 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) : పట్టణ పరిశుభ్రతలో కీలక పాత్ర పోషిస్తున్న మహిళా శానిటేషన్ కార్మికులకు బాపట్ల మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక సత్కార కార్యక్రమం నిర్వహించారు. మార్చి 8 నుండి 14 వరకు జరుగుతున్న (నారి లెడ్ స్వచ్ఛత) ప్రచారంలో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో బాపట్ల మున్సిపల్ కమిషనర్ జి. రఘునాథరెడ్డి పాల్గొన్నారు ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో మహిళా శానిటేషన్ కార్మికులు చేస్తున్న సేవలు ఎంతో ప్రశంసనీయమని పేర్కొన్నారు. ప్రజలకు పరిశుభ్రతపై అవగాహన కల్పించడం, ప్రతిరోజూ వీధులు మరియు కాలనీలను శుభ్రంగా ఉంచడంలో వారు చూపుతున్న అంకితభావం సమాజానికి ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు.మహిళా శానిటేషన్ సిబ్బందిని స్వచ్ఛత చాంపియన్స్ గా అభివర్ణిస్తూ, వారి కృషి వల్లే పట్టణంలో పరిశుభ్రత పరిరక్షణ సాధ్యమవుతోందని కమిషనర్ తెలిపారు. మహిళల భాగస్వామ్యంతో స్వచ్ఛ భారత్ మిషన్ లక్ష్యాలను మరింత సమర్థవంతంగా అమలు చేయవచ్చని ఆయన తెలియజేశారు.ఈ సందర్భంగా మహిళా పారిశుధ్య కార్మికులకు శాలువాలు కప్పి సత్కరించడంతో పాటు వారి సేవలను కొనియాడారు. కార్యక్రమంలో మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్లు సిహెచ్ కరుణ, సయ్యద్ నజీర్ అధికారులు, కూటమి నాయకులు సిబ్బంది మరియు ఇతరులు పాల్గొన్నారు.

కూనవరంలో ఘనంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ 16వ ఆవిర్భావ దినోత్సవం

పార్టీ జెండా ఆవిష్కరణ -- మహానేత వైఎస్సార్‌కు నివాళులు

కూనవరం, మార్చి 12 (ప్రజాజ్యోతి): వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ 15 వసంతాలు పూర్తి చేసుకుని 16వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా గురువారం పోలవరం జిల్లా చింతూరు డివిజన్ కూనవరం మండలంలో పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఎమ్మెల్సీ అనంతబాబు, మాజీ ఎమ్మెల్యే మరియు రంపచోడవరం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ నాగులపల్లి ధనలక్ష్మి మార్గదర్శకత్వంలో ఈ కార్యక్రమం జరిగింది. కూనవరం మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆలూరి కోటేశ్వరరావు ఆధ్వర్యంలో పార్టీ జెండాను ఆవిష్కరించి, మహానేత వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, మహానేత వైయస్ రాజశేఖర్ రెడ్డి మరణం అనంతరం ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు వైయస్ జగన్మోహన్ రెడ్డి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని స్థాపించి ఎన్నో కష్టాలు, ఇబ్బందులు ఎదుర్కొంటూ ప్రజల పక్షాన నిలబడ్డారని తెలిపారు. అధికారంలో ఉన్నప్పటికీ అహంకారం లేకుండా, ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ వెనుకడుగు వేయకుండా ప్రజల కోసం నిరంతరం పనిచేస్తున్న నాయకుడు జగన్మోహన్ రెడ్డి అని కొనియాడారు. జగనన్న నాయకత్వంలో ఐదేళ్ల పాలనలో అమలు చేసిన సంక్షేమ పథకాలు, పరిపాలనా సంస్కరణలు దేశవ్యాప్తంగా చర్చనీయాంశమయ్యాయని పేర్కొన్నారు. మతాలు, పార్టీలకు అతీతంగా ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు ప్రజల హృదయాల్లో నిలిచిపోతాయని అన్నారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న కూటమి నాయకులు మోసం చేసి అధికారంలోకి వచ్చారని, వచ్చే ఎన్నికల్లో ప్రజలు వారికి తగిన బుద్ధి చెబుతారని విమర్శించారు. 2029లో తిరిగి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జెండా రెపరెపలాడేలా ప్రతి కార్యకర్త ఐక్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పాయం రంగమ్మ, జడ్పీటీసీ గుజ్జ విజయబాబు, బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఆవుల మర్యాదాసు, ఎస్టీ సెల్ రాష్ట్ర సభ్యులు గుజ్జ బాబు, మాజీ డైరెక్టర్లు బి.కొండ గంగాధర్, అరవ వెంకట రామారావు, సర్పంచులు సున్నం అభిరామ్, కారం పార్వతి తదితర నాయకులు, కార్యకర్తలు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

యుద్ధ రాజకీయాల భారం భారత ప్రజలపై మోపడం అన్యాయం

సామ్రాజ్యవాద యుద్ధాలకు వ్యతిరేకంగా ప్రజలు ఐక్యంగా పోరాడాలి

గ్యాస్ ధరలను తగ్గించాలి

గుంతకల్లు ప్రతినిధి మార్చి 12 (ప్రజా జ్యోతి): అనంతపురం నగరంలో గురువారం ప్రజా సంఘాల ఆధ్వర్యంలో టవర్ క్లాక్ దగ్గర కేంద్ర ప్రభుత్వం గ్యాస్ ధరలను పెంచడం , ప్రజలకు గ్యాస్ ను సరఫరా చేయడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తి వైఫల్యం చెందడాన్ని వ్యతిరేకిస్తూ నిరసన కార్యక్ర మం చేపట్టడం జరిగినది. ఈ కార్యక్రమానికి అధ్యక్షులుగా ఐ ఎఫ్ టి యు నగర అధ్యక్షులు దావీదు వహించినారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి వేమన ఐఎఫ్టియు జిల్లా ప్రధాన బి.సురేష్ మాట్లాడు తూ అమెరికా -- ఇజ్రాయెల్ మరియు ఇరాన్ మధ్య పెరుగుతున్న యుద్ధ ఉద్రిక్తతల ప్రభావం ఇప్పటికే భారత ప్రజల జీవనంపై తీవ్రంగా పడుతోంది. అంతర్జాతీయ స్థాయిలో జరుగుతున్న ఈ యుద్ధ రాజకీయాల భారం చివరికి భారత దేశంలోని సామాన్య ప్రజలపై పడటం అత్యంత అన్యాయం. యుద్ధ పరిస్థితుల కారణంగా అంతర్జాతీయ మార్కెట్లలో ఇంధన ధరలు పెరుగుతూ ఉండటంతో దేశంలో గ్యాస్ సిలిండర్, పెట్రోల్, డీజిల్ ధరలు రాకెట్ వేగంతో పెరుగుతున్నాయి. అక్కడ యుద్ధం జరుగుతుంటే, దాని ఆర్థిక భారాన్ని మాత్రం భారత ప్రజలపై మోపడం కేంద్ర ప్రభుత్వ వైఫల్యాన్ని స్పష్టంగా చూపిస్తోంది. ప్రస్తుతం గ్యాస్ సిలిండర్ల సరఫరాలో ఏర్పడుతున్న అంతరాయాల కారణం గా చిన్న హోటళ్ల నుంచి టీ దుకాణాల వరకు అనేక చిన్న వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గ్యాస్ కొరతతో అనేక హోటళ్లు తాత్కాలికంగా మూతపడే పరిస్థితి ఏర్పడుతోంది. దీనివల్ల వేలాది మంది చిన్న వ్యాపారులు, కార్మికులు ఉపాధి కోల్పోయే ప్రమాదం ఏర్పడింది. అదే సమయంలో పెట్రోల్, డీజిల్ ధరల పెరుగుదల వల్ల రవాణా ఖర్చులు పెరిగి నిత్యావసర వస్తువుల ధరలు అమాంతం పెరుగుతున్నాయి. ఫలితంగా ఇప్పటికే ద్రవ్యోల్బణంతో నలిగిపోతున్న సామాన్య ప్రజల జీవనం మరింత కష్టాల్లో పడుతోంది. ఈ పరిస్థితిని అదుపు చేయ డంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైనది. సామ్రాజ్యవాద శక్తుల ఆధిపత్య పోరాటాల వల్ల జరుగుతున్న యుద్ధాలు ప్రపంచ ప్రజలకు మేలు చేయ వు. ఈ యుద్ధాలు చివరికి సాధారణ ప్రజల జీవితాలను నాశనం చేస్తున్నాయి. అందువ ల్ల ప్రపంచ శాంతిని కాపాడటా నికి మరియు యుద్ధ రాజకీ యాలకు వ్యతిరేకంగా ప్రపంచ ప్రజలు ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉంది.భారత ప్రభుత్వాన్ని వెంటనే ఇంధన ధరల ను నియంత్రించే చర్యలు తీసుకోవాలని, గ్యాస్ సిలిండర్ల సరఫరాను సాధారణ స్థితికి తీసుకురావాలని, సామాన్య ప్రజలపై పడుతున్న ఆర్థిక భారాన్ని తగ్గించే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తు న్నాము. లేకపోతే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేపడ తామని కేంద్ర ప్రభుత్వా న్ని హెచ్చరిస్తున్నాము. ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టి యు కమిటీ సభ్యులు సాంబ, ఈశ్వ రయ్య, లక్ష్మీనారాయణ, నరసప్ప, దాదుబీ, లక్ష్మీదేవి, పి డి ఎస్ యు జిల్లా కమిటీ సభ్యులు వినోద్, లిమిటేషన్ పార్టీ నాయకులు బీమా బాలు తదితరులు పాల్గొన్నారు.

బొడ్డేపల్లి రాజగోపాలరావు జీవితం భావితరాలకు ఆదర్శప్రాయం

- వంశధార ప్రాజెక్టు నిర్మాణానికి ఆద్యుడు రాజగోపాలరావు
- ఉత్తరాంధ్ర జిల్లాల అభివృద్ధికి ఆయన చేసిన కృషి ఎనలేనిది
- వైసిపి రాష్ట్ర కార్యదర్శి (పార్లమెంట్), రాష్ట్ర కళింగ కార్పొరేషన్ మాజీ చైర్మెన్ దుంపల రామారావు

శ్రీకాకుళం , ప్రజాజ్యోతి న్యూస్ :శ్రీకాకుళం జిల్లా రాజకీయ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిన మహానేత , మాజీ పార్లమెంట్ సభ్యులు స్వర్గీయ బొడ్డేపల్లి రాజగోపాలరావు 103 వ జయంతి వేడుకలను శ్రీకాకుళం నగరంలో నవభారత్ జంక్షన్ వద్ద వైసిపి రాష్ట్ర కార్యదర్శి (పార్లమెంట్) ,రాష్ట్ర కళింగ కార్పొరేషన్ మాజీ చైర్మన్, రాష్ట్ర కళింగ సామాజిక వర్గ అధ్యక్షులు దుంపల రామారావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. .ఈ సందర్భంగా బొడ్డేపల్లి రాజగోపాల్ రావు విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం దుంపల రామారావు మాట్లాడుతూ ఆరు సార్లు పార్లమెంట్ సభ్యునిగా గెలిచి ప్రజల విశ్వాసాన్ని సంపాదించిన అరుదైన నాయకుడని , ఈ సందర్భంగా జిల్లా అభివృద్ధికి ఆయన చేసిన సేవలను వివరించారు. రాజకీయాల్లో విలువలకు ప్రాధాన్యతనిస్తూ నాయకత్వాన్ని పెంపొందిస్తూ అందరూ ఎదిగేలా రాజగోపాల్ రావు చేయూతున్న దించారన్నారు.ఆయన అందరివాడని, రాజగోపాల్ రావు అనగానే అందరూ హృదయాల్లో ఒక మంచి గుర్తింపు ఉంటుందని ,ఆయనలో ఉన్న లక్షణాలు మనందరికీ ఒక ఆదర్శం కావాలని ఆకాక్షించారు. జిల్లా అభివృద్ధిలో బొడ్డేపల్లి రాజగోపాల్ రావు ది చెరగని ముద్ర అని తెలిపారు. జిల్లా వ్యవసాయకంగా, పారిశ్రామికంగా అభివృద్ధి చెందేందుకు ఎంతో కృషిచేసారని, వంశధార ప్రాజెక్టుకు అప్పటి ముఖ్యమంత్రి సంజీవయ్య చేత శంకుస్థాపన చేయించారన్నారు. ఆమదాలవలసలో సుగర్ ఫాక్టరీ, పారిశ్రామికవాడ, శ్రీకాకుళంలో పారిశ్రామికవాడ, పారిశ్రామిక శిక్షణా సంస్థల స్థాపనలో ఆయనకృషి మరువరానిదని కొనియాడారు. రాష్ట్రంలో వెనుకబడిన జిల్లాగా శ్రీకాకుళాన్ని కేంద్ర ప్రభుత్వం గుర్తించడంలో కృషి చేశారని, దీనివలన పరిశ్రమల స్థాపనకు, ఎన్నో రాయితీలు పొందటానికి ఈ జిల్లాకు అవకాశం కలిగిందని తెలిపారు. పంచాయతీ స్థాయి నుంచి పార్లమెంట్ వరకు ఎదిగి తన రాజకీయ జీవితాన్ని ప్రజలకే అంకితం చేశారన్నారు. రానున్న భావితరాలకు బొడ్డేపల్లి రాజగోపాల రావు చేసిన సేవలు తెలియజేసే భాధ్యత మనందరి పైన ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సనపల నారాయణ రావు ,వైఎస్సార్సీపీ జిల్లా పెన్షనర్ల విభాగ అధ్యక్షులు పప్పల రాధాకృష్ణ ,పప్పల రామచంద్ర రావు ,పప్పల రమేష్ కుమార్, పేడాడ మురళీ , కుశేలపురం మాజీ సర్పంచ్ పైడి త్రిమూర్తులు , శ్రీనివాస్ ,ఎర్రంనాయుడు , సి. హెచ్ వెంకట్రావు , సీపాన రామారావు , పప్పల రమేష్ , గుంట జ్యోతి , ధనుంజయ రావు , దుంపల గోవింద రావు , పప్పల రాధాకృష్ణ , కొత్తకోట సూర్యారావు ,గురుగుబెల్లి రాజు ,సూర రామారావు , సూర శ్రీనివాస రావు , పొన్నాడ సత్యం ,ఈశ్వర రావు ,గోవింద రావు తదితరులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఆవిర్భవించిన పార్టీ వైసిపి

- పదిహేనుళ్లుగా ప్రజలగుండేలో చిరస్థాయిగా నిలిచిన పార్టీ
- బడుగు ,బలహీన వర్గాలే అభ్యున్నతే లక్ష్యంగా పార్టీ కార్యక్రమాలు
- ప్రజల మద్దతుతోనే రాష్ట్ర రాజకీయాల్లో వైసీపీ పార్టీ ఒక శక్తిగా మారింది
- ప్రజా సంక్షేమమే పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి లక్ష్యం
- రాష్ట్రంలో కొనసాగుతున్న కూటమి రాక్షస పాలనకు త్వరలోనే ముగింపు పలుకుదాం
- వైఎస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి (పార్లమెంట్) దుంపల రామారావు

శ్రీకాకుళం , ప్రజాజ్యోతి న్యూస్: దివంగత మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆశయాల సాధన కోసం , ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా, రాష్ట్ర అభివృద్ధే లక్ష్యంగా ఏర్పడిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ 15 వసంతాలు పూర్తి చేసుకన్న సందర్భంగా శ్రీకాకుళం నగరంలో నవభారత్ జంక్షన్ వద్ద పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి (పార్లమెంట్) , రాష్ట్ర కళింగ కార్పొరేషన్ మాజీ చైర్మన్, రాష్ట్ర కళింగ సామాజిక వర్గ అధ్యక్షులు దుంపల రామారావు ముఖ్య అతిథిగా పాల్గొని వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 16 సంవత్సరాల ప్రయాణంలో వైసిపి పార్టీ అనేక పోరాటాలు ,విజయాలను సాధించిందన్నారు. పార్టీ అధినేత ,మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వంతో పోరాటాల మధ్య పుట్టిన ఈ పార్టీ ప్రజల ఆశీర్వాదంతోనే ఎదిగిందన్నారు. పేద ప్రజలు , రైతులు , బడుగు ,బలహీన వర్గాల అభ్యున్నతి లక్ష్యంగా వైసీపీ పార్టీ పనిచేస్తుందన్నారు. మహానేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి చూపిన సంక్షేమ పాలనను కొనసాగిస్తూ తండ్రికి తగ్గ తనయుడిగా అధికారంలో ఉన్నా ప్రతిపక్షంలో ఉన్నా ప్రజా శ్రేయస్సే ముఖ్యమని జగన్మోహన్ రెడ్డి కృషి చేస్తున్నారన్నారు. గత 16 సంవత్సరాల పార్టీ ప్రయాణం ఎన్నో సవాళ్లతో కూడుకున్నదని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఆరంభం నుండి రాజకీయ ఒత్తిడులు , రాజకీయ అవరోధాలు , కక్ష సాధింపులని ఎదుర్కొని వైసిపి పార్టీ ప్రజా మద్దతుతో బలపడిందన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్ని కుట్రలు పన్నిన ప్రజల మనసుల్లో వైసిపి పార్టీ పట్ల విశ్వాసాన్ని తొలగించలేరని హితువు పలికారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను అమలు చేయలేక కూటమి ప్రభుత్వం డైవర్షన్ పాలిటిక్స్ చేస్తుందన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలను ప్రశ్నించిన వైకాపా నేతలపై దౌర్జన్యాలకు పాల్పడుతూ తప్పుడు కేసులు బనాయించడం అన్యాయం అన్నారు. కూటమి అరాచక పాలనను ప్రజలు గమనిస్తున్నారని , త్వరలోనే ప్రజలే బుద్ధి చెప్పే రోజులు దగ్గరపడ్డాయన్నారు. ఎన్నికలు ఎప్పుడూ జరిగిన వైకాపా ఘన విజయం సాధించేందుకు ప్రతీ కార్యకర్త ,నాయకుడు సిద్ధంగా ఉండాలని ,గ్రామ స్తాయి నుండి పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో కొనసాగుతున్న ఆరచన పాలనకు చరమగీతం పాడేందుకు ప్రతీ ఒక్కరూ సిద్ధంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సనపల నారాయణ రావు ,వైఎస్సార్సీపీ జిల్లా పెన్షనర్ల విభాగ అధ్యక్షులు పప్పల రాధాకృష్ణ ,పప్పల రామచంద్ర రావు ,పెదాడ మురళీ కుశేలపురం మాజీ సర్పంచ్ పైడి త్రిమూర్తులు , శ్రీనివాస్ ,ఎర్రంనాయుడు , సి. హెచ్ వెంకట్రావు , సీపాన రామారావు , , గుంట జ్యోతి , ధనుంజయ రావు , దుంపల గోవింద రావు , పప్పల రాధాకృష్ణ , కొత్తకోట సూర్యారావు ,గురుగుబెల్లి రాజు ,సూర రామారావు , సూర శ్రీనివాస రావు , పొన్నాడ సత్యం ,ఈశ్వర రావు ,గోవింద రావు ,వైఎస్సార్సీపీ నాయకులు , కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

గ్యాస్ బుకింగ్ పేరుతో సైబర్ మోసాలు..

బాపట్ల జిల్లా ప్రజలకు ఎస్పీ హెచ్చరిక

బాపట్ల మార్చి 12 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) : ఆన్‌లైన్‌లో గ్యాస్ సిలిండర్ బుకింగ్ కోసం వెతికే అమాయకులను లక్ష్యంగా చేసుకుని జరుగుతున్న కొత్త తరహా సైబర్ మోసాల పట్ల బాపట్ల జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ సూచిం చా రు. గ్యాస్ కొరత ఉందని తప్పుడు ప్రచారం చేస్తూ, తక్షణమే సిలిండర్ డెలివరీ చేస్తామని చెప్పి నకిలీ ప్రకటనలు, ఫేక్ వెబ్‌సైట్ లింకులు పంపిస్తూ సైబర్ నేరగాళ్లు ప్రజలను మోసం చేస్తున్నారని ఎస్పీ తెలిపారు. ముఖ్యంగా వాట్సాప్, ఎస్ఎంఎస్‌ల ద్వారా వచ్చే అనుమానాస్పద లింకులను క్లిక్ చేయకూడదని హెచ్చరించారు.గ్యాస్ బుకింగ్ కోసం కేవలం అధికారిక వెబ్‌సైట్లు లేదా అధీకృత గ్యాస్ ఏజెన్సీలను మాత్రమే సంప్రదించాలని సూచించారు. గుర్తు తెలియని వ్యక్తులతో బ్యాంక్ వివరాలు, ఓటీపీ, యూపీఐ పిన్ వంటి గోప్య సమాచారం పంచుకోవద్దని తెలిపారు.జిల్లాలో వంట గ్యాస్ కొరత ఉందని తప్పుడు ప్రచారం చేసి కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు. సైబర్ మోసాలకు గురైతే వెంటనే 1930 హెల్ప్‌లైన్‌కు కాల్ చేయాలని లేదా సైబర్‌క్రైమ్ .గవర్నమెంట్ .ఇన్ వెబ్‌సైట్‌లో ఫిర్యాదు చేయాలని ప్రజలకు సూచించారు.

మినరల్ వాటర్ ప్లాంట్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే జే సీ అస్మిత్ రెడ్డి

(పెద్దవడుగూరు, ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి, మార్చి 12) : గ్రామాభివృద్ధిలో ప్రతి ఒక్కరి సహాయ సహకారాలు ఎంతో అవసరమని తాడిపత్రి నియోజకవర్గ ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి అన్నారు. జేసీ బ్రదర్స్ కూల్ అండ్ ప్యూరి ఫైడ్ డ్రింకింగ్ వాటర్ ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంట్ ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల మౌలిక అవసరాల్లో తాగునీరు అత్యంత ముఖ్యమని అన్నారు. మాజీ సర్పంచ్ నారాయణరెడ్డి సహకారంతో ఈ శుద్ధి కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రజారోగ్యం పరిరక్షణలో ఇలాంటి కార్యక్రమాలు కీలకమని స్పష్టం చేశారు. పేద, మధ్యతరగతి కుటుంబాలు తక్కువ ఖర్చుతో నాణ్యమైన తాగునీరు పొందేలా ఈ ప్లాంట్లు ఉపయోగపడతాయని చెప్పారు. ప్రజలు ఈ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని పరిశుభ్రతను పాటించాలని పిలుపునిచ్చారు.ప్రజల అవసరాలను గుర్తించి, ప్రభుత్వంతో పాటు స్వచ్ఛంద సంస్థల భాగస్వామ్యంతో అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయడం తమ ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి స్పష్టం చేశారు. నియోజకవర్గంలోని మరిన్ని ప్రాంతాల్లో కూడా ఇలాంటి మంచినీటి శుద్ధి కేంద్రాలను ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం మండల నాయకులు చిన్నవడుగూరు దివాకర్ రెడ్డి, మండల కన్వీనర్ నాగేశ్వర్ రెడ్డి, కొండూరు కేశవరెడ్డి, తిలక్ రెడ్డి, హరినాథ్ రెడ్డి, మిడతూర్ రమేష్ యాదవ్, మిడుతూరు ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.

దువ్వూరు లో ఘనంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ 16వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

దువ్వూరు,మార్చి12 (ప్రజా జ్యోతి) దువ్వూరు మండల కేంద్రంలో మూడు రోడ్ల కూడలి వద్ద గురువారం ఘనంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు నిర్వహించారు.ముందుగా వైఎస్ఆర్ విగ్రహానికి పూల మాల వేసి ఘనంగా నివాళు లర్పించారు.అనంతరం నాయకులు, కార్యకర్తలు, అభిమానుల సమక్షంలో కేక్ కట్ చేసి అందరికి పంచిపెట్టారు.ఈ కార్యక్రమంలో వైసీపీ మండల అధ్యక్షులు ఇరంగం రెడ్డి శంకర్ రెడ్డి,ఎంపీపీ కానాల జయచంద్ర రెడ్డి,గోపిరెడ్డి శ్రీనివాసుల రెడ్డి,మంచాల రాజ గోపాల్ రెడ్డి, తుమ్మల మస్తాన్ రెడ్డి, చిన్న,బొంతపల్లె సుబ్బారెడ్డి, వివి స్వామి, మూలపల్లె వాహబ్, సర్పంచ్ లు మాబు షరీఫ్,చెంద్రాయుడు, ఉప సర్పంచ్ కొట్టె మురళీ, కానాల ఓబుల్ రెడ్డి, జెర్రి హరికృష్ణ యాదవ్, మారెళ్ల రాజ శేఖర్ రెడ్డి మరియు అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గర్భాశయ ముఖ క్యాన్సర్ ముందస్తు నిర్మూలనే లక్ష్యం.... డాక్టర్ అమర్నాథరెడ్డి.

రుద్రవరం మార్చి 12 ప్రజా జ్యోతి న్యూస్ : గర్భాశయ ముఖ క్యాన్సర్ ముందస్తు నిర్మూలనే లక్ష్యంగా హెచ్ ,పి, వి టీకాను వేయడం జరుగుతుందని ఆలమూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి అమర్నాథరెడ్డి తెలిపారు. గురువారం మండలంలోని ఆలమూరు ఆరోగ్య కేంద్రం లో ఆయన మాట్లాడుతూ 14 సంవత్సరాల పైబడిన 230 మంది బాలికలను గుర్తించడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా గురువారం స్థానిక ఆరోగ్య కేంద్రంలో 10 బాలికలకు హెచ్ పి వి టీకాను వేయడం జరిగిందన్నారు. మిగిలిన వారికి మరుసటి రోజున వేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్, వైద్య సిబ్బంది ఆశలు పలువురు హెల్త్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

చీరాల సబ్‌డివిజన్‌లో పోలీసుల కార్డన్ అండ్ సెర్చ్

-- అనుమానిత వాహనాలు సీజ్

బాపట్ల మార్చి 12 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) : బాపట్ల జిల్లా చీరాల సబ్‌డివిజన్ పరిధిలో పోలీసులు విస్తృతంగా కార్డన్ అండ్ సెర్చ్ నిర్వహించి సరైన పత్రాలు లేని 34 అనుమానిత వాహనాలను సీజ్ చేశారు. జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ ఆదేశాల మేరకు, డీఎస్పీ ఎండి. మొయిన్ సూచనలతో బుధవారం సాయంత్రం చీరాల 1 టౌన్, 2 టౌన్, రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఒకేసారి ఈ తనిఖీలు చేపట్టారు.పోలీసులు నిర్వహించిన సోదాల్లో మొత్తం 28 ద్విచక్ర వాహనాలు, 6 ఆటోలు పత్రాలు లేకపోవడంతో స్వాధీనం చేసుకున్నారు. చీరాల వన్ టౌన్ పరిధిలో 15 వాహనాలు, 2 టౌన్ పరిధిలో 5 వాహనాలు, రూరల్ ప్రాంతంలో 14 వాహనాలు సీజ్ చేసినట్లు అధికారులు తెలిపారు.తనిఖీల అనంతరం స్థానిక ప్రజలకు, యువతకు మాదకద్రవ్యాల వల్ల కలిగే దుష్ప్రభావాలపై పోలీసులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, అనుమానాస్పద కార్యకలాపాలు గమనించిన వెంటనే పోలీసులకు లేదా 112 నంబర్‌కు సమాచారం ఇవ్వాలని అధికారులు సూచించారు.నేర నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణ కోసం జిల్లాలో ఇలాంటి తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని పోలీసులు తెలిపారు.

ఉన్నత శిఖరాల చేరటానికి మొదటి మెట్టు పదవ తరగతి



బనగానపల్లె (కోవెలకుంట్ల)ప్రజా జ్యోతి మార్చి =12 : ఆంధ్ర రాష్ట్రం లో పదవ తరగతి పరీక్షలు రాయనున్న విద్యార్థులకు శుభాశీస్సులు విద్యార్థులు మంచి ఆత్మవిశ్వాసం తొ పరీక్షలు రాసి ఉత్తమ ఫలితాలు సాధించాలని – టిడిపి రాష్ట్ర కార్యదర్శి శ్రీ గడ్డం రామకృష్ణారెడ్డి గారు ఈ విధ్య సంవత్సరంలో పదవ తరగతి పరీక్షలు రాస్తున్నాటువంటి విద్యార్థులు అందరికి హృదయపూర్వక శుభాశీస్సులు తెలియ జేస్తున్నట్లు టిడిపి రాష్ట్ర కార్యదర్శి శ్రీ గడ్డం రామ కృష్ణారెడ్డి తెలిపారు. విద్యా సంవత్సరం పొడవునా మంచి ప్రనాలిక తొ పాఠాలను అభ్యసించి తమ యొక్క ప్రతిభ పాటవాలను మెరుగు పరచుకొని పదవ తరగతి ఫైనల్ పరీక్షలు విజయ వంతం రాసి మంచి ఫలితాలు సాధించి తద్వారా భవిష్యత్తుకు మంచి పునాది వేసుకోవాలి అని ఆకాంక్షిస్తున్నట్లు పేర్కొన్నారు.విద్యార్థులు =జ బస్సులో ప్రయాణించి పరిక్ష కేంద్రాలకు చేరే విదముగా విధంగ ఉచిత బస్సు సౌకర్యాన్ని కల్పించిందని ఈ సౌకర్యాని విద్యార్థులు అందరూ వినియోగించుకొని సమయానికి పరీక్ష కేంద్రాలను చేరుకోవాలని కోరుతున్నట్లు తెలియజేశారు. మార్చి నెల 16వ తేదీ నుండి ఏప్రిల్ ఒకటవ తేది వరకు జరిగే పరీక్షల కోసం ఏపీఎస్ ఆర్టీసీ ఆధ్వర్యంలో నడిచే పల్లె వెలుగు అల్ట్రా పల్లె వెలుగు సిటీ ఆర్డినరరి బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని ప్రభుత్వం కల్పించిందని ఈ సౌకర్యాన్ని విద్యార్థులు వినియోగిచుకుని సురక్షితంగా గమ్యస్థానాలకు చేరి విద్యార్థులందరూ ఎటువంటి ఒత్తిడి లేకుండా చక్కగా పరీక్షలు రాసి మంచి మార్కులతో ఉత్తీర్ణులై సంతోషంతో ఉన్నత తరగతులు చేరాలని కోరుకుంటూ విద్యార్థులకు శుభాశీస్సులు తో పాటు శుభాకాంక్షలు ఆని టిడిపి రాష్ట్ర కార్యదర్శి శ్రీ గడ్డం రామకృష్ణారెడ్డి గారు తెలియ పరిచారు

ఆక్రమణకు గురైన భూములను తిరిగిగిరిజన రైతులకు అప్పగించిన అనంతగిరి మండల రెవెన్యూ శాఖ.

ప్రత్యేక చర్యలు చేపట్టినమండల రెవెన్యూ అధికారి.

గిరి రైతుల పక్షాన నిలబడిన తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు సుబ్బారావు.

ఎస్టీ సెల్ మండల శాఖ అధ్యక్షుడు శంకర్రావు.

తెలుగుదేశం పార్టీ నాయకుడు మాదల సింహాద్రి.

అనంతగిరి మండలం. మార్చి 12. ప్రజా జ్యోతి న్యూస్. రిపోర్టర్ శంకర్.: అల్లూరి సీతారా మ రాజు జిల్లా. అనంతగిరి మండలం. భీం పోలు పంచాయతీ పరిధి నేరే డు వలస గ్రామానికి చెందిన గిరిజన రైతు లుసాగు చేసుకుంటున్నా భూములను గిరిజన నేతరభూ వ్యాపారి కొంత భూమిని ఆక్రమించి స్వాధీనపరచుకున్నారని అనంతగిరి మండల రెవెన్యూ అధికారికి రైతులు ఫిర్యాదుకి.ప్రజా జ్యోతిలో వెలువడిన కథనానికి రెవెన్యూ అధికారి స్పందిస్తూ తక్షణం విచారణ చేపట్టి వాస్తవాలను పరిగణలోకి తీసుకొని తగిన చర్యలు తీసుకోవాలని వీ.ఆర్వో సర్వేలకు ఆదేశించడంతో గురువారం నాడు సర్వే బృందం నేరేడువలస గ్రామాన్ని సందర్శించి భూ సర్వే నిర్వహించారు ప్రస్తుతం రైతులు సాగులో ఉన్న భూములకు గిరిజన్ నేతర భూ వ్యాపారి కి ఎటువంటి సంబంధం లేదని గ్రామ పెద్దలు. అనంతగిరి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు సుబ్బారావు. పార్టీ సీనియర్ నాయకుడు మాదల సింహాద్రి.మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు శంకర్ రావుల సమక్షంలో రైతులకు భూమి అప్పగించడం జరిగింది. గిరి రైతులకు న్యాయం జరిగేల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సుబ్బారావు.మాదల సింహాద్రిలు కృషి చేశారు.

రేపు అనగా 13.03.2026 శుక్రవారం ప్రభుత్వ శాసనసభ విప్, ముమ్మిడివరం శాసనసభ్యులు శ్రీ దాట్ల సుబ్బరాజు (బుచ్చిబాబు) గారి కార్యక్రమ వివరాలు:

1?? మధ్యాహ్నం 1:00 గంటలకు
మురమళ్ళలోని శాసనసభ్యుల కార్యాలయం వద్ద సీఎంఆర్ఎఫ్ (జవీ=ఖీ) చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారు.
2?? మధ్యాహ్నం 3:00 గంటలకు
కాట్రేనికోన మండలం చెయ్యేరు గ్రామంలో
"అన్నదాత సుఖీభవ -- పీఎం కిసాన్" మూడవ విడత ఆర్థిక సహాయం పంపిణీ కార్యక్రమం నిర్వహించబడును. తదుపరి కాట్రేనికోన మండలానికి సంబంధించిన జవీ=ఖీ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారు
???? కావున ముమ్మిడివరం నియోజకవర్గ కూటమినేతలు, రైతు సోదరులు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు మరియు మీడియా ప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరై ఈ కార్యక్రమాలను విజయవంతం చేయవలసిందిగా కోరుచున్నాము.
ఇట్లుశాసనసభ్యులు వారి కార్యాలయంమురమళ్ళ.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత ఏపీ స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ జగదీశ్వరి

పర్యావరణాన్ని కాపాడుకోవడం అనేది కేవలం ప్రభుత్వాల పని మాత్రమే కాదు, ప్రతి పౌరుడి బాధ్యత అని ఆమె స్పష్టం చేశారు.

స్వచ్ఛమైన గాలిని, మెరుగైన పర్యావరణాన్ని మన తర్వాత వచ్చే తరాలకు అందించడం మన ప్రాథమిక కర్తవ్యమని గుర్తుచేశారు.

(?పోలవరం ప్రతినిధి ప్రజాజ్యోతి) : పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ శ్రీమతి కొవ్వాసు జగదీశ్వరి పిలుపునిచ్చారు. పోలవరం మండలం చేగొండపల్లి పంచాయతీ ఆవరణలో నిర్వహించిన మొక్కలు నాటే కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని, స్వయంగా మొక్కలు నాటారు.?ఈ సందర్భంగా జగదీశ్వరి మాట్లాడుతూ.. భావి తరాలకు స్వచ్ఛమైన గాలిని, పచ్చని వాతావరణాన్ని అందించాలంటే నేటి నుండే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని సూచించారు. గ్రామ పరిసరాలను పచ్చదనంతో నింపేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో అవసరమని, ప్రతి ఇంటిలోనూ మొక్కలు పెంచేలా ప్రజలు చొరవ తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో చేగొండపల్లి పంచాయతీ సర్పంచ్ సీతా మహాలక్ష్మి, ప్రముఖ నాయకులు ముచ్చిక శివకుమార్, సచివాలయ సిబ్బంది, కూటమి నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మొక్కలు నాటిన అనంతరం వాటి సంరక్షణ కోసం తగిన జాగ్రత్తలు తీసుకోవాలని నాయకులు కార్యకర్తలకు సూచించారు.

వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు గంగుల అభిమానులకు పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు:- గ్రామ నాయకులు

శిరివెళ్ళ మార్చి 12 ప్రజా జ్యోతి న్యూస్ : దివంగత మహానేత వైయస్ రాజశేఖరరెడ్డి యొ క్క ఆశయాల సాధన కోసం ఆయన పాదాల చెంత 2011 మార్చి 12న పురుడుపోసుకున్న ప్రజల పార్టీ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేడు 16 వ వసంతంలోకి అడుగుపెడుతున్న శుభ సందర్భంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ నేతలకు ప్రజా ప్రతినిధులకు జగనన్న సైనికులకు గంగుల అభిమానులకు వెంకటాపురం గ్రామ సర్పంచ్ కందుల మల్లేశ్వరి ప్రసాద్ రెడ్డి హృదయ పూర్వక ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.16 సంవత్సరాల ఈ ప్రయాణంలో అనేక పోరాటాలుఅనేక విజయాలుపోరాటాల మధ్య పుట్టి... ప్రజల ఆశీర్వాదాలతో ఎదిగిన ప్రజా పార్టీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అని వెంకటాపురం గ్రామ వైయస్సార్ పార్టీ నాయకులు ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు.వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ 16వ వసంతంలోకి అడుగు పెడుతున్న శుభ సందర్భంగా గౌరవ మాజీ ఎం ఎల్ సి గంగుల ప్రభాకర్ రెడ్డి ,ఆళ్ళగడ్డ మాజీ శాసనసభ్యులు గంగుల భిజేంద్ర రెడ్డి గారి తరుపున వెంకటాపురం పంచాయతీ వైయస్సార్ పార్టీ నాయకులుగా పార్టీ కార్యకర్తలకు అభిమానులందరికీ మరొకసారి హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. తదానంతరం కేక్ కట్ చేసి వైఎస్ఆర్ అభిమానులకు పంచిపెట్టారు.

ఇంటింటికీ సిపిఐ కరపత్రాలు

బనగానపల్లె(ప్రతినిది) ప్రజా జ్యోతి మార్చి 12 : భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా బనగానపల్లె పట్టణంలో ఇంటింటికి సిపిఐ కార్యక్రమం కొత్త బస్టాండ్ ప్రాంతంలో నిర్వహించడం జరిగింది కరపత్రాలు పంచుతూ నిధి వస్తువులు చేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి శివయ్య జిల్లా సమితి సభ్యులు సుబ్బారెడ్డి సంజీవులు మండల సమైక్య సభ్యులు ఏరి స్వామి ఎలేశ్వరి ఎంఆర్పిఎస్ నాయకులు పెద్దమనయ్య సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు

ప్రాణాయామం ద్వారా ప్రత్యేక శక్తులు ఎలా పొందాలో వివరించిన ప్రముఖ పర్యావరణవేత్త భాస్కర్ నాయుడు

కొత్తచెరువు : ప్రజా జ్యోతి న్యూస్: మార్చి 12: సిరిసిల్ల జిల్లా బ్యూరో అంజి :శ్రీ సత్య సాయి జిల్లా కొత్తచెరువు బాలికల బీసీ హాస్టల్ నందు వెల్ఫేర్ ఆఫీసర్ సులోచన ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ప్రముఖ పర్యావరణవేత్త రాజయోగి డాక్టర్ భాస్కర్ నాయుడు హాజరయ్యారు ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు జ్ఞానవంతులుగా శక్తివంతులుగా మారాలి అంటే రెండు గంటలసేపు ప్రాణాయామం ద్వారా ప్రకృతి శక్తులను పొందినప్పుడే అధిక జ్ఞాన సంపన్నులుగా మారగలరని ఏకాగ్రత వస్తుందని మనసును నియంత్రించగలిగే శక్తి పెరుగుతుందని తెలియజేశారు విద్యార్థులు మనసును నియంత్రించలేక ఎన్నో బాధలు పడుతున్నారని గుర్తు చేశారు అన్నం ద్వారా ప్రాప్తించిన పరబ్రహ్మ శక్తిని అనవసరమైన కార్యాలకు వృధా చేయరాదని గుర్తు చేశారు అలా చేస్తే పరబ్రహ్మను నిర్లక్ష్యం చేసిన వారు అవుతారని తద్వారా అనేక కష్టనష్టాలకు గురి అవుతారని తెలియజేశారు. తదనంతరం విద్యార్థులతో ప్రాణాయామం ఎలా చేయాలి విశ్వశక్తిని ఎలా పొందాలి అన్న టెక్నిక్స్ ను నేర్పించారు

గుత్తి కోట ఉత్సవాల కోసం అన్ని ఏర్పాట్లు త్వరితగతిన పూర్తి చేయాలి

: జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్

(ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి మార్చి 12): ఈనెల 14, 15వ తేదీలలో నిర్వహించే గుత్తి కోట ఉత్సవాల కోసం అన్ని ఏర్పాట్లు త్వరితగతిన పూర్తి చేయాలని జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం గుత్తి కోట ఉత్సవాలు - 2026 నిర్వహణపై సంబంధిత శాఖల అధికారులతో జాయింట్ కలెక్టర్ టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 14, 15వ తేదీలైన శనివారం, ఆదివారంలలో గుత్తి కోట ఉత్సవాలను నిర్వహిస్తుండగా, ఏ ఒక్క చిన్న సమస్య రాకుండా ఉత్సవాలు నిర్వహించాలన్నారు. ఉత్సవాల కోసం ఒక్కరోజు మాత్రమే సమయం ఉందని, అన్ని ఏర్పాట్లు ముందుగానే పూర్తి చేయాలన్నారు. ఉత్సవాలు నిర్వహించే ఫుట్ బాల్ గ్రౌండ్ లో వెన్యూ, స్టాల్స్ రేపటిలోగా సిద్ధం కావాలన్నారు. ప్రోటోకాల్ ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలన్నారు. ఇన్ఫ్రాస్ట్రక్చర్ కమిటీకి సంబంధించి అప్రోచ్ రోడ్లలో బిటి ప్యాచ్ వర్క్ పూర్తి చేయాలని, గ్రౌండ్ శుభ్రం చేయాలని ఆదేశించారు. తాగునీటి

సరఫరా, టాయ్ లెట్స్ ఏర్పాటు చేయాలని ఆర్.డబ్ల్యు.ఎస్ అధికారులకు సూచించారు. స్టాల్స్, పార్కింగ్ వద్ద లైటింగ్ ఏర్పాటు చేయాలని, ఏ సమస్య రాకుండా చూసుకోవాలని సూచించారు. విఐపి, జనరల్ పార్కింగ్, శానిటేషన్, జంగిల్ క్లియరెన్స్ జాగ్రత్తగా చూసుకోవాలన్నారు. స్టేజీ ఏర్పాటు పూర్తి చేయాలని, కల్చరల్ కార్యక్రమాలు సిద్ధం చేయాలన్నారు. ఎగ్జిబిషన్, స్టాల్స్, ఫుడ్ స్టాల్స్ ఏర్పాటు చేపట్టాలని, ఏర్పాట్లు అన్ని సరిగా ఉన్నాయా లేదా ముందుగానే చూసుకోవాలన్నారు. పబ్లిక్ మొబిలైజేషన్ చేపట్టాలని, ఉత్సవాలకు సంబంధించి గ్రామాల్లో టాంటాం వేయించాలని, అన్ని రకాల సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని సూచించారు. హెరిటేజ్ వాక్ కోసం అన్ని ఏర్పాట్లు సిద్ధం చేయాలన్నారు. గుత్తి కోట వారసత్వం గురించి అందరికీ తెలిసేలా ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించాలన్నారు. అయా శాఖల అధికారులు సమన్వయంతో ఉత్సవాలను ఘనంగా నిర్వహించేలా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆయా పాఠశాలల్లో గుత్తి కోట ఉత్సవాలపై విద్యార్థులకు కాంపిటీషన్లను నిర్వహించాలన్నారు. వెన్యూ వద్ద, పార్కింగ్ వద్ద సెక్యూరిటీ, ట్రాఫిక్ ఏర్పాట్లు చేపట్టాలన్నారు. ఎక్కువమంది ప్రజలు వచ్చే అవకాశం ఉండడంతో జాగ్రత్తగా ఏర్పాట్లు చేపట్టాలన్నారు. మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేయాలని, 108 వాహనాలను అందుబాటులో ఉంచాలని, అవసరమైన మందులు సిద్ధంగా ఉంచాలన్నారు. ఆయా శాఖల అధికారులు వారికి కేటాయించిన బాధ్యతలను సజావుగా నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ ఏ.మలోల, జిల్లా టూరిజం అధికారి జయకుమార్ బాబు, గుంతకల్లు ఆర్డీవో ఆర్బిఎస్కే.శ్రీనివాస్, గుంతకల్లు డీఎస్పీ శ్రీనివాస్, ఆయా శాఖల జిల్లా, మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

గిరిజన ప్రాంతాల్లో క్రీడా ప్రతిభకు పట్టాభిషేకం

మార్చి 16, 17 తేదీల్లో 'ట్రైబల్ స్పోర్ట్స్ టాలెంట్ హంట్'

పోలవరం ప్రతినిధి ప్రజాజ్యోతి) : గ్రామీణ మరియు గిరిజన ప్రాంతాల్లోని మారుమూల గ్రామాల్లో దాగి ఉన్న క్రీడా నైపుణ్యాన్ని వెలికితీసి, వారికి అంతర్జాతీయ స్థాయి శిక్షణ అందించడమే లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ (శాప్) ప్రత్యేక కార్యాచరణను చేపట్టింది. గురువారం పోలవరం మండలంలోని చేగొండపల్లిలో నిర్వహించిన పత్రికా సమావేశంలో ఏపీ స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి ఈ వివరాలను వెల్లడించారు.

వేదికలు: రంపచోడవరం మరియు సున్నిపేట గిరిజన పాఠశాలలు.?తేదీలు మార్చి 16 మరియు 17.

లక్ష్యం: రవాణా సౌకర్యాలు లేక వెనుకబడిన మారుమూల గిరిజన యువతకు క్రీడల్లో మెరుగైన అవకాశాలు కల్పించడం.

ప్రత్యేక టాలెంట్ హంట్‌కు కారణం:రాష్ట్రంలోని 26 జిల్లాల్లో ఇప్పటికే 'శాప్ లీగ్స్' విజయవంతంగా కొనసాగుతున్నాయని, అయితే పోలవరం, నంద్యాల వంటి ఏజెన్సీ ప్రాంతాల్లో రవాణా, కనెక్టివిటీ సమస్యల వల్ల క్రీడాకారులు లీగ్స్‌లో

పూర్తిస్థాయిలో పాల్గొనలేకపోతున్నారని డైరెక్టర్ తెలిపారు. ఈ అడ్డంకులను తొలగించి, వారిలో ఉన్న ప్రతిభను గుర్తించేందుకే ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు.

అభ్యర్థులకు ఉండవలసిన అర్హతలు:
ఈ టాలెంట్ హంట్‌లో పాల్గొనాలనుకునే క్రీడాకారులు ఈ క్రింది నిబంధనలు పాటించాల్సి ఉంటుంది.

వయస్సు: 8 నుండి 14 ఏళ్ల మధ్య ఉండాలి జనన తేదీ 01-04-2012 నుండి 31-03-2018 మధ్య ఉండాలి.

విద్యా అర్హత: ప్రభుత్వ లేదా గుర్తింపు పొందిన పాఠశాలల్లో చదువుతూ, గత విద్యా సంవత్సరం ఉత్తీర్ణత సాధించి ఉండాలి.

అవసరమైన పత్రాలు: మున్సిపల్/పంచాయతీ లేదా రిజిస్ట్రార్ జారీ చేసిన జనన ధృవీకరణ పత్రం మరియు కుల ధృవీకరణ పత్రం తప్పనిసరిగా సమర్పించాలి.

శిక్షణ మరియు భవిష్యత్తు:
ఈ టాలెంట్ హంట్ ద్వారా ఎంపికైన క్రీడాకారులకు శాప్ ఆధ్వర్యంలోని స్పోర్ట్స్ అకాడమీలు, స్పోర్ట్స్ స్కూల్స్‌లో ప్రవేశం కల్పించి, నిపుణులైన కోచ్‌లతో ఉన్నత స్థాయి శిక్షణ అందిస్తామని జగదీశ్వరి గారు వెల్లడించారు. గిరిజన బిడ్డలు క్రీడల్లో రాణించి రాష్ట్రానికి, దేశానికి కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలని ఆమె ఆకాంక్షించారు.

15న ఘంటసాల గాన కచేరి : బిసి రాజారెడ్డి

బనగానపల్లె పట్టణంలోఉగాది పండుగ సందర్భంగా శ్రీ అరుణ భారతి సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో ఘంటసాల గాన కచేరి ముఖ్య అతిథిగా హాజరుకానున్న అభినవ ఘంటసాల, సుప్రసిద్ధ సినీ గాయకులు డి.ఎ.మిత్ర

=నెహ్రూ స్కూల్ విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు

బనగానపల్లె(ప్రతినిది) ప్రజా జ్యోతి మార్చి =12 :బనగానపల్లె పట్టణం బిసి గుర్రెడ్డి కాలనీ నందు ఈనెల 15వ తేదీన ఘంటసాల గాన కచేరి కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు బనగానపల్లె పట్టణ మాజీ సర్పంచ్ బిసి రాజారెడ్డి తెలిపారు. ఉగాది పండుగ సందర్భంగా శ్రీ అరుణ భారతి సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ఏర్పాటు చేశామన్నారు. ఈ మేరకు ఘంటసాల గాన కచేరి కార్యక్రమానికి సంబంధించిన కరపత్రికలను బిసి రాజారెడ్డి గురువారం విడుదల చేశారు. 15వ తేదీ ఆదివారం సాయంత్రం 6 గంటలకు బిసి గుర్రెడ్డి కాలనీ లోని ప్రియదర్శిని స్కూల్ ఎదురుగా ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కార్యక్రమానికి అందరూ ఆహ్వానితులేనని , ముఖ్యంగా స్త్రీలకు ప్రత్యేక స్థలం కేటాయించామన్నారు. అభినవ ఘంటసాలగా గుర్తింపు పొంది లండన్ స్పిరిట్ ఆఫ్ ఘంటసాల అవార్డు పొందిన సుప్రసిద్ధ సినీ గాయకులు డి.ఎ.మిత్ర బృందం హైదరాబాద్ వారిచే గాన కచేరి కార్యక్రమం ఉంటుందన్నారు. ప్రముఖ గాయని జ్యోతి, గాయకుడు హబీబ్ లు కూడా హాజరవుతారన్నారు. అలాగే నెహ్రూ స్కూల్ విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయన్నారు. కార్యక్రమంలో... అరుణ భారతి సభ్యులు బొబ్బల మహేశ్వరరెడ్డి, బలరామయ్య, జ్యోతిష్యం వెంకట్రాముడు, భరతుడు, చంద్రమౌళీశ్వర్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, టిఎన్ఆర్ గోపాల్ రెడ్డి పాల్గొన్నారు.

కనకమహాలక్ష్మి అమ్మవారినీ దర్శించుకున్న ఎమ్మెల్యే దాట్లా

కాట్రేనికోన ప్రజాజ్యోతి : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరం నియోజకవర్గం కాట్రేనికోన మండలం కాట్రేనికోన మొల్లేటి మొగ, లో శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి తీర్థ మహోత్సవములు సందర్భంగా ముమ్మిడివరం శాసన సభ్యులు ప్రభుత్వ వీఫ్ శ్రీ దాట్ల సుబ్బరాజు , మాజీ మత్యశాఖ చైర్మన్ శ్రీ నాగిడి నాగేశ్వరరావు , శ్రీ దాట్ల పవన్ , శ్రీ సంగాని, వెంకటేశ్వర్లు , వైదాడి పాండురంగరావు , అమ్మ వారిని దర్శించు కోవడం జరిగింది,

డాక్టర్ జి వైశాలి ని సత్కరించిన గోకవరం ప్రాణ స్నేహితులు గ్రూప్ అసోసియేషన్.

గోకవరం (ప్రజా జ్యోతి ప్రతి నిధి) మార్చి 12:: కనిపించని దేవుడు ఆ పరమాత్ముడు అయితే కనిపించి పునర్జన్మ నిచ్చే దేవుడు డాక్టర్ అని తూర్పుగోదావరి జిల్లా ఫైర్ మెన్ జిల్లా అసోసియేషన్ జిల్లా కార్యదర్శి గండ్రెడ్డి మోహన్ అన్నారు.గోకవరం ప్రాణ స్నేహితులు గ్రూప్ మెంట్స్ అసోసియేషన్ తరుపున గురువారం గోకవరం కమ్యూనిటీ హెల్త్ సెంటర్ సూపర్డెంట్ డాక్టర్ రామలక్ష్మి ని, గోకవరం కమ్యూనిటీ హెల్త్ సెంటర్ (ప్రభుత్వ ఆసుపత్రి) లో నూతనంగా విధుల్లో జాయిన్ అయిన తూర్పుగోదావరి జిల్లా ఫైర్ మెన్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి గండ్రెడ్డి మోహన్ మేనకోడలు డాక్టర్ జి వైశాలిఎం బి బి ఎస్ ని గోకవరం ప్రభుత్వ ఆసుపత్రిలో మర్యాద పూర్వకంగా కలిసి అభినందించారు. ఈ సందర్భంగా హాస్పటల్ సూపర్డెంట్ డాక్టర్ రామలక్ష్మి కి డాక్టర్ వైశాలి లి సాలువా కప్పి సత్కరించారు, అనంతరం డాక్టర్ వైశాలి కి ప్రాణ స్నేహితులు అసోసియేషన్ తరపున తూర్పుగోదావరి జిల్లా ఫైర్ మెన్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి గండ్రెడ్డి మోహన్ సాలువా కప్పి ఘనంగా సత్కరించారు అనంతరం ప్రాణ స్నేహితుల అసోసియేషన్ తరపునుంచి డాక్టర్ వైశాలికి డాక్టర్ రామలక్ష్మి కి పుష్పగుచ్చిన అందించి శుభాకాంక్షలు తెలుపుతూ భవిష్యత్తులో అనేకమంది పేదలకు చక్కని ఓర్పు సహనంతో కలిగిన వైద్యాన్ని అందిస్తూ పేద ప్రజల దీవెనలు పొందాలని డాక్టర్ వైశాలి తన జీవితంలో ఉన్నతమైన స్థానానికి చేరుకోవాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. అభినందనలు తెలిపిన వారిలో కందుల సత్య నారాయణ, కరాసు శివరామకృష్ణ, పల్లెల బాబి, మామిడి వీరభద్రరావు, దొండపాటి చంద్రశేఖర్, నక్కా రామరాజు, విశ్వం శెట్టి లక్ష్మణ్ శివకుమార్, బోటు శ్రీనివాస్, బత్తిన రామకృష్ణ, వై వి ఎస్ నారాయణ, కంచర్ల ముద్దుల శ్రీను పలువురు పాల్గొన్నారు.

పంచాయతీ వేలం పాట వాయిదా

పొందూరు ,ప్రజాజ్యోతి న్యూస్ :2026 - 27 ఆర్థిక సంవత్సరంకు మేజర్ పంచాయతీ ఆవరణంలో నిర్వహించిన వేలం పాట 13 వ తేదీ శుక్రవారం నాటికి వాయిదా వేయడం జరిగిందని ఈ.ఓ పొన్నాడ జగదీశ్వర రావు తెలిపారు.వేలం పాటలో సర్కార్ వారి పాట కన్నా తక్కువగా వచ్చినందున వాయిదా వేసినట్లు ఆయన తెలిపారు. ఆసక్తి గల సభ్యులు ఈ వేలం పాటలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి గోపిబాల ,డిప్యూటీ ఎంపిడిఓ పొందూరు సింహాచలం,సర్పంచ్ రేగిడి లక్ష్మీ,టిడిపి మండల పార్టీ చిగిలపల్లి రామ్మోహన్ ,మండల ఉపాధ్యక్షులు బాడాన శేషగిరి , పట్టణ పార్టీ అధ్యక్షులు అనకాపల్లి చిన రంగ ,మాజీ ఎంపీటీసీ కోరుకొండ సాయికుమార్,ఉప సర్పంచ్ అనకాపల్లి గోవింద్ ,పోలాకి నాగభూషణ్ తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ ఓటర్ల లిస్ట్ పరిశీలన

పొందూరు ,ప్రజాజ్యోతి న్యూస్:స్థానిక సంస్థలు ఎన్నికల నేపద్యంలో తయారు చేసిన పంచాయతీ ఎన్నికల ఓటర్ల లిస్ట్ ను గురువారం నాడు పంచాయతీ కార్యాలయంలో ఈ. ఓ పొన్నాడ జగదీశ్వర రావు, స్తానిక సర్పంచ్ రేగిడి లక్ష్మీ ఆధ్వర్యంలో పరిశీలించారు. ఈ సందర్భంగా పలు పార్టీలకు చెందిన నేతలు కూడా 16 వార్డులో ఉన్న ఓటర్ల లిస్ట్ సక్రమంగా ఉందా లేదా అని పరిశీలించారు. ఏ వార్డులో అయినా ఎటువంటి మార్పులు ఉన్నా వెంటనే తెలియజేయాలని ఈ. ఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షులు చిగిలపల్లి రామ్మోహన్, మండల ఉపాధ్యక్షులు బాడాన శేషగిరి, రాష్ట్ర నాగవంశ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్ ప్రతినిధి అనకాపల్లి శ్రీనివాస రావు ,బండారు జై ప్రతాప్ ,పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జనసేన సభ్యత్వ నమోదు గడువు పెంపు

విస్తృతంగా కొనసాగుతున్న సభ్యత్వ నమోదు : ఎమ్మెల్యే బలరామకృష్ణ

గోకవరం (ప్రజా జ్యోతి ప్రతినిధి) మార్చి 12::జనసేన పార్టీ ఉద్యమి సభ్యత్వ నమోదు కార్యక్రమం శరవేగంగా నమోదవుతోంది అంటూ ఫిబ్రవరి 26వ తేదీన మొదలైన సభ్యత్వ నమోదు ఊరూరా సాగుతోంది. ఆంధ్ర ప్రదేశ్ తో పాటు పొరుగు రాష్ట్రాల్లో ఉన్న జనసేన శ్రేణులు, అభిమానులు సభ్యత్వాన్ని పొందుతున్నారు. ప్రవాస భారతీయులు ఆన్ లైన్ ద్వారా సభ్యత్వాన్ని తీసుకొంటున్నారు అని సభ్యత్వ నమోదు గడువును 17వ తేదీ వరకూ పొడిగించాలని జనసేన అధ్యక్షులు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నిర్ణయం తీసుకున్నారని ఎమ్మెల్యే బలరామకృష్ణ అన్నారు. సభ్యత్వ నమోదు ప్రక్రియని తమ నియోజక వర్గంలోని ప్రతి ఊరిలోనూ ఒక వేడుకలా కొనసాగించాలని 17వ తేదీ వరకూ గడువు పొడిగించారని ఆయన తెలిపారు.

శరభవరం ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్టకు కంబాల రూ.50 వేల విరాళం

-- మహిళలకు పట్టు చీరల పంపిణీ

గోకవరం (ప్రజా జ్యోతి ప్రతినిధి) మార్చి 12::పోలవరం జిల్లా రంపచోడవరం నియోజకవర్గం దేవిపట్నం మండలం శరభవరం గ్రామంలో ఈ నెల 14న జరగనున్న శ్రీ అభయాంజనేయ స్వామివారి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు రూ.50 వేల విరాళం అందజేశారు.బుధవారం గ్రామ కమిటీ సభ్యులు, గ్రామస్తులు, మహిళలు గోకవరం సీఎండీ కార్యాలయానికి చేరుకుని కంబాల శ్రీనివాసరావు కి ఆహ్వాన పత్రిక అందజేసి పూలమాలలతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా విగ్రహ ప్రతిష్ట అనంతరం నిర్వహించే అన్నసమారాధన కార్యక్రమానికి అవసరమైన బియ్యం పంపిణీ చేస్తానని ఆయన ప్రకటించారు. అలాగే గ్రామానికి చెందిన 19 మంది మహిళలకు పట్టు చీరలను ఉచితంగా పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, కమిటీ సభ్యులు, మహిళలు పాల్గొని కంబాల శ్రీనివాసరావు సేవలను అభినందించారు.

ఆదర్శ మహిళ మెండ ప్రభకు ఉగాది పురస్కారం

పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్:పొందూరు మండలం బురిడికంచరాం గ్రామానికి చెందిన ఆదర్శ మహిళ, ప్రముఖ దాత, విద్యాభిమాని మెండ ప్రభకు పరాభవనామ సంవత్సర ఉగాది పురస్కారానికి ఎంపికయ్యారు.హైదరాబాద్ లోని సృజన ఆర్ట్స్ క్రియేషన్స్ సాంస్కృతిక సంస్థ ఈ మేరకు ఆమెకు ఆహ్వాన పత్రాన్ని పంపారు.నాంపల్లి లోని సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం ఈ నెల 14న మధ్యాహ్నం ఒంటిగంటకు నిర్వహించే కార్యక్రమంలో ఆదర్శ మహిళ ప్రభను ఘనంగా సత్కరిస్తారు.ఆమె గత రెండు దశాబ్దాల నుంచి పేద విద్యార్థుల చదువుకు గాను చేయూతనిచ్చి ఆదుకున్నారు.పలు పేద కుటుంబాల వారికి పెళ్లిళ్లను పురస్కరించుకుని మంగళ సూత్రాలను కొనుగోలు చేసి సహకరించారు.డొక్కా సీతమ్మను స్ఫూర్తిగా తీసుకుని అన్నదానాల నిర్వహణకు మెండుగా ఆర్థిక సాయాన్ని అందిస్తున్నారు.ఈమె జీవిత భాగస్వామి తవుడు మాస్టారు విశ్రాంత ప్రధానోపాధ్యాయులు.ఆయన కూడా దాతగా, విద్యా ప్రదాతగా ఎనలేని గుర్తింపు పొందారు.

మరుట్ల 2 వ కాలనీలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఘనంగా కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్న వైసిపి నాయకులు

ప్రజాజ్యోతి న్యూస్ మార్చ్12 రాయలసీమ ఇంచార్జ్ శ్రీనివాస్ నాయుడు :-అనంతపురం జిల్లా ఉరవకొండ నియోజకవర్గం కుడేరు మండలం మరుట్ల రెండవ కాలనీ గ్రామంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ అధ్యక్షులు చిన్న కొండప్ప గారి శ్రీనివాస్ నాయుడు ఆధ్వర్యంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా జరుపుకోవడం జరిగింది. కేక్ కట్ చేసి వైసిపి నాయకుల ఆధ్వర్యంలో సంబరాలు చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో కే నీలకంఠ రెడ్డి, సి పరమేశ్వర్ రెడ్డి, రాగులపాడు రామలింగయ్య, దొంగల ఈశ్వర్ రెడ్డి, కొత్తగొల్ల నాగరాజ్, బీసీ ఎర్రస్వామి, చిలుకూరు సిద్ధారెడ్డి, ఎల్ రవీంద్రనాథ్ రెడ్డి, హరినాథ్ రెడ్డి, దొంగల గోపాల్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ చింతల వెంకటేష్,దొంగల తేజేశ్వర్ రెడ్డి,వడ్డే అజయ్ కుమార్, బోయ లింగరాజు, పోతప్ప గారి శ్రీనివాసులు,బోయ రామలింగప్ప,దొంగల వరప్రసాద్ రెడ్డి,దొంగల ఆదినారాయణ రెడ్డి,బోయ తిప్పయ్య,జూటూరు గోవింద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పోడూరులో దాత సౌజన్యంతో రామాలయం పునర్నిర్మాణం.

వైభవంగా జరిగిన విగ్రహాల ప్రతిష్ట.పూజా కార్యక్రమాలు.



పాలకొల్లు /పోడూరు. ప్రజాజ్యోతి రిపోర్టర్ కొట్టి రామం. మార్చి-12. పోడూరు మండలం పోడూరు పెదపేటలో 76 ఏళ్ల క్రితం నిర్మించిన శ్రీ రాముని ఆలయం శిధిలావస్థకు చేరటంతో గ్రామ టిడిపి నాయకులు, దాత రుద్రరాజు విశ్వనాథరాజు, లక్ష్మి దంపతుల కుమారుడయిన రుద్రరాజు బంగార్రాజు ముందుకు వచ్చి రామాలయంను పునర్నిర్మాణం చేశారు. పునర్నిర్మించిన రామాలయం లో గురువారం శ్రీ రాముడు సీతాదేవి, ఆంజనేయస్వామి విగ్రహాల ప్రతిష్ట ను దాత రుద్రరాజు బంగార్రాజు, శ్రీదేవి దంపతులు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆలయం నందు ప్రత్యేక పూజలు, హోమాలు జరిపారు.వేద పండితుల వేద మంత్రోచ్చారణల మధ్య మేళ తాళాలతో శాస్త్రోక్తంగా అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయాన్ని పుష్పాలంకరణతో సుందరీ కరణంగా తీర్చిదిద్దారు. అధిక సంఖ్యలో పోడూరు పరిసర గ్రామాల భక్తులు మహిళా భక్తులు సీతారాములను దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు..ఈ సందర్భంగా దాత రుద్రరాజు బంగార్రాజు, శ్రీదేవి దంపతులను ఘనంగా సత్కరించారు.పాలకొల్లు క్షత్రియ సంక్షేమ పరిషత్ అధ్యక్షులు, పోడూరు కోఆపరేటివ్ సొసైటీ మాజీ అధ్యక్షులు చేకూరి సూరిబాబు, సర్పంచ్ శెట్టిబత్తుల సువర్ణ రాజు , శ్రీ మూలేశ్వర స్వామి, రాజేశ్వరస్వామి, కేశవ స్వామి వార్ల దేవస్థానం చైర్మన్ కోసూరు వెంకట రామ సత్య సూర్యనారాయణరాజు, ఉప సర్పంచ్ శీలబోయిన జయ రామ కృష్ణ, పోడూరు మండల టీడీపీ అధ్యక్షులు రుద్రరాజు రమేష్ రాజు, తోలేటి వేణు, పసుమర్తి మణి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. గ్రామ పెద్దలు కన్న రాజు, గంట లాల్ బాబు, కాకర వెంకటేశ్వరరావు, జి.భాస్కరరావు వెంకటేశ్వర్లు తదితరులు ఏర్పాట్లను పర్యవేక్షించారు..

హెచ్ పి వి టీకా కార్యక్రమంలో పాల్గొన్న తెదేపా రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి



మార్చి 12 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : ప్రొద్దుటూరు నియోజకవర్గం కామనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు గర్భాశయ ముఖ క్యాన్సర్ నివారణకు 14 సంవత్సరాల బాలికలకు హెచ్ పి వి టీకా వేసే కార్యక్రమంలో పాల్గొన్న తెదేపా రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డి ఎం హెచ్ ఓ గీతా,కామనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్లు శ్రీనివాసులు,మంజుల,పిల్లల తల్లితండ్రులు,ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

హెచ్.పి.వి వ్యాక్సిన్ తో గర్భాశయ క్యాన్సర్ నుండి రక్షణ

మార్చి 12 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : హెచ్.పి.వి వ్యాక్సిన్ తో గర్భాశయ క్యాన్సర్ నుండి రక్షణ పొందవచ్చని ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ మెంబర్.డాక్టర్ వరుణ్ కుమార్ రెడ్డి తెలిపారు. గురువారం స్థానిక వైఎంఆర్ కాలనీ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం బాలికల ఆరోగ్య రక్షణకు హెచ్.పి.వి టీకా వేశారు. కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ మెంబర్ డాక్టర్ వరుణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ మహిళల్లో వచ్చే గర్భాశయ ముఖద్వార క్యాన్సర్‌ను నివారించేందుకు 14 నుండి 15 ఏళ్ల లోపు బాలికలందరూ తప్పనిసరిగా హెచ్.పి.వి వ్యాక్సిన్ వేయించుకోవాలని పిలుపునిచ్చారు. స్థానిక పట్టణ ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన వ్యాక్సినేషన్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మాజీ శాసనమండలి సభ్యులు డాక్టర్.బి పుల్లయ్య పాల్గొని మాట్లాడుతూ చిన్న వయస్సులోనే ఈ టీకా వేయించడం వల్ల భవిష్యత్తులో క్యాన్సర్ వంటి ప్రమాదకర వ్యాధుల నుండి రక్షణ లభిస్తుందని తెలిపారు. అర్హులైన ప్రతి బాలిక ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు. డాక్టర్, తేజ, డాక్టర్. హిమబిందు మాట్లాడుతూ వ్యాధి వచ్చాక బాధపడటం కంటే, రాకముందే నివారించడం మేలని తెలియజేశారు.14 నుండి 15 ఏళ్ల లోపు వయస్సు గల బాలికలు హాజరై టీకాలు వేయించు కున్నారు. టీకాలు వేసిన అనంతరం వారికి సర్టిఫికెట్ కూడా అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు టౌన్ బిజెపి ప్రెసిడెంట్ నరేంద్ర, కమ్యూనిటీ ఆర్గనైజర్, ఎం. వి. సుబ్బారెడ్డి. డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్, శోభ రాణి, ఫార్మసిస్ట్,స్టాఫ్ నర్సులు, ఏఎన్ఎంలు, మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా శక్తి టీంల అవగాహన

(ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి మార్చి 12) బీ అనంతపురం జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా కళ్యాణదుర్గం, అనంతపురం అర్బన్, అనంతపురం రూరల్ మరియు తాడిపత్రి సబ్ డివిజన్ల పరిధుల్లో శక్తి టీంలు అవగాహన సదస్సులు నిర్వహించారు. ఆయా సబ్ డివిజన్ల పరిధుల్లోని గ్రామాలు, విద్యా సంస్థలకు వెళ్లి వివిధ అంశాలపై అవగాహన చేశారు. రైల్వే స్టేషన్లు, బస్టాండ్లు, టీ కేఫ్ లు, పార్కులు, తదితర ప్రాంతాలకు వెళ్లి శక్తి యాప్ డౌన్లోడ్ చేయించడ మరియు సైబర్ నేరాల బారినపడకుండా ముందు జాగ్రత్తలు, అప్రమత్తతతో ఎలా సైబర్ నేరాలను దూరం చేయవచ్చో వివరించారు.

Shakti app డౌన్లోడ్ మరియు ూజూజూ యొక్క ఉపయోగాలు
మహిళలు మరియు చిన్నారులపై జరుగుతున్న నేరాలపై అవగాహన కల్పించారు
- బాల్యవివాహాలు, మత్తుపదార్థాల వినియోగం వల్ల కలిగే అనర్థాలు
Dail 100/112,1098,181 నంబర్ల ఉపయోగాలు
Fake ఫోన్ కాల్స్ మరియు బ్యాంకుల నుండి ఫోన్ కాల్స్ మరియు ూూ గురించి అవగాహన
సైబర్ నేరాలు మరియు ూూవీ మోసాల గురించి అవగాహన కల్పించడం జరిగినది.
రోడ్డు ప్రమాదాల నియంత్రణ... రోడ్ సేఫ్టీ ఉ ట్రాఫిక్ రూల్స్

మే ఐ హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో లేగదూడకు అంత్యక్రియలు

మార్చి 12 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మండలంలోని దొరసానిపల్లి గ్రామంలో ఆటో ఢీకొనడంతో లేత దూడ మృతి చెందిన ఘటన గురువారం చోటుచేసుకుంది. గ్రామంలోని రామాలయం ఎదురుగా ప్రమాదం జరుగగా స్థానికుల వివరాల ప్రకారం ఓ ఆటో డ్రైవర్ నిర్లక్ష్యంగా వాహనం నడపడంతో దూడను ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో దూడ అక్కడికక్కడే మృతి చెందింది. సంఘటనను గమనించిన గ్రామస్తులు వెంటనే మే ఐ హెల్ప్ ఫౌండేషన్ చైర్మన్ మోరే లక్ష్మణ్ రావుకు ఫోన్ ద్వారా సమాచారం అందించారు.సమాచారం అందుకున్న వెంటనే ఆయన ఘటన స్థలానికి చేరుకుని మృతి చెందిన దూడకు హిందూ సంప్రదాయం ప్రకారం అంత్యక్రియలు నిర్వహించారు. ఆయన చూపిన మానవత్వాన్ని గ్రామస్తులు అభినందించారు.మే ఐ హెల్ప్ ఫౌండేషన్ చేపడుతున్న సేవా కార్యక్రమాలను పలువురు ప్రశంసించారు.

పార్టీ బలోపేతమే లక్ష్యం: కోన రఘుపతి

పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించిన వైఎస్ఆర్‌సీపీ నాయకులు, కార్యకర్తలు

బాపట్ల మార్చి 12 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) : బాపట్ల పట్టణంలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వైఎస్ఆర్‌సీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ శాసనసభ ఉపసభాపతి, బాపట్ల నియోజకవర్గ సమన్వయకర్త కోన రఘుపతి పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానుల మధ్య ఆనందోత్సాహాల నడుమ కేక్ కట్ చేసి వేడుకలు జరుపుకున్నారు. పార్టీ జెండాలతో కార్యాలయం ప్రాంగణం అలంకరించి, నినాదాలతో కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా కోన రఘుపతి మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి ఆశయాలు, ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వం వైఎస్ఆర్‌సీపీకి బలమైన పునాది అని అన్నారు. ప్రజల సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా పార్టీ నిరంతరం పనిచేస్తోందని తెలిపారు. పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న నాయకులు, కార్యకర్తలు, అభిమానులకు ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. రాబోయే రోజుల్లో పార్టీని మరింత బలోపేతం చేస్తూ బాపట్ల నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తామని పేర్కొన్నారు.అలాగే పార్టీ కార్యకర్తలు గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు ఐక్యంగా పనిచేస్తూ పార్టీ విజయానికి కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. పార్టీ స్థాపన నుంచి నేటి వరకు కార్యకర్తలే పార్టీకి బలమని, వారి కృషి వల్లే పార్టీ మరింత బలోపేతం అవుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నారాయణరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు కోకి రాఘవరెడ్డి, యువజన మరియు విద్యార్థి విభాగాల అధ్యక్షులు కొక్కిలిగడ్డ చెంచయ్య, సోహిత్, పట్టణ--మండల అధ్యక్షులు కాగిత సుధీర్ బాబు, మరుప్రోలు ఏడుకొండలు రెడ్డి, ఇనగలూరి మాల్యాద్రి, జోగి రాజా శ్రీనివాస్ రెడ్డి తదితర నాయకులు, కార్యకర్తలు, వార్డు స్థాయి ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం చివరలో కార్యకర్తలు ఒకరికి ఒకరు శుభాకాంక్షలు తెలుపుతూ ఆవిర్భావ దినోత్సవాన్ని ఉత్సాహంగా జరుపుకున్నారు.

Printed by Sree Seshasai Enterprises Published by Vaddi Srinivas Reddy on behalf of Sai Krishna Publications, printed at # 3-88, Chandra Theater, Main Road, Gosala, Krishna District - 521151 Andhra Pradesh and published at D.No. 6-121, 1st Floor, Sphurthy Building, Gosala Village, Urdu School Street, Vijayawada, Krishna District-521151 Andhra Pradesh. Editor Vaddi Srinivas Reddy- 94402 31967 . PRGI No. APTEL/26/A0119,